epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

: fb.com/vaartha

2-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 2, పేజీలు : 10+4 వెల : 6.50

విజయవాడ

వరుసగా ఐదుసార్లు బడ్జెట్ సమర్పించిన నిర్మలా సీతారామన్ తాజా పద్దులో ఉద్యోగవర్గాలకు ఊరటకలిగించడం విశేషం. గ్రామీణ అభివృద్ధికి, సాంకేతికాభివృద్ధికి అగ్ర ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించారు. వడ్డీ రహిత రుణాలను మరో యేడాది పెంచడం మరో విశేషం. సప్తర్షుల మాదిరిగా ఏడు ప్రత్యేక విధానాలను ప్రతిపాదించారు.






## పేదలు, రైతుల కలలు సాకారం

-ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్ 2023, 24పై ప్రధాని నరేంద్రమోడీ స్పదించారు. ఇది దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు ≫2




## ఏ శాఖకు ఎంతెంత?

| |
|---|
| రక్షణశాఖ రూ.5.94 లక్షల కోట్లు |
| వ్యవసాయం, రైతు సంక్షేమం రూ.1.15 లక్షల కోట్లు |
| ఆహారం, ప్రజా పంపిణీ రూ.2.05 లక్షల కోట్లు |
| ఆరోగ్యం కుటుంబ సంక్షేమం రూ.86.17 వేల కోట్లు |
| విద్యాశాఖ రూ.1.13 లక్షల కోట్లు |
| నీటి వనరులు,నదుల అభివృద్ధి రూ.77.22 వేల కోట్లు |
| శాస్త్ర, సాంకేతిక రంగం.... రూ.16.36 వేల కోట్లు |
| రోడ్డు రవాణాశాఖ రూ.2.70 లక్షల కోట్లు, |
| హోంశాఖ రూ.1.96 లక్షల కోట్లు |
| రసాయనాలు, ఎరువులశాఖ రూ.1.78 లక్షల కోట్లు |
| గ్రామీణ అభివృద్ధిశాఖ రూ.1.60 లక్షల కోట్లు |
| సమాచారశాఖ రూ.1.23 లక్షల కోట్లు |
| జల్‌జీవన్ మిషన్ రూ.70 వేలకోట్లు |
| గ్రామీణ ఉపాధిహామీ పథకం రూ.60 వేల కోట్లు |

మరిన్ని బడ్జెట్ వార్తలు 2, 5, 7, 9 పేజీల్లో

# 'ఆత్మనిర్భర్' పద్దు

## గ్రామీణ, సాంకేతికాభివృద్ధికి నిర్మలమ్మ పెద్దపీట

- 2023-24 మొత్తం బడ్జెట్ 45.03 లక్షల కోట్లు
- ప్రణాళికా వ్యయం రూ. 19.44 లక్షల కోట్లు
- ప్రణాళికేతర వ్యయం రూ. 25.59 లక్షల కోట్లు
- కేంద్ర పథకాల కోసం రూ. 14.68 లక్షల కోట్లు
- పన్నుల్లో రాష్ట్రాల వాటా రూ. 5.13 లక్షల కోట్లు
- జిఎస్‌టి ద్వారా ఆదాయం రూ. 9.57 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** పార్లమెంటులో కొత్త సంవత్సరానికి ఆర్థిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టారు. అటు సార్వత్రిక ఎన్నికలు ఇటు ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతుండటంతో బడ్జెట్ రూపకల్పన ఆసాంతం ఆచితూచి వ్యవహరించారు. బడ్జెట్‌లో రాబడులు 45 లక్షల 03 వేల 097 కోట్లుగా అంచనావేసారు. వీటిలో నికర రాబడులు 26,32,281 రూపాయలు కాగా నికర పన్ను రాబడులు 23,30,631 కోట్లుగా ఉంది. ఇక పన్నేతరరాబడులు 3,01,650 కోట్లుగా పద్దు చూపారు. ఇక మూలధన రాబడుల కింద మొత్తం 18,70,186 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈ మొత్తంలోరుణాల రికవరీ రూపంలో 23 వేల కోట్ల రూపాయలు, ఇతర రాబడులపరంగాచూస్తే 61 వేల కోట్లు అంచనావేసారు. ఇతర రుణాలు, అప్పులు కింద 17,86,816 కోట్లరూపాయలుగా ఉంటుందని అంచనావేసారు. ఇక బడ్జెట్‌లో మొత్తం రాబడులు 45,03,097 కోట్లుగాను మొత్తం వ్యయం కూడా 45,03,097 కోట్లుగా ఆర్థికశాఖ పొందుపరిచింది. వ్యయాలరూపేణా రరెవెన్యూ ఖాతా కింద 35,02,136 కోట్లుగా ఉంటుంది. ఇక వడ్డీచెల్లింపులు 10,79,971 కోట్లుగా ఉంటుంది. ఇక మూలధన ఆస్తులకోసం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌సృష్టికి 3,69,988 కోట్లుగా ఉంది. ఇక బడ్జెట్‌పరంగా ఆర్థిక సంవత్సరంలో మూఐలధన వ్యయం 13,70,949 కోట్లుగా చూపించారు. ప్రస్తుత బడ్జెట్‌లో 7.5 ≫2




బుధవారం లోక్‌సభలో బడ్జెట్‌ను సమర్పిస్తున్న ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

**తగ్గేవి**

మొబైల్ ఫోన్లు

టివి ప్యానల్స్

ఎలక్ట్రిక్ వాహనాలు




**పెరిగేవి**

బంగారం, వెండి

సిగరెట్లు

కిచెన్ చిమ్నీలు



## 7 లక్షల దాకా నోటాక్స్

పన్ను శ్లాబులు ఐదుకు కుదింపు

ఉద్యోగవర్గాలకు భారీ ఊరట




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరటనిచ్చే ప్రకటన చేసారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి అంద రూ ఊహించినట్లుగానే పెంచారు. రూఐదులక్షల ≫2

## రాజధానిపై 7న 'సుప్రీం' విచారణ

**విజయవాడ, ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిపైవిచారణ ఈనెల7న జరుగుతుందని సుప్రీంకోర్టు ప్రకటించింది. ఎపి హైకోర్టు అమరావతినే రాజధానిగా కొనసాగించాలని, 6నెలల నిర్దిష్ట వ్యవధిలో రాజధానిని నిర్మించాలని అక్కడి ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పును ఇచ్చింది. ఈ తీర్పుపై స్టే కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానంను ఆశ్రయించింది. రైతులు, సామాజికవాదులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేసారు. అయితే ఈ కేసులో విచారణ సందర్భంలో సుప్రీం కోర్టు పరిపాలన ఒక్కటే ఉండాలంటూ, శాసించడం సరికాదని వ్యాఖ్యానించింది. ఆరు నెలలల్లో రాజధానికి నిర్మించాలన్న హైకోర్టు తీర్పుపై స్టేను ఇచ్చింది.

ఈ క్రమంలో ఇతర పిటిషన్లు సుప్రీంలో తాజాగాను దాఖలయ్యాయి, సుప్రీం ముందు ప్రకటించిన మేరకు గత నెల 31న ఈ అంశాలన్నింటిపై విచారణ జరగాల్సి ఉంది.అయితే బెంచిపైకి నెంబరింగ్‌ను అనుసరించి రానందున విచారణ జరుగలేదు.తదుపరి విచారణ ఈ నెల 7వ తేదిన జరుగుతుంది.

# గ్రామీణ వికాసమే లక్ష్యం



## ● విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమల రంగంలో కీలక మార్పులు ● దాదాపు 6 కోట్ల మందికి లబ్ధి: సీఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి1,పభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ వికాసం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. అందుకు అనుగుణంగా పల్లె ప్రగతిని దృష్టిలో ఉంచుకుని గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమల రంగంలో కీలక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ఉద్యోగులకు గృహావసతిని కల్పించడంతో పాటుగా, సామాన్య,మధ్యతరగతి వర్గాలకు సొంతింటి సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. గడపగడపకు కార్యక్రమాల నివేదికలపై స్పష్టత ఉండాలని సీఎం జగన్ అధికారులకు తెలిపారు. అందులో భాగంగా ఆయన అధికారులతో తమకు అర్హత ఉండి, ఫలానా సంక్షేమ పథకం తమకు లబ్ది చేకూరలేదనే ఆరోపణ వచ్చినా,ప్రతి చోట ఆ సమస్యపరిష్కారంలో అలసత్వం చోటు చేసుకుందని తెలిసినా తీవ్ర స్థాయిలో స్పందిస్తామని హెచ్చరిస్తున్నారు.ఈ విషయంలో గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందినుంచి ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం బాధ్యులను చేస్తామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో నిరంతర ప్రక్రియ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.స్పందనలో వచ్చే ప్రతి అర్జీ పరిష్కారం కావాల్సి వుందన్నారు.

82 లక్షల మందికి పైగా విద్యార్థులకు చేయూతగా వారి తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు. విద్యా దీవెన కార్యక్రమం కింద ప్రతి త్రైమాసికంలోను ఫీజు రీఎంబర్సుమెంటు నిధులను జమచేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా, పింఛను కానుక, సున్నావడ్డీ, లానేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు, చేయూత, కాపు నేస్తం, గోరుముద్ద, 32లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు", వైస్సాఆర్ చేదోడు, జగనన్నతోడు, వైఎస్సాఆర్ ఆసరా, బడుగు వికాసం ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి, సామాజిక తారత ≫6



## కేంద్ర బడ్జెట్ సంతృప్తికరం

### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్ధిక ప్రణాళిక మంచి బడ్జెట్ అని భావిస్తున్నట్లు ఏపీ ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. కేంద్రబడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్థిక ప్రణాళిక అందరికి ఉపయోగపడే విధంగా ఉందన్నారు. రాష్ట్రానికి ఎరువుల్లో రూ.50వేలు కోట్లు తగ్గించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాల మేరకు కేటాయింపులు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో సౌర విద్యుత్తు ప్లాంట్లకోసం పాలసీ ప్రకటించారు. ఎపివిజ్ఞప్తితో పిఎం ఆవాస్ యోజన నిధులు పెంచారన్నారు. రాష్ట్రంలో అంత ర్జాతీయ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు.

ఏకలవ్య పాఠశాలల, నర్శింగ్, వైద్యకళాశాల పెంపు ఆహ్వానించదగిన అంశాలన్నారు. విద్యకు రూ.13 వేలు, విద్యుత్తులో రూ.25వేల కోట్లు పెంచడం హర్షదాయకమన్నారు. మన ప్రభుత్వ విజ్ఞప్తిని గమనించి దేశంమంతా పట్టణాభివృద్ధి మూసాయిదా నిధిని ఏర్పాటు చేయడం సంతో ≫2

## నా ఫోన్‌నూ ట్యాపింగ్ చేశారు

### ఎమ్మెల్యేలు, ఎంపీల ఫోన్లు కూడా ట్యాపింగ్: ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** నా జీవితంలో ఇలాంటి సమావేశం పెట్టాల్సి వస్తుందని నేను అనుకోలేదని, నా పైన నమ్మకం లేక నా ఫోన్ ట్యాపింగ్ చేసి నా సంభాషణలు దొంగచాటున వినడంతో మా నాయకునిపై నాకు నమ్మకం సన్నగిల్లిన తరువాత నేను ఇప్పటి నుంచి వైఎస్ఆర్సీ నుంచి నిష్క్రమిస్తున్నానని, ఫోన్ టాపింగ్‌కు సంబంధించి మాజీ మంత్రి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన సవాల్‌కు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టమైన జవాబు ఇచ్చారు. బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను చేసిన తప్పు ఏమిటో అధిష్టానం చెప్పాలని ప్రశ్నించారు. ≫2

## తిరుమలలో 'రిఫండ్' ఇక్కట్లు

భక్తులు గదులు ఖాళీచేసినా జమకాని నగదు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్‌లో ఏడుకొండల వెంకన్న దర్శనటిక్కెట్లు బుక్ చేసుకువచ్చిన భక్తులు తిరుమలకుచేరుకుని సిఫార్సులేఖ ద్వారా గదులుపొందిన తరువాత ఆ గదిని ఖాళీచేసినా రెండువారాలకు కూడా డిపాజిట్ రీఫండ్ కావడం లేదనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలా ఒకరు ఇద్దరు కాదు...ఏకంగా అధికశాతం మంది భక్తుల నుంచి వినిపిస్తున్న ఆవేదన. భక్తులు గది ఖాళీచేసిన 48గంటల్లోనే సంబంధిత భక్తుని బ్యాంకు ఖాతాకు డిపాజిట్ నగదు రీఫండ్ చేసేలా చర్యలు తీసుకున్నామని టిటిడి అధికారులు చెబుతున్నా ఆచరణలో అమలుకావడం లేదు. ఇష్టదైవమ్ దర్శనానంతరం గదులు ఖాళీచేసి వారంరోజులుపైగా అయినా భక్తుల బ్యాంకు అకౌంట్‌లలోనికి రీఫండ్ నగదు జమకావడం లేదనే ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓవైపు తిరుమల తిరుపతి దేవస్థానం ≫2



బుధవారం బడ్జెట్ సమర్పించడానికి ముందు న్యూఢిల్లీలో ఆర్థిక శాఖ అధికారులతో మంత్రి నిర్మలాసీతారమన్

# 7 లక్షల దాకా నోటాక్స్

>> వరకూ వేతన జీవులకు పరిమితి ఉంటే ఇపుడు ఏడు లక్షలరూపాయలకు పెంచారు. అంటే వీరు మినహాయింపులు ఉపయోగించుకని పన్నులు ఏడు లక్షలవరకూ చెల్లించనవసరం లేదు. దీనితో ఏడు లక్షల వార్షికాదాయం ఉన్న వారు ఎలాంటి ట్యాక్స్ చెల్లించాల్సి న అవసరం లేదు. అయితే ఇది కొత్త ఆదాయపు పన్నువిధానం ఎంచుకున్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతం రిబేట్‌కారణంగా రూ.5 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఎలాంటి పన్ను చెల్లించడంలేదు. ఇపుడు ఈ పరిమితిని ఏడు లక్షలకు పెంచుతున్నట్లు బడ్జెట్‌లోకేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించారు. తాజా రిబేట్‌కారణంగా రూ.ఏడులక్షలవరకూ పన్నులు ఉండవు. అలాగే పన్నుశ్లాబ్‌లను కూడా ఆరునుంచి ఐదుకు కుదించారు. మూడు లక్షలవరకూ ఒకటి, ఆరులక్షలవరకూ ఒకటి, తొమ్మిది లక్షలవరకూ మరోటి, 12 లక్షలు, 15 లక్షలు, ఆపై పరిమితి ఉన్నవారికి పన్నుశ్లాబ్‌లునిర్ధారించింది.

**ఆదాయపు పన్ను శ్లాబులను కుదించిన కేంద్రం!**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వ నూతన బడ్జెట్‌లో వేతన జీవులకు రాయితీలు జల్లుకురిపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్ను రాయితీలు సడలింపులు కూడా భారీగానే చూపించారు. మూడు లక్షలవరకూ వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది. ఆ తర్వాత మూడునుంచి ఆరులక్షలవరకూ ఐదుశాతం చెల్లించాలి. ఆరునుంచి తొమ్మిది లక్షలవరకూ పదిశాతం, 9నుంచి 12 లక్షలవరకూ 15శాతం, 12 నుంచి 15 లక్షలవరకూ 20శాతం చొప్పున పన్నులు నిర్ణయించారు. ఇక 15 లక్షలు ఆపైబడిన మొత్తం 30శాతంగా ఉంటుంది. ఇక పన్నురిబేట్‌ను ప్రస్తుతం ఉన్న ఐదు లక్షలనుంచి ఏడు లక్షలకు పెంచారు. ఆరు ఆదాయపు పన్నుశ్లాబులను ఐదు శ్లాబులుగా కుదించారు. ఒక వ్యక్తి ఏడాదికి తొమ్మిది లక్షలరూపాయలు సంపాదిస్తుంటే కేవలం 45 వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అదే ప్రస్తుతం 60వేల రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. అలాగే ఒక వ్యక్తి ఏడాదికి 15 లక్షలరూపాయలు సంపాదిస్తే కేవలం పదిశాతం పన్నురూపంలో చెల్లించాలి. దేశంలో అత్యంత ఎక్కువ పన్నురేటు 42.74శాతంగా ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ మొత్తంగా ఉంది. ఇక సర్ఛార్జి ఎక్కువగా ఉండేది. ఈ మొత్తం 37శాతంనుంచి ఇపుడు 25శాతానికి తగ్గించారు. కొత్తపన్నుల వ్యవస్థలో ప్రామాణిక తగ్గింపులను చూపించారు. సాలీనా 15.5 లక్షలు అంతకంటే ఎక్కువ రాబడులున్న వేతన జీవికి సాలీనా 52,500 రూపాయలవరకూ ప్రయోజనం కలుగుతోంది. ఇక సంపాదిత శెలవుల నగదు బదలీకి మూడు లక్షలవరకూ ఉన్న మినహాయింపును ఇపుడు 25 లక్షలకు పెంచారు.

# అది డొల్ల బడ్జెట్

>> ప్రతిపాదించారని తెలిపారు. అప్పులను మూలధన వ్యయకం కోసం కాకుండా... 48.7శాతాన్ని రోజులవారీ ఖర్చుల కోసం ప్రతిపాదించడం ఆర్థిక వ్యవస్థకు చేటు తెస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సెస్సులు,సర్‌చార్జీలు విధించడం వల్ల రాష్ట్రాలకు వచ్చే పన్నుల వాటా చాలా తగ్గిపోతోందని, రాష్ట్రాలకు ఇస్తోంది 41శాతమని చెబుతున్నా నిజంగా అందుతున్నది 30శాతమే అని మంత్రి పేర్కొన్నారు. పన్నుల్లో వాటా పెంచామని... కేంద్ర ప్రయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటాను పెంచడం,వివిధ కేంద్ర ప్రయోజిత ప్రభుత్వ పథకాలను కుదించడం జరిగిందని... ఈ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రకాలుగా నష్టపోతున్నాయని ఆయన తెలిపారు. ఏ ఒక్క రంగానికి కూడా సంపూర్ణ న్యాయం చేయలేదని,ఇదొక భ్రమల బడ్జెట్ అని మంత్రి విమర్శించారు.

# రైతుల కలలు సాకారం

>> రూపొందించిన బడ్జెట్ అని ప్రశంసించారు. అమృతకాలంలో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు బలమైన పునాదులు వేస్తుంది. పేదలు, మధ్యతరగతి, రైతుల కలలు సాకారం చేసే బడ్జెట్ ఇది అని మోడీ చెప్పారు. దేశం కోసం సంప్రదాయబద్ధంగాతమ చేతులతో శ్రమిస్తున్న విశ్వకర్మలే ఈ దేశ సృష్టికర్తలనీ మోడీ వ్యాఖ్యానించారు. చరిత్రలో తొలిసారి కళాకారులకు శిక్షణ, మద్దతు కోసం ఓ పథకానికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిపినట్లు పేర్కొన్నారు. అలాగే దేశంలో మౌలిక సదుపాయాల కోసం రూ.10 లక్షల కోట్లు కేటాయించడం వేగవంతమైన అభివృద్ధికి దోహదం చేస్తుందని మోడీ అన్నారు. మహిళల సాధికారత కోసం ప్రత్యేక పొదుపు పథకాన్ని తీసుకురానున్నట్లు చెప్పారు.

# ధరలు తగ్గేవి.? ధరలు పెరిగేవి..?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఈసారి బడ్జెట్ విషయంలో కేంద్రం ఆచితూచి నిర్ణయాలు తీసుకున్నట్లుగా ఉంది. మధ్యతరగతికి ఊరట కలిగించే పలు అంశాల్ని బడ్జెట్‌లో పొందుపరిచారు. దిగుమతి చేసుకునే వస్తువులకు సంబంధించి కొన్నింటిపై సుంకాలు తగ్గించగా, మరికొన్నింటిపై పన్నుభారం కొంత పెంచారు. దాంతో, ఆయా వస్తువుల ధరల్లో మార్పులు రానున్నాయి. బడ్జెట్ ప్రభావంతో ఏయే వస్తువుల ధరలు తగ్గనున్నాయి..? ఏయే వస్తువుల ధరలు పెరగనున్నాయో చూద్దాం.. ధరలు తగ్గనున్నవాటిలో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరా లెన్సులున్నాయి. టివి ప్యానెల్ పార్టులు, లిథియం అయాన్ బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, దేశీయంగా ఉత్పత్తి చేసే రొయ్యల ఆహారం ధరలు తగ్గనున్నాయి. ధరలు పెరిగేవాటిలో బంగారం, ప్లాటినంతో తయారు చేసే వస్తువులు, వెండి, సిగరెట్లు, టైర్లు, దిగుమతి చేసుకునే కిచెన్ ఎలక్ట్రిక్ చిమ్నీలు,దిగుమతి చేసుకునే సైకిళ్లు, బొమ్మలు, రాగి తుక్కు, రబ్బర్, బ్రాండెడ్ దుస్తులు ఉన్నాయి. టివి ప్యానెళ్లపై కస్టమ్స్ డ్యూటీ 2.5 శాతం తగ్గించారు. లిథియం బ్యాటరీలపై కస్టమ్స్ డ్యూటీని 21 నుంచి 13 శాతానికి తగ్గించారు. దాంతో, వీటి ధరలు తగ్గనున్నాయి. మరోవైపు సిగరెట్లు, టైర్ల ధరలు భారీగా పెరగనున్నాయి. సిగరెట్లపై 16 శాతంమేర పన్నును పెంచడంతో పొగరాయుళ్ల జేబులకు చిల్లులు పడనున్నాయి. వజ్రాలు, బంగారం, వెండి దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీ పెంచడంతో వీటి ధరలు పెరగనున్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే రబ్బర్ ధర పెరగనున్నది. దీనిపై దిగుమతి సుంకాన్ని 10 నుంచి 25 శాతానికి పెంచారు. కిచెన్ ఎలక్ట్రిక్ చిమ్నీలపై 7.5 శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని 15 శాతానికి పెంచారు.

**ధరలు తగ్గే వస్తువులు:** మొబైల్ ఫోన్లు, టివి ప్యానల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు

**ధరలు పెరిగే వస్తువులు:** గోల్డ్ బార్స్ నుంచి తయారయ్యే బంగారు ఆభరణాలు, వెండి , సిగరెట్లు, ఎలక్ట్రికల్ కిచెన్ చిమ్నీలు, దిగుమతి చేసుకునే సైకిళ్లు, బొమ్మలు.

# 'ఆత్మనిర్భర్' పద్దు

>> లక్షలకోట్లను ఈ బడ్జెట్‌లో 10,00,961 కోట్లకు సవరించారు. మొత్తంగాచూస్తే రెవెన్యూ లోటు 8,69,855కోట్లుగా ఉంది. అంటే మొత్తం బడ్జెట్‌లో 2.9శాతంగా ఉంది. ఇక ప్రస్తుత ప్రభావిత రెవెన్యూలోటు 4,99,867 కోట్లు అంటే బడ్జెట్ జిడిపిలో 1.7శాతం ఇక బడ్జెట్‌రూపేణా ఆదాయ వ్యయాలుపోను మొత్తం ఆర్థికటోలును 5.9శాతంగా చూపించారు. అంటే రూపాయల్లోచూస్తే 17,86,816 కోట్లుగా ఉంది. ఇక బడ్జెట్ అంచనాల్లో స్థూల జాతీయోత్పత్తి 3,01,75,065 కోట్లుగా అంచనావేసారు. సాధారణ జిడిపితోపోలిస్తే 10.5శాతం వృద్ధి ఉంటుందని చూపించారు. ఇక పన్నుల్లో రాబడులపరంగా రుణాలు ఇతర అప్పులనుంచి 34శాతం, రుణేతర మూలధన రాబడులపరంగా రెండుశాతం, పన్నేతర రాబడులు ఆరుశాతం, జిఎస్‌టి ఇతర పన్నులరూపంలో 17శాతం రాబడులు వస్తాయని అంచనావేసారు. ఇక కేంద్ర ఎక్సైజ్‌సుంకాలరూపంలో ఏడుశాతం, కస్టమ్స్‌పరంగా నాలుగుశాతం, ఆదాయపు పన్ను 15శాతం, కార్పొరేట్ పన్నులరూపంలో 15శాతం అందుతుందని అంచనావేస్తున్నారు. ఇక వివిధ రంగాలకు మూలధన వ్యయం కింద కేంద్ర ప్రాయోజిత పథకాలకు తొమ్మిదిశాతం, ఇతర వ్యయాలు ఎనిమిదిశాతం, పింఛన్లుకు నాలుగుశాతం, పన్నుల్లో రాష్ట్రాలకు వాటాలు కింద 18శాతం, ఆర్థికసంఘం, ఇతరత్రా బదలీలకు తొమ్మిదిశాతం, సబ్సిడీలకు ఏడుశాతం, రక్షణరంగానికి ఎనిమిదిశాతం, వడ్డీచెల్లింపులకు 20శాతం చొప్పున కేటాయింపులు జరిపారు. కేంద్ర ప్రభుత్వపథకాలకు వీటిలో రక్షణరంగం, సబ్సిడీలను మినహాయించి మొత్తం 17శాతం చొప్పున ప్రభుత్వ వ్యయం ఉంటుందని బడ్జెట్‌లోపొందుపరిచారు. ఇక బడ్జెట్‌పరంగా మొత్తం వనరుల్లో రాష్ట్రాలకు వాటా కింద ఇప్పటివరకూ గ్రాండ్లు, రుణాలు వంటివి కేంద్ర ప్రాయోజిత పథకాలకింద 17,97,537 కోట్లవరకూ ఉంటాయని అంచనావేసారు. అంటే గత బడ్జెట్‌కంటే 1,43,056 కోట్లు ఎక్కువ కేటాయింపులు జరిపారు. ప్రధానంగా కేంద్రం ఈసారి ప్రభుత్వ వ్యయాలకు కేటాయింపులు పెంచింది. సవరించిన బడ్జెట్ అంచనాల్లో 45,03,097 కోట్లుగాఅంచనావేస్తే ఈ మొత్తంలో మూలధన వ్యయం 10,00,961 కోట్లుగా ఉంది. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చేవిదంగా పెట్టుబడులు పెంచడంద్వారా మౌలికవనరుల వృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. మూలధన వ్యయంలో ఏకంగా 37.4శాతంపెంచింది.ఇక ప్రభావిత మూలధన వ్యయం బడ్జెట్ అంచనాల్లో 13,70,949 క ఓట్లుగా ఉంది. అంటే గత బడ్జెట్‌లో సవరించిన అంచనాలకంటే 30.1శాతం ఎక్కువ ఉన్నట్లు కేంద్రం స్పష్టంచేసింది. ఇక సవరించిన అంచనాలప్రకారం బడ్జెట్‌లో మొత్తం వ్యయం 41,87,232కోట్లుగా ఉంది.

# బడ్జెట్ సంతృప్తికరం

>> షంగా ఉందన్నారు. ఎయిర్‌పోర్టులు, పోర్టులు, హెలిప్యాడ్‌ల ఏర్పాటుతో ప్రయోజనం ఉందన్నారు. వ్యక్తిగత పన్ను మినహాయింపు రూ.7లక్షలకు పెంచడం అభినందనీయమన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేకించిన అంశాలు ఇంకా తెలియవలసి ఉందన్నారు. పాలనా వికేంద్రీకరణ చేయడం రాష్ట్ర ప్రభుత్వ విధానం అన్నారు. విశాఖ రాజధాని అని సీఎం జగన్ ప్రకటన చేసారు..సీఎం ఎక్కడ ఉంటే అదే ఆయన పరిపాలనా కేంద్రం అన్నారు.

# తిరుమలలో 'రిఫండ్' ఇక్కట్లు

>>అధికారులు, పాలకమండలి సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా ,గదుల డిపాజిట్ రీఫండ్‌కోసంఎదురుచూడాల్సి న పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డు దారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని అధికారులు చెబుతున్నా ఆచరణలో విఫలమవుతున్నారు. సాధారణంగా తిరుమలకు వచ్చిన భక్తులు సామాన్యభక్తులనుంచి ధనవంతుల వరకు కూడా వారివారి స్థోమతను బట్టి గదులు బుక్‌చేసుకుంటారు. గదులు పొందిన భక్తులు తిరుమలకు వచ్చిన తరువాత తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది.

ఇలా 50 రూపాయల అద్దె గదుల నుంచి 100, 150, 250, 500, 1000రూపాయల గదుల నుంచి 6,800రూపాయల వరకు గదుల అద్దెలు ఉన్నాయి. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. ఇలాగే 1000 రూపాయలు అద్దె గదులకు అంతే స్థాయిలో 1000 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తున్నారు. ఆపై ధరలున్న అతిథిగృహాలు, విశ్రాంతి భవనాలు అద్దెగదులకు అంతే ధరలతో డిపాజిట్ స్వీకరిస్తారు. ఈ వివరాలన్నీ టిటిడి ఇడిపి విభాగంలో నమోదవుతుంది.

ఈ వివరాలు పొందుపరిచిన తరువాత గదులు ఖాళీ అయిన 48గంటల్లో డిపాజిట్ తిరిగి జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు, ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు.కేవలం గదుల అద్దెనగదు మాత్రమే భక్తుల నుంచి వసూలుచేసేది. దీనివల్ల ప్రతి భక్తుడు గదిని పొందిన తరువాత ఖాళీచేసిన సమయంలో సంబంధిత విభాగం రిసెప్షన్ కార్యాలయాల వద్ద గది తాళంచెవి ఇచ్చేస్తే అక్కడి సిబ్బంది పరిశీలించి ఖాళీ అయ్యిందని నమోదు చేస్తారు. దీంతో భక్తులు ప్రశాంతంగా తిరిగి వారివారి గమ్యస్థానాలకు చేరుకునేవారు.

# తారకరత్నను చూసేందుకు వచ్చిన ఎంపి విజయసాయి



బెంగళూరులో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**కుప్పం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో సినీనటుడు నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురై చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో బుధవారం తారకరత్నను చూసేందుకు ఆయన సమీప బంధువు, వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి బెంగళూరు చేరుకున్నారు. తారకరత్న ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. గుండెతీరు, రక్త ప్రసరణ బాగుందన్నారు. ఈరోజు గుండెకు సంబంధించిన సమస్యలు ఏమీ లేవని వైద్యులు తెలిపారన్నారు. తారకరత్నకు గుండెపోటు వచ్చిన రోజు 45 నిమిషాల పాటు రక్తప్రసరణ ఆగిపోవడంతో మెదడు పైభాగం దెబ్బతిని సమస్యలు వచ్చాయన్నారు. మెదడులో ఎడిమా(వాపు)కారణంగా నీరు చేరిందని వాపు కారణంగా మెదడుకు సంబంధించి సమస్యలు వస్తున్నాయన్నారు. తలభాగం గట్టిగా ఉందన్నారు.గ్యాప్ లేకపోవడంతో కొంత మేర మెదడు కిందకు దిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారన్నారు. మూడు నాలుగు రోజుల పాటు మెదడు వాపు కొనసాగి ఆ తర్వాత నిలకడగా ఉంటూ క్రమంగా వాపు తగ్గుతుందన్నారు. అనంతరం ఇంప్రూవ్‌మెంట్ కనబడుతుందని వైద్యులు తెలిపారన్నారు. ఇప్పటికే తారకరత్న ఆస్పత్రిలో చేరి నాలుగు రోజులు గడిచిన నేపథ్యంలో రేటినుంచి మెరుగుదల కన్పిస్తుందని అందరూ ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.తారకరత్న రికవరీ అయ్యే అవకాశాలు బాగున్నాయన్నారు. తారకరత్నకు వైద్యులు అద్భుతంగా చికిత్స అందిస్తున్నారన్నారు.

**నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు**

తారకరత్న త్వరగా కోలుకునేలా నందమూరి బాలకృష్ణ అన్నీ తానై దగ్గరుండి చూసుకుంటున్నారని ఆయనకు కృతజ్ఞతలు అని ఎంపి విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గత నెల 27వతేది తారకరత్న కుప్పంలో గుండెపోటుకు గురైన సమయం నుంచి నేటివరకు బెంగళూరులోనే ఉంటూ నందమూరి బాలకృష్ణ ఎప్పటికప్పుడు తారకరత్న ఆరోగ్య స్థితిపై తెలుసుకుంటూ వెన్నంటి నిలుస్తూ కుటుంబసభ్యులకు ధైర్యం చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

**2-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
ద్వాదశి సా.04-53; ఆరుద్ర తె.06-38
వర్జ్యం మ.01-36 ల 03-20
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** వివాదాలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ యోగం.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. స్త్రీలకు శుభ యోగం.

**సింహం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**వృశ్చికం:** కుటుంబ ఖర్చులు అధికం. పెట్టుబడులు లాభిస్తాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** చిరకాల కోరిక తీరుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేసే సూచనలున్నాయి. ప్రయాణం లాభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# నా ఫోన్‌నూ ట్యాపింగ్ చేశారు

>> వైఎస్సార్సీ పుట్టక ముందు నుంచి నేను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వారి తండ్రికి వీరాభిమానినని చెప్పారు. వైఎస్ఆర్సీ కష్టకాలంలో కూడా నేను ఐదు సంవత్సరాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా చిత్తశుద్ధితో అంకితభావంతో పని చేశానని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై నేను అధికారులను ప్రశ్నిస్తానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత గుర్తింపు కోరుకున్నా, ఇవ్వకపోయినా ప్రజల కోసం ఎల్లప్పుడూ పని చేస్తూ ఉన్నానని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురించి కానీ, వైఎస్సార్సీ పైన గానీ నేను ఏనాడు అగౌరవపరిచేలా మాట్లాడలేదని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్ నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్న తీరును గురించి విమర్శించానే తప్ప నేను ఏ తప్పు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి గౌరవం పెంచాలని రూరల్ ఎమ్మెల్యేగా నేను ఉడతా భక్తితో 150 రోజులు నేను నా కార్యకర్త కార్యక్రమం ద్వారా కొన్ని వేల ఇళ్లు తిరిగానని తెలిపారు.

**ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకే నా ఫోన్ ట్యాపింగ్...**

నా చిన్ననాటి మిత్రుడు లంకా రామశివారెడ్డితో పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల విషయమై ఫోన్ చేసి మాట్లాడుకున్న విషయాన్ని రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు నాకు 9849966000తో కాల్ చేసి ఆడియో పంపించారు. ఇంతకన్నా ఆధారం ఏముంటుందని సూటిగా ప్రశ్నించారు. వైసీపీ పార్టీకి వీర విధేయుడైన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అయిన నా ఫోన్ ట్యాపింగ్ చేసి దొంగచాటున సంభాషణలు వింటున్నారంటే దీనికి కారణం ముఖ్యమంత్రి, సజ్జల రామకృష్ణారెడ్డిలు అని నేను నమ్ముక తప్పడంలేదన్నారు. అయితే నా ఫోన్ ట్యాపింగ్ జరగలేదని ప్రభుత్వం వద్దనే అన్ని వ్యవస్థలు ఉన్నాయి కదా మీరు నిరూపించాలని డిమాండ్ చేశారు.

మా ఇద్దరివి ఐ ఫోన్‌లు మేము రికార్డ్ చేయలేమని స్పష్టం చేశారు. ఆధారాలు ఉన్నాయి కాబట్టే ట్యాపింగ్ జరిగిందని చెబుతున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మీద ట్యాపింగ్ చేశారంటే ఇది ఆగదని, మంత్రులు, ఎంపీలు, హైకోర్టు జడ్జిలు, ఐఏఎస్, ఐపీఎస్, మీడియా ప్రతినిధుల ఫోన్లు కూడా ట్యాప్ చేస్తారని ఆరోపించారు. ట్యాపింగ్‌పై ఎవరు నాకు సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 543623
2nd Prize Rs.7000/- 56013
3rd Prize Rs.3500/-
12058 19590 20596 28162 34694
40768 53173 66804 73262 86495
4th Prize Rs.200/-
1973 2826 2883 3898 4292 4456 5421
6664 7574 7793
5th Prize Rs.100/-
1269 2988 3359 3699 4440 6043 6408
7801 8905 8927
6th Prize Rs.50/-
0059 1017 2430 3399 5651 7350 8684
0079 1049 2436 3620 5835 7371 8980
0330 1096 2533 3840 5903 7373 9177
0367 1097 2645 3845 5996 7577 9206
0476 1202 2780 4068 6113 7596 9552
0496 1507 2815 4143 6456 7689 9629
0503 1631 2893 4169 6459 7701 9682
0514 1812 2906 4235 6513 7704 9698
0537 1834 2918 4684 6600 7918 9856
0611 1867 2959 4705 6812 7986 9993
0631 1918 2989 4777 6860 8047
0697 2085 3024 4809 6886 8166
0707 2191 3124 4845 6895 8432
0835 2369 3270 5092 6924 8505
0959 2417 3313 5583 7104 8661

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 771749
2nd Prize Rs.7000/- 31466
3rd Prize Rs.3500/-
08748 17887 21113 27253 47742
52187 55787 70743 83165 93611
4th Prize Rs.200/-
0297 0825 2403 2437 4863 7032 7276
8421 9665 9869
5th Prize Rs.100/-
2128 2145 2166 3139 3410 4480 4644
7057 9227 9751
6th Prize Rs.50/-
0055 1403 3211 4758 5661 7322 9030
0404 1584 3263 4784 5967 7446 9165
0457 1722 3346 4785 5996 7635 9278
0497 1752 3463 4797 6067 7756 9284
0510 1800 3573 5033 6192 7892 9289
0554 1948 3598 5080 6280 7978 9324
0615 1983 3689 5176 6468 8182 9481
0621 2029 3691 5218 6995 8264 9569
0773 2144 3742 5257 7004 8300 9934
0789 2595 4032 5259 7195 8364 9971
0838 2754 4132 5322 7202 8596
0896 2855 4135 5463 7206 8619
0910 3034 4448 5480 7273 8657
0993 3039 4463 5530 7283 8678
1000 3056 4622 5572 7295 9026

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 289531
2nd Prize Rs.7000/- 48314
3rd Prize Rs.3500/-
18615 34324 35734 36179 42038
48108 50998 61258 66300 77040
4th Prize Rs.200/-
2810 2933 3488 3519 5129 5423 5855
6964 7563 9243
5th Prize Rs.100/-
0301 0447 1590 2335 3541 4724 4753
6812 8635 8643
6th Prize Rs.50/-
0027 1633 3540 4474 6240 7103 8362
0161 1733 3612 4666 6453 7182 8740
0417 1771 3691 4837 6467 7235 9155
0426 1782 3708 4922 6500 7242 9210
0451 1950 3831 4931 6564 7322 9232
0591 1979 3833 4963 6625 7468 9383
0676 2008 3846 5160 6641 7714 9417
0815 2126 3953 5272 6739 7748 9657
0853 2433 3961 5282 6818 7914 9781
0931 3002 4111 5365 6899 8146 9952
0967 3127 4163 5392 6902 8203
0983 3293 4327 5427 6985 8208
1113 3423 4345 5762 6987 8254
1132 3477 4371 5818 6988 8290
1629 3531 4393 5876 7076 8351

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 824872
2nd Prize Rs.7000/- 23811
3rd Prize Rs.3500/-
22131 34340 45127 53048 55178
63078 66703 69670 96770 97694
4th Prize Rs.200/-
1209 2337 2919 3428 4074 7326 7520
8601 8883 9549
5th Prize Rs.100/-
1092 1177 1482 2336 2977 3045 5016
6073 7502 9034
6th Prize Rs.50/-
0065 1901 3358 4055 5909 7075 8711
0202 1990 3473 4105 5918 7145 8878
0218 2319 3505 4171 6002 7290 9049
0238 2344 3530 4407 6038 7360 9127
0270 2380 3538 4449 6039 7518 9264
0273 2405 3547 4655 6232 7594 9268
0513 2428 3642 4814 6260 7800 9273
0613 2504 3752 4815 6278 8169 9829
1176 2526 3869 4863 6648 8224 9913
1265 2570 3901 4968 6694 8243 9927
1326 2667 3910 5171 6791 8288
1349 2751 3939 5245 6823 8491
1438 2777 3970 5486 6833 8511
1639 2885 3985 5611 6859 8608
1799 3239 4012 5694 6926 8618

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 349456
2nd Prize Rs.7000/- 48975
3rd Prize Rs.3500/-
13118 25262 29057 37044 41927
57753 66894 71990 96434 96452
4th Prize Rs.200/-
0780 1034 1326 1749 2395 3126 3352
4491 5003 6314
5th Prize Rs.100/-
0283 0590 0736 2350 2513 3316 4512
6668 6930 7840
6th Prize Rs.50/-
0182 1441 2659 4675 6140 7581 9146
0388 1453 2896 4677 6219 7662 9147
0440 1458 2915 4690 6232 7787 9263
0445 1492 2946 4765 6266 7924 9287
0451 1515 3083 4856 6543 8204 9324
0470 1709 3156 4894 6666 8225 9573
0543 1713 3355 4926 6981 8381 9575
0551 1964 3591 4978 6991 8405 9685
0661 2062 3603 5169 7037 8505 9691
0755 2082 3925 5171 7170 8541 9851
0857 2193 3976 5318 7363 8712
0869 2413 3982 5531 7392 8731
1052 2431 4163 5776 7475 8816
1284 2432 4239 6026 7476 9082
1371 2492 4488 6122 7482 9092

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 965784
2nd Prize Rs.7000/- 83492
3rd Prize Rs.3500/-
28349 30259 31388 31481 31697
51824 55875 64009 73336 96372
4th Prize Rs.200/-
0955 2059 3607 3666 4296 4555 5440
7145 9306 9861
5th Prize Rs.100/-
0586 4128 4720 6593 7046 7763 8712
9156 9362 9671
6th Prize Rs.50/-
0010 1806 3214 4503 5563 7390 8715
0049 1810 3247 4564 5697 7452 8745
0067 1832 3330 4578 5715 7468 8844
0212 1928 3465 4624 5863 7598 9309
0638 2067 3559 4642 5893 7690 9356
0765 2252 3574 4837 5944 7757 9435
0972 2281 3639 4887 6329 7866 9456
0977 2387 3790 4944 6367 7967 9504
1028 2460 3853 5043 6388 8023 9620
1044 2555 4059 5055 6991 8032 9944
1157 2655 4120 5078 7146 8061
1530 2871 4164 5150 7218 8097
1572 2990 4400 5159 7362 8280
1656 3079 4467 5309 7380 8552
1740 3116 4483 5436 7389 8609

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 192968
2nd Prize Rs.7000/- 52277
3rd Prize Rs.3500/-
02069 11645 17851 19946 47387
49215 53980 60119 87520 88496
4th Prize Rs.200/-
0109 2028 2316 4314 4808 5045 6986
7104 7445 9154
5th Prize Rs.100/-
0128 2203 2920 3056 4714 5330 7874
8156 9166 9947
6th Prize Rs.50/-
0124 1627 2965 5121 7048 8359 9374
0138 1833 3035 5213 7122 8382 9395
0337 2012 3457 5391 7215 8429 9413
0482 2092 3477 5547 7324 8691 9479
0753 2106 3748 5574 7480 8692 9540
0757 2244 3936 5849 7636 8726 9579
0843 2267 4031 5870 7652 8749 9800
0847 2378 4165 5940 7719 8786 9801
0997 2384 4182 5972 7784 8797 9819
1124 2420 4200 6083 7836 8858 9963
1225 2438 4325 6096 7852 8917
1282 2574 4789 6359 7947 8981
1304 2782 4910 6428 7950 9018
1308 2857 4971 6564 7952 9230
1315 2867 5049 6644 8175 9314

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 985617
2nd Prize Rs.7000/- 39652
3rd Prize Rs.3500/-
01519 02261 11898 15114 15850
29542 58553 83787 91584 96848
4th Prize Rs.200/-
0249 2886 4218 4769 4911 5895 7355
7576 7753 8444
5th Prize Rs.100/-
0215 1015 1965 3231 4947 5491 5852
7857 9063 9360
6th Prize Rs.50/-
0082 0805 2264 3774 5849 8209 9233
0132 0992 2288 3803 6000 8253 9438
0152 1018 2423 4131 6146 8471 9613
0235 1184 2429 4271 6239 8559 9745
0258 1319 2515 5004 6452 8569 9802
0312 1411 2542 5067 6577 8603 9818
0375 1443 2609 5101 6729 8708 9854
0483 1605 2796 5318 7457 8751 9889
0506 1715 2855 5321 7551 8761 9993
0514 1759 2937 5396 7557 8782 9995
0595 1826 3325 5441 7581 8843
0649 1913 3394 5566 7634 8904
0757 2140 3444 5609 7846 8955
0780 2185 3665 5621 8138 9036
0790 2227 3713 5767 8182 9116

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 125703
2nd Prize Rs.7000/- 22836
3rd Prize Rs.3500/-
03458 03923 04387 10932 47492
56057 64480 66169 77165 83787
4th Prize Rs.200/-
0182 0682 1851 1877 3521 3873 4008
5084 6613 8889
5th Prize Rs.100/-
0148 0875 1255 3038 3420 4349 5819
6259 6290 6539
6th Prize Rs.50/-
0043 1422 2748 4963 6589 7463 9181
0115 1423 2832 5088 6596 7479 9217
0189 1472 2921 5350 6715 7627 9496
0692 1676 3047 5523 6845 7637 9707
0698 1748 3202 5684 6925 7643 9728
0776 1753 3522 5718 7104 7662 9756
0861 1835 3523 5792 7161 7701 9838
0923 1978 3667 5823 7175 7880 9854
1059 2091 3691 5908 7213 8177 9944
1133 2187 4063 6038 7217 8251 9998
1218 2220 4115 6064 7301 8299
1227 2322 4358 6174 7347 8321
1234 2503 4379 6279 7396 8403
1306 2556 4561 6485 7443 8431
1359 2606 4822 6491 7446 8471

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 836925
2nd Prize Rs.7000/- 43521
3rd Prize Rs.3500/-
09938 24618 42195 46244 57792
73913 83959 88940 89257 93646
4th Prize Rs.200/-
0380 0679 0930 2184 2649 5348 5407
6431 7613 7764
5th Prize Rs.100/-
0225 0256 2178 2267 3440 5336 7010
7810 8281 8550
6th Prize Rs.50/-
0086 1371 2616 3955 5671 7670 9084
0113 1423 2632 3999 5832 7751 9262
0224 1465 2650 4064 5879 7907 9287
0346 1589 2727 4102 5927 8059 9457
0407 1680 2743 4384 6359 8150 9526
0416 1781 2833 4590 6387 8242 9619
0507 1914 2913 4706 6489 8340 9642
0637 1941 3123 4842 6537 8412 9756
0652 1943 3296 4976 6547 8487 9771
0746 2012 3424 5041 7040 8693 9905
0778 2037 3481 5118 7236 8743
1060 2041 3492 5204 7263 8786
1080 2054 3563 5244 7268 8812
1081 2059 3900 5287 7355 8891
1295 2369 3919 5525 7560 9002

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 436745
2nd Prize Rs.7000/- 69609
3rd Prize Rs.3500/-
14701 25145 25911 36316 47631
58234 69101 71544 82702 93911
4th Prize Rs.200/-
0159 1919 3744 5264 5577 6195 6880
6909 8443 9398
5th Prize Rs.100/-
1824 2063 3642 4000 4143 6060 7119
8596 8838 9772
6th Prize Rs.50/-
0005 1587 2810 4558 5885 6885 8682
0014 1681 2828 4559 5920 7259 8684
0173 1791 3074 4617 5960 7538 8888
0295 1907 3084 4651 6025 7714 9102
0339 2050 3233 4930 6029 7741 9264
0667 2092 3318 4982 6091 7747 9371
0673 2105 3328 4996 6111 7941 9407
0689 2132 3396 5022 6121 8102 9724
0765 2139 3426 5077 6159 8318 9948
0841 2143 3686 5446 6355 8348 9950
0875 2253 3725 5479 6582 8423
1294 2299 3900 5517 6606 8441
1373 2355 4131 5541 6779 8523
1412 2443 4231 5600 6828 8584
1536 2476 4469 5700 6872 8664

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 824290
2nd Prize Rs.7000/- 79104
3rd Prize Rs.3500/-
13376 24981 35247 35998 46804
57333 68109 81344 81969 92657
4th Prize Rs.200/-
0905 1391 3820 4372 4501 4918 5234
5256 5740 6729
5th Prize Rs.100/-
0659 3827 4151 4177 4574 5227 6172
6280 6344 8085
6th Prize Rs.50/-
0129 1115 2266 3432 5819 7539 9280
0156 1120 2330 3500 5907 7558 9298
0326 1162 2388 3502 5945 7966 9379
0457 1243 2393 3733 6007 8009 9498
0548 1273 2535 3761 6013 8308 9515
0587 1286 2708 4558 6065 8344 9534
0588 1407 2769 4750 6273 8369 9634
0667 1496 2956 4835 6380 8399 9668
0796 1578 3070 4976 6847 8426 9709
0886 1907 3109 5223 7000 8504 9854
0903 1993 3116 5280 7029 8811
0945 2017 3248 5424 7090 8846
1002 2024 3294 5601 7283 8887
1027 2137 3364 5603 7398 9145
1065 2244 3380 5692 7514 9207

# జీవితంలో ధర్మాన్ని తెలుసుకునేందుకు విష్ణుసహస్రనామ పారాయణం

## కోగంటి రామానుజాచార్యులు



అఖండ పారాయణంలో కోగంటి

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** మన జీవితంలో ధర్మాన్ని తెలుసుకునే అవకాశం,శక్తి సరిపోదని దీన్ని సులభంగా తెలుసుకునేందుకు విష్ణుసహస్రనామపారాయణం చేయడం సకలశుభమని తిరుమల వేదవిజ్ఞానపీఠం ఆచార్యులు శ్రీమాన్ కోగంటి రామానుజాచార్యులు తెలిపారు. విష్ణుసహస్రనామ స్తోత్రాన్ని పఠించడం వల్ల విశేష ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాలలో ఉన్నట్లు చెప్పారు. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై విష్ణుసహస్రనామ అఖండపారాయణం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సామూహిక పారాయణం భక్తుల్లో, ప్రజల్లో భక్తిభావాన్ని పంచింది. ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు జరిగిన విష్ణుసహస్రనామ అఖండపారాయణం మొదట శ్రీగురుప్రార్ధనతో సంకల్పంచేసి, తరువాతశ్రీలక్ష్మి అష్టోత్తర శతనామ స్తోత్రమ్ 30 శ్లోకాలు,పూర్వపీఠిక 29 శ్లోకాలు పారాయణం చేశారు.

అనంతరం విష్ణుసహస్రనామం స్తోత్రం 108 శ్లోకాలను మూడు సార్లు, ఉత్తరపీఠికలోని 34 శ్లోకాలను పారాయణం చేశారు. కరోనా మహమ్మారిని అంతమొందించాలని ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ లోకకల్యాణం కోసం 2020 ఏప్రిల్ నుండి టిటిడి పలు ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్ర పారాయణం, సుందరకాండ పఠనం, వేదపారాయణం,విరాటపర్వం,శ్రీమద్భవద్గీత,మాఘ మాసోత్సవం తదితర కార్యక్రమాలు చేపట్టి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు, శ్రీవారి భక్తులకు ప్రత్యక్షప్రసారం చేసింది. బుధవారం ఉదయం విష్ణుసహస్రనామ అఖండపారాయణంలో సంస్కృత విద్యాపీఠం ఉపకులతి ఆచార్య కృష్ణమూర్తి, పండితులు, ఆచార్య శ్రీనాథాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అద్దంకి సమీపంలో ఆటో బోల్తా

## 38మంది కూలీలను తరలిస్తూ ప్రమాదానికి గురైన వాహనం

## 33మందికి గాయాలు, ఒంగోలు రిమ్స్‌కు తరలింపు

**అద్దంకి , ఫిబ్రవరి , 01 ప్రభాతవార్త :** కూలీలతో వెళుతున్న ఫోర్‌వీల్ ఆటో బుధవారం అద్దంకి - కలవకూరు రోడ్డులోని బట్టీల సమీపంలో బోల్తా కొట్టింది. ఈ ఆటోలో 38మంది దాక, కూలీలు ప్రయాణిస్తున్నారు. వీరిలో 33మందికి గాయాలు అయ్యాయి. వీరిలో తీవ్ర గాయాలైన ఐదుగురిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వివరాలలోకి వెళితే మార్టూరు మండలం ద్రోణుదుల గ్రామానికి చెందిన 38మంది కూలీలు బుధవారం ఉదయం ఫోర్‌వీల్ ఆటోలో ముండ్లమూరు మండలం పూరిమిట్ల గ్రామంలో మిరపకాయలు కోసే కూలి పనులకు వెళ్లారు. వీరు సాయంత్రం తిరుగు ప్రయాణంలో అద్దంకి దాటి కలవకూరు రోడ్డులోని బట్టీల సమీపంలో భవనాసి ఎత్తిపోతల కాలువను ఆటో దాటే సమయంలో ఒక ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే ఆదుపు తప్పి అటో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో సహా 33మందికి గాయాలు ఆయ్యాయి. సమాచారం అందుకున్న 108 అద్దంకి వాహనంతోపాటు సంతమాగులూరు, బల్లికురవకు చెందిన 108 వాహనాలు కూడ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అద్దంకి వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలోని ఇరువురు డాక్టర్లు సిబ్బంది. క్షతగాత్రులకు సత్వరమే వైద్యసేవలను అందించారు. అయితే బెడ్లు కూడ చాలక, ఒకొక మంచంపై ఇరువురు నుండి నలుగురు దాక, వుంచి సెలైన్‌లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీవ్ర గాయాలై ఇబ్బంది పడుతున్న వారిని వైద్యుల సూచిక మేరకు 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఇది ఇలా వుండగా ప్రమాద సమాచారం తెలుసుకున్న అద్దంకి టౌన్ సి.ఐ. ఎం. రోశయ్య హుటా హుటిన అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరిశీలించి,

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కూడ పరిశీలించారు. ఈ సంఘటనపై పట్టణ ఎస్.ఐ. ఆదిలక్ష్మి, క్షతగాత్రులను సమాచారాన్ని సిబ్బంది సహకారంతో సేకరించి ప్రమాదం జరిగిన తీరును సిసి పుటేజి ద్వారా సేకరించి, కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎపిలో తొలిరోజే దాదాపు 90శాతం మందికి డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ

విజయవాడ, ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:ఏపీలో డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వేకువ జామునకే ప్రారంభించారు.సాయంత్రానికి సుమారు 89శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నారు.గత నెల నుంచి ఏపీ ప్రభుత్వం వృద్దులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు ఇతరులకు రూ.2500 పెన్షన్ మొత్తాన్ని 2750కి పెంచి అందిస్తున్నది.గత నెల వెకువ జామున తొలిగంటలు ప్రవేశించేటప్పటికే లబ్దిదారులకు పెన్షన్ అందించారు.ఇంచుమించు ఇదే విధానాన్ని ఈ నెల అమలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63,87,275(వీరిలో రెండు లక్షలకుపైగా కొత్తవారు) మంది లబ్దిదారులకు వీరిలో దివ్యాంగులు,దీర్ఘ కాలిక, వ్యాధిగ్రస్తులు,వివిధ రకాల వృత్తిదారులు ఉన్నారు. మొత్తం లబ్దిదారులకు రూ.1,759,99 కోట్లు పంపిణీ చేయతలపెట్టారు.వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు. అవ్వతాతలు,వితంతు,ఒంటరి మహిళ, చేనేత,కల్లుగీత కార్మికులు,మత్స్యకారులు, చర్మకారులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లి విరిసింది.లభించిన సమాచారాన్ని అనుసరించి బుధవారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది.సాయంత్రానికి 89శాతం మంది పెన్షన్ అందజేసారు.వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు వరుస ఏడు రోజుల్లో పెన్షన్ అందిస్తారు.

# 3న శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం,4న రథోత్సవం

## నందిగామలో ఈ నెల 3న శ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం,4న రథోత్సవం

**నందిగామ(విజయవాడ),ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి: పంచరామ క్షేత్రంగా జాతీయ స్థాయిలో** ప్రసిద్ధి చెందిన శ్రీరామలింగేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం ఈ నెల3న జరుగు తుంది. త్సవాల్లో కీలకమై రథోత్సవం(రథం తిరునాళ్ళు) ఈ నెల 4న జరుగుతుంది.శ్రీశుక శ్యామలాంబ సహితంగా శ్రీరామలింగేశ్వరునిగా ఈ క్షేత్రంలో శివుడు పూజలు అందుకుంటున్నారు.12 శతాబ్ద చరిత్ర కలిగిన ఈ ఆలయ జీర్ణోద్ధరణ 16వ శతాబ్దంలో జరిగింది.ఆ తరువాత ఆలయ గోపురాన్ని ఇటీవల కొనేళ్ళ కితం పునర్ నిర్మించారు.ప్రతి ఏటా మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఇక్కడ స్వామి వారి కల్యాణం జరుగుతుంది.ఆ తరువాత రోజు రథోత్సవం జరుగుతుంది.ఉమ్మడి కృష్ణా, గుంటూరు.ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటుగా తెలంగాణా రాష్ట్రానికి చెందిన నల్గొండ.ఖమ్మం. వరంగల్ జిల్లాల నుంచి భక్త జనం ఇక్కడికి తరలివస్తారు.ఈ ఉత్సవాల సందర్భం గా విభిన్న మతాల వారు కీలక బాధ్యతలు నిర్వహించడం ఇక్కడి విశేషం.



# టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడలకు సిద్ధం - నేటి నుంచి 19వరకు పోటీలు

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పలు రకాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులు, అధికారులకు మానసిక ఉల్లాసం కోసం ఏటా నిర్వహించే వార్షిక క్రీడలకు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణం, ఎస్వీఉన్నతపాఠశాల మైదానం,ఎస్వీఆర్ట్సుకళాశాలమైదానం,శ్రీనివాసస్పోర్ట్సు కాంప్లెక్స్ సిద్ధమయ్యాయి. గురువారం ఉదయం 10.30గంటలకు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో ప్రారంభంగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మాం జెండా ఊపుతారు. ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్‌లు, పోటీల షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేస్తారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహస్తారు. ఇందులో టగ్‌ఆఫ్‌వార్, చెస్ వాలీబాల్, క్యారమ్స్, బాట్‌బ్యాడ్మింటన్, పుట్‌బాల్, టేబుల్‌టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు ఉన్నాయి. టిటిడి సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఓ స్నేహలత క్రీడల ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

# వ్యవసాయానికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలి

## ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కృష్ణప్రసాద్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2023-24 దీర్ఘకాలిక ప్రయోజనాలతో వృద్ధి ఆధారితంగా ఉందని అయితే వ్యవసాయానికి మరింత ప్రాధన్యత ఇవ్వాల్సి ఉందని ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఏపీ ఛాంబర్స్ ఆఫీస్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కాలంలో ఎమ్ఎస్‌లు ఒప్పందాలను అమలు చేయడంలో విఫలమైన సందరాభ్లల్లో బిడ్ లేదా పనితీరు భద్రతకు సంబందించి జప్తు చేయబడిన మొత్తంలో 95శాతం ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు ఎమ్ఎస్ఎమీలకు తిరిగి ఇవ్వబడతాయి కాబట్టి బడ్జెట్ ఎంఎస్ఎమీలకు చాలా ఉపశమనం కలిగించింది. కార్పస్‌లో 9,000 కోట్ల ఇనూ ్యషన్ ద్వారా ఎంఎస్ఎమీల కోసం 1 ఏప్రిల్ 2023 నుంచి పునరుద్ధరించబడిన క్రెడిట్ గ్యారెంటీ పథకం ఎంఎస్ఎమీలకు అందించబడిన మరొక ఉపశమనం అని అన్నారు. యుపిఐ లావాదేవీలలో వృద్ధి అసాధారణంగా ఉందని పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. విశాఖపట్నం జోన్ ఉపాధ్యక్షులు ములగాడ సుధీర్ మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఈ లకు ఖర్చు పెంపు జీడీపీలో 3.3 శాతానికి క్యాపిటల్ ఎక్స్‌పెండ చర్‌ను పెంచడం అపూర్వమని అన్నారు. జోనల్ చైర్మన్ కె ఆర్ బి ప్రకాష్ ఈ నేపథ్యంలో మాట్లా డుతూ ఈ బడ్జెట్‌లో తయారీని ప్రోత్స హించడానికి కస్టమర్ డ్యూటీస్ హేతుబద్ధీక రించడం జరిగింది. ఇది సమగ్ర అభివృద్ధి మౌలిక సదుపాయాలపై దృష్టి సారించడం, ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించ డంపై ఎక్కువ దృష్టి పన్నుల సబ్‌కమిటీకి చెందిన సిఏ రామ కృష్ణ సం ఘు మాట్లాడుతూ బడ్జెట్‌లో 7 లక్షల వర కు ఆదాయపు పన్ను మినహాయింపుల ద్వా రా వేతన తరగతికి అవకాశం కల్పించాలన్నారు.

# పులికాట్ పర్యావరణ వాతావరణం కాపాడటమే లక్ష్యం

## మూడు రాష్ట్రాల ముఖ్య ప్రతినిధులతో మూడు రోజుల వర్క్‌షాప్‌లు - చెన్నై కేంద్రంగా నేడు కీలక సమావేశం



పులికాట్ సమీపంలో పంట పొలాలు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

**తడ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సుమారు 600 చదరపు కిలోమీటర్ల దూరం విస్తరించిన పులికాట్ సరస్సు తీరం పర్యావరణ పరిరక్షణతో పాటు ఇక్కడ వాతావరణ మార్పు చేర్పులపై అధ్యయనం చేస్తూ మూడు రాష్ట్రాలకు చెందిన 39 మంది ప్రముఖులు ఒక సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం చెన్నై కేంద్రంగా కీలకమైన సమావేశం జరగనుంది. మూడురోజుల ఈ కార్యక్రమాలలో తొలిరోజు ఏపీలోని తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో ఈ బృందం పర్యటించింది. పులికాట్ సరస్సు తీరప్రాంతం బాగోగుల గురించి నేరుగా గ్రామీణులతో బృందం సభ్యులు మమేకం అయ్యారు. కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాల నుంచి కూడా అధికారిక సభ్యులు ఈ బృందంలో ఉన్నారు. నేషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎన్.వాసుదేవన్‌తో పాటు వివిధ రంగాల, ముఖ్యంగా వాతావరణ, పర్యావరణ శాఖలకు సంబంధించిన అధికారులు ఇందులో పాల్గొంటున్నారు. పులికాట్ సరస్సు తీరంలో ప్లాస్టిక్ వాడకాలు, సమీపంలోని పంట పొలాలకు వాడుతున్న క్రిమి సంహారక మందులు వంటి వాటిపై కూడా వీరు అధ్యయనం చేశారు. గ్రామీణ ప్రాంతాల, ముఖ్యంగా పులికాట్ దీవులలో ఉన్న సమస్యలు తెలుసుకోవడమే కాకుండా సరస్సు తీరాన్ని ఏ విధంగా పరిరక్షించుకోవాలన్న దానిపై కేంద్రం దృష్టి పెట్టింది. తమిళనాడు ప్రాంతంలో బుధవారం పర్యటించిన ఈ బృందం గురువారం కీలకమైన వర్క్‌షాప్‌లో ప్రభుత్వానికి సమగ్రమైన నివేదిక ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకోనుంది. ఇదిలావుంటే ఇంత కీలకమైన పర్యటనకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులను సైతం ఈ బృందం దూరంగా పెట్టడం ఒక విశేషం. కేవలం వన్యమృగ సంరక్షణ అధికారుల సహకారంతో మాత్రమే ఈ బృందం పర్యటించింది. కొన్నిచోట్ల మత్స్యశాఖ సిబ్బంది హాజరైనా మిగతా శాఖల అధికారులకు తెలియపరచలేదు. మీడియా వారికి కూడా ఈ బృందం పర్యటన గురించి పూర్తి వివరాలు అందించలేదు. పర్యావరణ, వాతావరణ పరిస్థితులు పరిశీలించి ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా పులికాట్ వంటి బ్రేకిష్ వాటర్ (మిశ్రమ సరస్సు) ఉన్న సరస్సును కాపాడుకోవాలని, అంతరించిపోతున్న మాంగ్రు ఫారెస్ట్‌లను రక్షించుకోవాలని, సరస్సులో ఎక్కువ నీళ్లు ఉండేలా ముఖద్వారాలు తెరవాలని, పులికాట్‌లో అక్రమంగా తవ్వుతున్న వానపాముల అక్రమ రవాణాను నిరోధించాలని, మత్స్యసంపద అభివృద్ధి చెందడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, జాలర్లు కోరుతున్నారు.



# రేపు డయల్ యువర్ టిటిడి ఇఓ

**తిరుమల,ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు ఈనెల 3వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# బాలిక కడుపులో కిలోన్నర వెంట్రుకలు శస్త్రచికిత్స చేసి బయటకు తీసిన వైద్యులు

**విజయవాడ.ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** పిల్లల్లో రక్తహీనత ఉన్నట్లయితే అది అనేక విపరిణామాలకు దారి తీస్తుంది.రక్తహీనత ఉన్న ఓ బాలిక కడుపులోంచి కిలోన్నర వరకు బరువున్న తలవెంట్రుకలను వైద్యులు శస్త్ర చికిత్స చేసి బయటకు తీసారు.కృష్ణా జిల్లా గుడివాడ ప్రాంతానికి చెందిన ఒక బాలిక శరీరకంగా బలహీనంగా ఉంటుంది.తగిన ఆహారం తీసుకోక పోగా తరచు వాంతులు చేసుకుంటుంది.దాంతో ఆమె తల్లిదండ్రులు గుడివాడలోని ఒక నర్సింగ్ హోమ్‌కు తీసుకుని వెళ్ళారు.వైద్యులు ఆమెను పరీక్షించి ఎనిమిక్‌గా గుర్తించారు.ఈ సందర్భంలో ఆమె అలవాట్లను తెలుసుకున్నారు.వైద్యులు అతిచాక్యంగా ఆమె తరచు జుట్టు తింటుందనే విషయం తెలుసుకున్నారు.ఎండో స్కోప్ చేయించగా.ఆమె ఉదరంలోప కణితి మాదిరిగా వెంట్రుకలను గుర్తించారు.శస్త్ర చికిత్స చేసి. ఆ వెంట్రుకలను తొలిగించారు.

# నూతన యేడాదిలో వడ్డీకాసుల వెంకన్నకు తగ్గని హుండీ ఆదాయం - జనవరినెలలో రూ.123కోట్లు రాబడి

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం 3,200కోట్లరూపాయలు పైగానే చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది కరోనా వైరస్ తగ్గుముఖం తరువాత వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 130-140కోట్లరూపాయలవరకు చేకూరింది. గత ఏడాది ఆరునెలల కాలంలో సుమారు 1200కోట్లు వరకు లభించింది. తాజాగా 2023 నూతన ఏడాదిలో జనవరి నెలకు సంబంధించి నెలవారీ హుండీ ఆదాయం 123కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. గతనెలలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల్లో తొలిరోజు 6కోట్ల రూపాయలు చేకూరాయి. ఆ తరువాత రోజుకు సరాసరి 2.50కోట్ల రూపాయల నుండి 4.30కోట్ల రూపాయల మధ్య కానుకలు చేరాయి. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ మొక్కులుతీర్చుకునేందుకు తిరుమలకు భారీగా తరలివస్తుండటం, కానుకల రూపంలో హుండీకి నగదు,నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బడ్జెట్‌లో కూడా అధికంగా హుండీ ఆదాయంపైనే ఆధారపడి రూపొందిస్తారు.

ఏటా 3వేల కోట్లరూపాయల పైగానే అంచనా వేసే వార్షికబడ్జెట్ లో 1200-1300కోట్లరూపాయలు హుండీ ఆదాయం రాబడిగా నమోదవుతుంది. అందుకు భిన్నంగా 2023-24 ఏడాది వార్షిక బడ్జెట్ అంచనాలకు మించి భక్తుల మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే దాదాపు 1500కోట్ల రూపాయలు ఆదాయం దాటే సూచనలు కనిపిస్తున్నాయి.

# తెలుగుదేశంలోకి వెళ్లేందుకు నిర్ణయించుకునే ఈ ఆరోపణలు

## వైఎస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టీడీపీలోకి వెళ్ళాలని నిర్ణయించుకున్న తరువాత ఆ పార్టీ నేత మార్గదర్శనంలో ఇష్టం వచ్చినట్లు కట్టుకథలు అల్లి మాట్లాడుతున్నారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్ పార్టీ నుంచి రెండు పర్యాయాలు గెలిచిన తనను పార్టీ అవమాన పరిచిందని,ఫోన్ ట్యాపింగ్ చేయడంతో పాటుగా నిఘా పెట్టిందని అధికార పార్టీ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.తనను నమ్మని చోట తానెందుకు ఉండాలని,వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరపున పోటీ చేస్తానని ఆయన వెల్లడించారు.శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యలపై సజ్జల స్పందించారు. కోటంరెడ్డి తన మనోభావాన్ని చెప్పిన తరువాత పార్టీ ఇంకా చర్యలు ఏమీ తీసుకుంటుందన్నారు.ఆయనే తన ఉద్దేశాలు చెప్పిన తరువాత ఏం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజలను నమ్ముకుని పరిపాలన చేస్తున్నారన్నారు.ఫోన్ ట్యాపింగ్‌లను నమ్ముకుని కాదన్నారు.ఆ లక్షణం ఎవ్వరి కుందో ప్రజలకు తెలుసునన్నారు.ట్యాపింగ్ అవసరం తమకు లేదన్నారు.ఎవరైనా, ఎవరికైనా ఫిర్యాదు చేసుకోవచ్చునన్నారు.మంత్రి పదవి రాలేదని అసంతృప్తిక్త ఉండటం వేరన్నారు. బహిరంగంగా ఇటువంటి ఆరోపణలు చేయడం వేరన్నారు.నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఇంకా ఎవరిని నియమించలేదన్నారు. కొంత మందిని ఎలా లాక్కోవాలో టీడీపీ అధినేత చంద్రబాబుకు బాగా తెలుసునన్నారు.

# సీఎం జగన్‌ను కలుసుకున్న ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకరు నిక్ పుజిసిక్

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** స్పూర్తిదాయకమైన వ్యక్తుల గురించి చిన్నతనం నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలని ఏపీ సీఎం జగన్ అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకరు నిక్ పుజిసిక్ బుధవారం సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.నిక్ పుజిసిక్ తన కార్యాలయానికి రావడం పట్ల ముఖ్యమంత్రి జగన్ పట్టరాని సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఆయనను ఆలింగనం చేసుకున్నారు.తాను స్పోర్టివ్‌గా. రోల్‌మోడల్స్‌గా తీసుకునే వ్యక్తిని కలుసుకోవడం ఆనందంగా ఉందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ఆయనను సముచితరీతిని గౌరవించి.సత్కరించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ నైరాశ్యం,నిస్పృహ అత్యంత భయంకరమైన శత్రువులన్నారు.అటువంటి వాటిని అధిగమించి ముందుకు సాగాలన్నారు.నిక్ పుజిసిక్‌ని గురించి విన్నప్పుడు తాను ఎంతో చేతన పొందుతానన్నారు.ఈ సందర్భంగా నిక్ పుజిసిక్ మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్‌ను కలుసుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు.ఇంత సామాన్యంగా,అత్యంత దృడ విశ్వాసంతో వ్యవహరించే నేతను ఎక్కడా చూడలేదన్నారు.తాను ప్రపంచంలో ఏడేనిమిది దేశాల్లో పర్యటించానని,ఇలా విద్యా వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటుగా పేదలకు చదువును దగ్గర చేయాలనే ఆలోచన,తపన ఉన్న నేతను ఎక్కడా గమనించలేదన్నారు. తన పట్ల,తన జీవితం పట్ల అవగాహనతో సూర్తిదాయక వ్యక్తిగా పరిగణించడం గర్వంగా ఉందన్నారు.తన .జీవిత కథను పదవ తరగతి పాఠ్యంశంగా పెట్టినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# విజయవాడలో ఆరంభమైన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ విద్యార్థుల క్రీడా సంబరాలు

**విజయవాడ,ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో 25వ రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలు ఆరంభమయ్యాయి.రాష్ట్రం నలుమూల నుంచి పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారు. రాష్ట్ర ఐటి,నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఈ పోటీల క్రీడా జ్యోతిని,రాష్ట్ర సాంకేతిక విద్యా కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి వెలిగించారు.అనంతరం పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మీట్ వలన విద్యార్థుల్లో శారీరక,మానసిక నిపుణత ఏర్పడుతుందన్నారు. ముఖ్య మంత్రి జగన్ సాంకేతిక విద్యార్థుల్లో క్రీడా నిపుణత పెరగాలని ఆకాంక్షిస్తారన్నారు. ఆయన దిశలో వారికి ప్రాధాన్యతను కల్పించారన్నారు.విద్య పూర్తయిన తరువాత ఉపాధి అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకున్నా రన్నారు. మొత్తం 19 అంశాలకు సంబంధించి 1500 మంది విద్యార్థులు పాల్గొంటున్న



రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ విద్యార్థుల క్రీడా సంబరాలు ప్రారంభ దృశ్యం

ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయి.ఈ క్రీడా పోటీల సందర్భంగా అదుభ్తమైన రీతిలో క్రీడాకథనం జరిగింది.విద్యార్థినీలు సంప్రదాయక దుస్తుల్లో జాతీయ పతాకాన్ని చేతపట్టి ముందంజన నడిచారు.ఈ పోటీల ప్రారంభ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి, సాంకేతిక విద్యా జెడీ పద్మారావు,సాంకేతిక విద్యాబోర్డు కార్యదర్శి విజయ భాస్కర్,సంయుక్త కార్యదర్శి జానకిరామయ్య. ఆర్‌జెడీలు జెఎన్‌ఎన్‌మూర్తి,నిర్మల్‌కుమార్ ప్రియ, ఉపసంచాలకులు కల్యాణ్,బోధన.ఉపాధి అధికారి రామకృష్ణ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ ధరలతో విజయవాడలో దేశవ్యాప్త చేనేత వస్త్రాలు

**విజయవాడ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో చేనేత వస్త్రాల విశిష్టతను వివరించేందుకు ఏర్పాటు చేసిన హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్స్ ఎక్స్‌పో ఈ నెల 7న ముగుస్తుంది. విజయవాడ సిద్దార్ద హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రాంగణంలో కేంద్ర వస్త్ర మంత్రిత్వశాఖ చేనేతను అభివృద్ధి చేసేందుకు గత నెలలో ఈ ఎక్స్‌పోను ఏర్పాటు చేసారు.దేశవాళీ వస్త్ర నిపుణతను నిదర్శనంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో ఇప్పటికి రూ.4కోట్లు విలువైన వస్త్రాలు అమ్మకమయ్యాయి.చేనేతలో ఎన్నయితే రకాలు ఉన్నాయో అన్ని రకాల చీరులు,ఇతర మహిళల దుస్తులు,పురుషుల

కోసం ఈ ప్రదర్శనలో ఉన్నాయి. ప్రస్తుత మార్కెట్‌లో చేనేత ఎజెన్సీలు, నేత కార్మికులు వినూత్న డిజైన్లుతో తమ విభిన్న ఉత్పత్తులను నేరుగా విక్రయించడానికి ఒక వేదికను అందించడానికి ఈ ఎక్స్‌పో ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు అక్కడి కంద్ర వస్త్ర మంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు.

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవసరం.

-రోష్ షోకాల్డ్

# 'అమృత్‌కాల్' బడ్జెట్..

అన్నివర్గాలకు సమతూకం పాటించే కేంద్ర బడ్జెట్‌లో ఈసారి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వేతన జీవులతోపాటు సామాన్య మధ్యతరగతి వర్గాలకుసైతం ప్రాధాన్యం పెంచారు. వేతన జీవులకు ఆదాయపు పన్నుపరిమితిని 7 లక్షలకు పెంచడంతో ఉద్యోగవర్గాల్లో ఉత్సాహం ఉరక లేస్తోంది. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌వేళ అమృత్‌కాల్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు న్యాయం చేసేందుకే కట్టుబడి ఉన్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. సమ్మిళిత ఆర్థికవృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను పొందుపరిచిన కేంద్రం పనిలోపనిగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో ఓటుబ్యాంకుపరంగా కూడా కొంత ఎక్కువ వాటా సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. పన్నుశ్లాబులు కూడా కుదించారు. గతంలో ఐదు లక్షలవరకూ ఆదాయంపై ఇచ్చిన రిబేట్‌ను ఈసారి ఏడు లక్షలకు పెంచారు. అంటే ఏడు లక్షలవరకూ పన్నులు చెల్లించాల్సిన అవసరంలేదు. పాతపన్నువిధానంలో కూడా ఎలాంటి మార్పులుచేయలేదు. కొత్త ఆదాయపన్ను విధానంలో శ్లాబుల సంఖ్యతగ్గింది. గతంలో ఆరుశ్లాబులు ఉంటే వాటిని ఈ కొత్తబడ్జెట్‌లో ఐదు శ్లాబులుగా మార్చారు. ఈసారి మూడులక్షలవరకూ పన్నురహితం, ఆరు లక్షల వరకూ ఐదుశాతం, తొమ్మిదిలక్షలవరకూ పదిశాతం పన్నులు చెల్లించాలి. ఇక 12 లక్షలవరకూ 15శాతం, 15 లక్షలు ఆపై ఉంటే 20శాతం పన్నులు చెల్లించాలి. కొత్త విధానంలో అత్యధికంగా పన్నుశ్లాబు 30శాతంగాఉంది. గతంలో ఉన్నవిధానాన్నే అమలుచేసిన కేంద్రం తాజాగా పన్నుశ్లాబుల్లో మాత్రం కుదింపు నిచ్చింది. అలాగే కొత్త శ్లాబుల్లో కార్పొరేట్ సంపన్నులకు ఆదాయపు పన్నుపై సర్‌ఛార్జిరేటును 37శాతం నుంచి 25శాతానికి తగ్గించారు. ఇక పాతపన్నుల విధానంలో ప్రామాణిక తగ్గింపులు 50వేలనుంచి ఇపుడు 52,500కు పెంచడం గమనార్హం. కేంద్ర ఆర్థిక మంత్రిప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అటు మూలధన వ్యయం పెంచి ప్రభుత్వ ప్రాజెక్టుల్లో వ్యయాన్ని పెంచడం ద్వారామౌలికవనరులను వృద్ధిచేసే లక్ష్యంతోకేటాయింపులు జరిపారు. ఆర్థికలోటు 2025:26 నాటికి 4.5శాతానికి పరిమితంచేసే లక్ష్యంతో బడ్జెట్‌ను రూపొందించారు. దీనివల్ల భారత్ ఆదాయ వ్యయాల్లో సమతూకం కనిపించడంతోపాటు విదేశీ పెట్టుబడులు కూడా వెల్లువలా వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్థికలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.4 శాతంగా ఉంది. రానున్న సంవత్సరానికి 5.9శాతంగా నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు. మొత్తం బడ్జెట్ సైజులో వ్యయానికి 45 లక్షలకోట్లుగా కేటాయింపులు చేసారు. సవరించిన అంచనాల్లో 41 లక్షలకోట్లను మరి కాస్తపెంచి మౌలికవనరుల రంగంపై ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక రాబడులపరంగాచూస్తే రుణాలు కాకుండా మొత్తం 45లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా. రుణాలు, మొత్తం వ్యయం కలుపుకుంటే సమతూకం పాటించినట్లుంది. ఇక నికర పన్ను రాబడులు ఈ సంవత్సరంలో 23.3 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనావేసారు. అయితే బడ్జెట్ అంచనాల్లో 24.3 లక్షలకోట్లుగా ఉంటాయని కూడా ధీమా వ్యక్తంచేయడాన్ని చూస్తే ఆర్థిక సమతుల్యతను పాటించడంతోపాటు పన్ను ఎగవేతలను అరికట్టడం వంటివాటివల్ల మధ్యతరగతి నుంచి కార్పొరేట్ వర్గాలకు సైతం ఎంతో ఊరటనిచ్చినట్లు తెలుస్తోంది. ఇక మూలధన వ్యయం ఈసారి పదిలక్షల కోట్లకు పెంచారు. ప్రస్తుత బడ్జెట్‌లో 7.3 లక్షల కోట్లు చూపించిన కేంద్రం అంచనా వ్యయం 7.5 లక్షలకోట్లుగా ఉంటుందని వెల్లడించింది. వీటితోపాటే మూలధన అవసరాలకోసం 50 ఏళ్ల పాటు వడ్డీరహిత రుణాలు రాష్ట్రాలకు మంజూరు చేయడం వంటివి ఉన్నాయి. ఇపుడు ఈమొత్తం 30వేల కోట్లు పెంచారు. 2024ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు మూలధన అవసరాలకోసం 1.3 లక్షలకోట్లు కేటాయించారు. అలాగే రాష్ట్రాలు తమతమ బడ్జెట్‌లపరంగా ఆర్థికలోటును జిడిపిలో 3.5శాతానికి మాత్రమే అనుమతిస్తున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. ఈ మొత్తం 0.5శాతం విద్యుత్‌రంగ సంస్కరణలకు సడలింపులు ఇచ్చారు. సుదీర్ఘ రైతు ఉద్యమంతో పాఠాలు నేర్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం రైతులకోసం 20 లక్షలకోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించింది. యేటా ఇస్తున్న కిసాన్ సమ్మాన్ నిధిని మరో రెండువేలు పెంచుతారని కూడా అంచనాలు వేసినా ఇదమిత్థమైన ప్రకటన రాలేదు. ఇక మహిళలకోసం కొత్త పథకాలు చూపించింది. వృద్ధులు అంటే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక వడ్డీతో కూడిన డిపాజిట్ పథకాలు అమలులోకి వస్తాయి. సీనియర్ సిటిజన్లకు గరిష్ట డిపాజిట్ పరిమితి 30 లక్షలుగా నిర్ణయించిన ఆర్థికమంత్రి మహిళా సమ్మాన్ కొత్త పథకానికి రెండులక్షల వరకూ డిపాజిట్ చేస్తే రెండేళ్ల కాలానికి 7.5శాతం స్థిరమైన వడ్డీ కల్పిస్తామని ఆశలు రేకెత్తించారు. ఇక నెలవారీ ఆదాయ పరిమితిని కేంద్రం సవరించింది. 4.5లోల నుంచి 9లక్షలకు పెంచారు. జాయింట్ ఖాతాలున్నవారికి ప్రస్తుతం ఉన్న తొమ్మిది లక్షలనుంచి 15 లక్షలకు పెంచారు. ఈ పథకంపై ఇపుడు 7.10 శాతం వడ్డీ ఇస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం రాబడులవైపు మరింతగా కన్నేసినట్లు తెలుస్తోంది. అటు వ్యవసాయ రంగంతోపాటు సామాజికా భివృద్ధిని కూడా సమతూకం చూపించిన నిర్మలా సీతా రామన్ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు స్పష్టం అవుతోంది. అయితే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, మూలధన లబ్ధిపై సుంకాలు వంటివాటిని సడలింపులు తీసుకురావడం వల్ల విదేశీ పెట్టుబడులు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవుడు తాను ఆర్జించుకున్న సంపద, విజ్ఞానం, సదుపాయాలకన్నా ఎక్కువ విలువైనవాడు. ఈ అంశాన్ని విస్మరించినప్పుడు చెడ్డరోజులు వస్తాయి.



ఎక్కిరాల కృష్ణమాచార్య

ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### ఆర్థికమాంద్య ప్రభావం

ఆర్థికమాంద్యం ముప్పు కారణంగా ఇంతకాలం ఐటి ఉద్యోగార్థులకుఎంతోఆకర్షణీయ గమ్యాలుగా ఉండినఅమెరికన్ కంపెనీలు పెద్దఎత్తున సిబ్బందిని తొలగిస్తూ వీధులపాలు చేస్తున్న దృశ్యం తీవ్ర ఆందోళనకరమైంది. ఇలా తొలగిస్తున్న వారిలో భారతీయ నిపుణులే ఎక్కువగాఉన్నారన్న సమాచారం. అందులో తెలుగువారు కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నట్టు వస్తున్న వార్తలు మరింత బాధాకరమైనవి. నిబంధనల దృష్ట్యా అమెరికన్ కంపెనీలు ఉద్యోగం నుంచి తొలగించిన వెంటనే వారు అమెరికాలో నివాసార్హత కూడా కోల్పోతారు. ఉద్యోగం కోల్పోయిన తర్వాత కేవలం రెండు నెలలు మాత్రమే అక్కడ ఉండే అవకాశం లభిస్తుంది. ఈలోగా అక్కడ మరొక ఉద్యోగం దొరకకపోతే అన్ని ఆస్తిపాస్తులు వదులుకొని స్వదేశానికి రావల్సిందే.ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు కోల్పోయిన భారతీయులు ఇరవైవేల దాకా ఉన్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరగవచ్చని తెలుస్తోంది. ప్రపంచంలో పలు దేశాల్లో ఉద్యోగాలు పోగొట్టుకున్న టెకీలను దేశం కూడా వదిలిపొమ్మని కంపెనీలుఉత్తర్వులు ఇస్తున్నాయనితెలుస్తోంది.ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబారకార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేదల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్ పేదల బడ్జెట్‌గా ఉండాలి.ముఖ్యంగా రైతు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతఇవ్వాలి.అలాగే విద్య,ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేయాలి. బడ్జెట్ లక్షల కోట్ల రూపాయలతో రూపొందించినా కేటాయించిన నిధులను ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి.అలాగే ప్రజలకు ఉపయోగపడే బిల్లులు ఆమోదించాలి. పేదలకు నిరాశ్రయులకు వసతి కల్పించాలి. బడ్జెట్‌తో దేశం అభివృద్ధికి దోహదపడాలి.

-డి.చాంద్‌బాషు, కర్నూలు

### పదోన్నతులలో పండితులకు అన్యాయం

ఇటీవల విడుదల చేసినబదిలీలు, పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులకు తీవ్ర అన్యాయంజరుగుతోంది. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల్లో పండితులకు న్యాయం చేస్తామని హామీఇచ్చారు. కానీ ఇప్పటికే పదోన్నతుల్లో అవకాశం లేదు. ఇది తీవ్ర నిరాశను కలిగించింది. ఇకనైనా విద్యాశాఖ అధికారులు సత్వరమే భాషా పండితులకు న్యాయం చేయాలి. సమస్యను పరిష్కరించాలి.

-యాదవరం చంద్రకాంత్ గౌడ్, సిద్దిపేట

### టెట్,టిఆర్టీ నిర్వహించాలి

గురుకులాలు, డిఎస్సీలకు టిజిటి, పిజిటి రాయాలంటే టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) తప్పనిసరి. దానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం గత జూన్‌లో టెట్ నిర్వహించింది. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2016లో మొదటిసారి నిర్వహించిన మళ్లీ ఆరేళ్లకు 2022లో ఈపరీక్ష జరిపింది. అయితే అందులో చాలామంది అర్హతసాధించలేకపోయారు. డిఎడ్, బిఎడ్ అభ్యర్థులు, విద్యార్థులు లక్షలమంది మళ్లీపరీక్ష కోసం ఎదురుచూస్తున్నారు.వీరిని దృష్టిలో ఉంచుకొని సర్కార్, విద్యాశాఖ సానుకూల నిర్ణయంతో టెట్ మరోసారి నిర్వహించాలి. రాష్ట్రంలో ఎస్జీటీలకు పేపర్-1,స్కూల్‌అసిస్టెంట్లకు పేపర్-2 నిర్వహించడంలో తెలుగు,హిందీ, ఉర్దూభాషా పండితులు నష్టపోతున్నారు. భాషా పండితులకు ఏపిలో నిర్వహిస్తున్న పేపర్-3 మాదిరిగానే తెలంగాణలోనూ జరపాలి. పేపర్-2లో పండితులకు సంబంధం లేని సబ్జెక్టుల నుంచి ఇచ్చే 60 మార్కులు తొలగించాలి. ఎక్కువ మంది అభ్యర్థులు అర్హత సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, హైదరాబాద్

### ఇళ్ల పథకంలో లోపాలు

పేదలందరికీ ఇళ్ల పథకం కింద వివిధ ప్రభుత్వ కాలనీలలో చేపడుతున్న ఇళ్లనిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలను కాంట్రాక్టర్లు గాలికొదిలేస్తున్నారు. కనీసం నేలను ఎత్తు చేయకుండా నిర్మాణాలు చేపట్టడం వలన వరద ప్రవాహాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇటీవలి కురిసిన వర్షాలకు కొన్నికాలనీలలో ఇళ్లగోడలు కూలిపోవడం చూస్తుంటే నాణ్యత ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది. కొన్ని కట్టడాలలో పునాది గోడ కింద ఇసుక చువ్వలు కనిపించడం, శ్లాబులలో పగుళ్ల వంటి లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్,నల్గొండ

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలకపక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవితు.చ తప్పకుండాపనిచేస్తున్నాయి. అయితే అధికారపార్టీనితిడుతూ కూర్చోవడంవల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చుల కనభావం కలుగుతుంది.వారిని అస్యహించుకుంటారు. అయితే వారు ఏవీపట్టించుకోరు.అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్లుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను, దేశంలోను ఉన్న ప్రతిపక్షాల లక్ష్యం ఒక్కటే.

-ఎం.శ్రీనివాస్,హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇంధనాల పొదుపు దేశ ప్రగతికి మలుపు

**ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా రాష్ట్రాల్లో ఈ వాహనాల కొనుగోలు అధిక మైంది. ఫలితంగా పర్యావరణరహిత కాలుష్యరహిత రవాణా వ్యవస్థ పురోగమిస్తుండడం శుభపరిణామం. ఈ వాహనాల తయారీ కంపెనీలు కూడా 2032 నాటికి దేశంలో 60 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా 2042 నాటికి 100 శాతం భారత రోడ్లపై ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా పరిశోధనలు చేస్తుండడం అభినందనీయం. అప్పుడే ప్రస్తుతం మనదేశం మొత్తం దిగుమ తుల్లో 20 శాతం ఉన్న ఆయిల్, గ్యాస్ దిగుమతులు గణనీయం గా పడిపోయి పెద్ద మొత్తంలో విదేశీ మారకద్రవ్యం ఆదా అవు తుంది. అలాగే కాలుష్యరహిత వాతావరణాన్ని మన భావి తరాలకి అందించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చగలం.**



కనుకుల యాదగిరి రెడ్డి

మనదేశంలో ప్రతియేటా జనవరిలో రెండు వారాలపాటు 'ఆయిల్, గ్యాస్ పొదుపు పక్షోత్సవాలు' కేంద్ర చమురు, సహజవాయువు, మంత్రిత్వశాఖ ఆధీనంలోని 'పిసిఆర్‌ఎ' సంస్థ నిర్వహిస్తుంది. ఈ 15 రోజులు విస్తృతంగా దేశవ్యాప్తంగా అనేక అవగాహన సదస్సులు, ప్రచారం చేస్తూ పాఠశాలలు, కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్‌పోటీలను నిర్వహించి బహుమతులు అందించింది. అలాగే ఇంధన పొదుపు చర్యలు చేపట్టిన ఫ్యాక్టరీలకి, కంపెనీలకు ఆర్.టి.సి లాంటి సంస్థలకు అవార్డులు రివార్డులు అందించి ప్రోత్సహిస్తుంది. అలాగే ఆయిల్, గ్యాస్ వినియోగంలో వచ్చిన నూతన సాంకేతిక విధాలను తెలియపరిచి వాటి పొదుపు, సమర్థవంత వినియోగానికై సలహాలు, సూచనలు చేసింది. మనదేశంలో ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు బహుతక్కువగా లభిస్తున్నాయి. అందుకే మనం విదేశాల నుండి దిగుమతి చేసుకోవడం ప్రతియేటా పెరుగుతూ వస్తుంది. 1984లో ప్రతిరోజు 278.073 మిలియన్ బ్యారెల్స్ ఆయిల్‌దిగుమతి చేసుకుంటే అదే2018లో 4543.634 మిలియన్ బ్యారెల్స్‌కి దిగుమతి పెరిగింది. దేశ జనాభా పెరగడం, వాహనాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అవడంతో దేశంలో ఈ ఆయిల్, గ్యాస్ వినియోగం అధికమైంది. మరి ఇవి మన అవసరాలకు తగినట్లు మనదేశంలో లభించని కారణంగా విదేశాలపై ఆధారపడక తప్పడం లేదు. ప్రస్తుతం ఆయిల్ (ముడిచమురు) దిగుమతి 84.5శాతం, గ్యాస్ దిగుమతి 43శాతం మేర పెరగడం మన ఇంధన సంక్షోభాన్ని అర్థం చేసుకొని మెసులుకోవాల్సిన అవశ్యకత ఏర్పడింది. కేంద్రప్రభుత్వ ఆధీనంలోని పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలసిస్ సెల్)' (పిపిఎసి) గణాంకాల ప్రకారం చూస్తే 2021-22 ఆర్థిక సంవత్సరంలో 212.2 మిలియన్ టన్నుల ముడిచమురు (క్రూడ్ ఆయిల్)ని విదేశాల నుండి దిగుమతి చేసుకునందున 119 బిలియన్ అమెరికన్ డాలర్లను ఆయా దేశాలకు చెల్లించాల్సి వచ్చింది. అంటే తొమ్మిది లక్షల రూపాయల అమూల్యమైన విదేశీ మారక (ద్రవ్యాన్ని ఫారెక్స్)ని మనదేశం కోల్పోయింది. 2006-07 ఆర్థిక సంవత్సరంలో 27 దేశాల నుండి దిగుమతి చేసుకుంటే నేడు 42 దేశాల నుండి వ్యూహాత్మకంగా తక్కువ ధరకి సరఫరాచేసే దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నా కూడా అమెరికన్ డాలర్ మారకపు రేటు పెరుగుతుండటం మూలంగా పెను ఆర్థికభారం మనపై పడుతుంది.2020-21లో 33 బిలియన్ క్యూబిక్ మీటర్ల లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్‌ని దిగుమతి చేసుకున్నందుకు 7.9 బిలియన్ అమెరికన్ డాలర్లు చెల్లిస్తే అదే 2021-22లో కొద్దితక్కువగానే అంటే 32 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ని దిగుమతి చేసుకున్నా 11.9 బిలియన్ల అమెరికన్



డాలర్లు మనం వెచ్చించాల్సివచ్చింది. అలాగే 2021 సెప్టెంబర్ మాసం మొత్తం 17.5మిలియన్ టన్నుల ముడి చమురు దిగుమతి చేసుకున్నందున ఆనాడు కేవలం 9.3 అమెరికన్ బిలియన్ డాలర్లు వెచ్చిస్తే అదే 2022 సెప్టెంబర్ మాసంలో అంతే పరిమాణంలో 17.6 మిలియన్ టన్నులకు 12.8 అమెరికన్ బిలియన్ డాలర్లు చెల్లించాల్సి వచ్చింది. అంటే 28 శాతం ధరల భారం మనపై పడింది. తద్వారా ప్రజలపై కూడా పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం అధికమైంది. వీటి ధరలు పెరిగాయంటే ప్రతి వస్తువు, ఆహార పదార్థాల తయారీపై కూడా ప్రభావం పడి ఆయా రంగాలలో అంటే బస్సుఛార్జీలు, ఆటో ధరలు ట్రాక్టర్, రవాణా వాహనాల, కిరాయిలు పెరుగుతున్నాయి. సామాన్యుడి ఆహార పదార్థాలపైన ధరలు పెరిగి బతుకు భారం అవుతుంది. తక్కువ ధరకు కాలుష్యరహిత ఇథనాల్‌ని పెట్రోల్‌లో10 శాతం నుండి 20 శాతానికి కలపడం,అలాగే ఎలక్ట్రికల్ బ్యాటరీ ఆధార వాహనాలకు ప్రోత్సహకాలు అందించడం, దేశంలో ప్రస్తుతం 54 శాతం మాత్రమే ఎలక్ట్రిఫికేషన్ ఉన్న రైలు మార్గాలని 100శాతానికి పెంచడం, నగరాలలో మెట్రోరైల్ మార్గాలని పొడిగించడం,అలాగే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులతో సతమతం కావడానికి కారణమైన ప్రార్థనా మందిరాలని మతపెద్దలని ఒప్పించి దేశ ఇంధన భద్రతకి సహకరించాలని, కాలుష్యాన్ని నివారించాలని మెప్పించి సులభతరంగా రోడ్డు మార్గాలు విస్తరించేలా చేయడంతో పెట్రోల్, డీజిల్ పొదుపు అధికమవుతుంది. లేకుంటే ఇంధన సంక్షోభం మరింత పెరుగుతుంది. 2022 నాటికి ప్రపంచంలోనే ఆయిల్ అధిక వినియోగంలో అమెరికా, చైనా తరువాత భారత్ మూడో స్థానంలో కొనసాగుతుంది. 2022-23లో భారత్ ప్రతి రోజు ఐదు మిలియన్ బ్యారెల్స్ ఆయిల్ వినియోగం అవుతుంది. ఒక బ్యారెల్ (159 లీటర్లు) ఇది 2032-33 నాటికి మరో పది సంవత్సరాలలో ఏడు మిలియన్ బ్యారెల్స్‌కి చేరే అవకాశం ఉంది. అంటే మనదేశ ఆయిల్ దిగుమతి 84.5శాతం నుండి 90 శాతానికి పెరుగుతోంది అన్న సూచన ఆందోళన కలిగిస్తున్న అంశం. అందుకే నీతి ఆయోగ్ సూచన మేరకు పెట్రోల్‌లో పది శాతం ఇథనాల్‌ని కల్పడం 2025నుండి దీనిని 20 శాతానికి పెంచారు. తద్వారా మనదేశానికి ప్రతియేటా నాలుగు అమెరికన్ బిలియన్ డాలర్లు (32 వేల కోట్ల రూపాయలు) ఆదా అవుతాయి. అలాగే ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న ఇథనాల్ 750 కోట్ల లీటర్ల నుండి 1500కోట్ల లీటర్లకి పెరుగుతుండడం రైతులకు ధైర్యాన్ని ఇస్తుంది. చెరకు, తీపిజొన్న, మొక్కజొన్న నుండి ఈ ఇథనాల్ ఉత్పత్తి చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు పూర్తి ప్రత్యామ్నాయంగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా రాష్ట్రాల్లో ఈ వాహనాల కొనుగోలు అధికమైంది. ఫలితంగా పర్యావరణరహిత కాలుష్యరహిత రవాణా వ్యవస్థ పురోగమిస్తుండడం శుభపరిణామం. ఈ వాహనాల తయారీ కంపెనీలు కూడా 2032 నాటికి దేశంలో 60 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా 2042 నాటికి 100 శాతం భారత రోడ్లపై ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా పరిశోధనలు చేస్తుండడం అభినందనీయం. అప్పుడే ప్రస్తుతం మనదేశం మొత్తం దిగుమతుల్లో 20 శాతం ఉన్న ఆయిల్, గ్యాస్ దిగుమతులు గణనీయంగా పడిపోయి పెద్ద మొత్తంలో విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది. అలాగే కాలుష్యరహిత వాతావరణాన్ని మన భావి తరాలకి అందించి జీవన ప్రమాణాలను మెరుగుపర్చగలం. ●

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

మిద్దె సురేష్

తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు- మనబడి, మన బస్తీ- మన బడి కార్యక్రమం విస్తృతంగా పల్లెపల్లెనా అదే విధంగా పట్టణ ప్రాంతాలలో మన బస్తీ-మన బడి కార్యక్రమం గల్లీగల్లీనా ప్రచారం చేస్తూ పాఠశాలల రూపురేఖలు మార్చడానికి మొదటివిడతలో మొత్తం 9,123 పాఠశాలలను రూ. 3,497,62 వేల కోట్లతో ఆధునీకరిస్తామని సంబంధిత మంత్రి తెలిపారు. ఇప్పటికే 1200 పై చిలుకు బడుల పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని సంబంధిత ప్రభుత్వ అధికారులు సూచించారు. తెలంగాణలో అక్షరాస్యతను పెంపొందించాలనే దృఢసంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుంది రాష్ట్రప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలలో 12 రకాల వసతులు కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించామని అధికార పార్టీ బిఆర్‌ఎస్ నాయకులు చెప్పుతున్నారు. గ్రామీణ గిరిజన వెనుకబడిన ప్రాంతాల్లో నిరక్షరాస్యత అధికంగా ఉందని పిల్లల చదువు ముందుకు సాగడం లేదని వారి చదువుకు కనీస వసతులు లేవని భావించి వారి అక్షరాస్యత పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం గురుకులాలు, నవోదయలు వంటి విద్యాసంస్థల ద్వారా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తుంది.పిల్లలు విద్యకు ప్రధానంగా పేదరికం ద్వారానే దూరం అవుతున్నారని భావించి పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు తల్లిదండ్రులకు రైతుబంధు, కుటీర పరిశ్రమల వారికి, మహిళ సంఘాలకు వంటి మొదలైన అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ఈ నివేదికలో ప్రధానంగా పిల్లలపై పేదరికం తీవ్రప్రభావం చూపుతుందని వెల్లడించింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి అవగాహనకల్పిస్తూ బడుల సంఖ్యను పెంచింది. ఇదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో ముందుకు పోవాలని ఆశిస్తూ 6-10వయస్సు పిల్లలు ప్రతి ఒక్కరూపాఠశాలలకు పంపుతూ ఆఖరుకు జనాభా లెక్కలో లేనివారు(వలసదారులు, సంచార తెగలు)బడులలో చేరుస్తున్నారు. అంటే రాష్ట్రప్రభుత్వం విశేషమైన కృషిచేసింది.తల్లిదండ్రులు ఈ మధ్యకాలంలో ప్రైవేట్ విద్యాసంస్థల కన్నా ప్రభుత్వపాఠశాలలవైపే ఎక్కువ మొగ్గు




చూపుతున్నారని పలు నివేదికలు తెలిపాయి. రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం 27,78,000మంది 6-10 వయస్సువారుంటే 1-5తరగతుల్లో చేరే విద్యార్థుల సంఖ్య 31,10,153 మంది ఉన్నారు.కానీ 9-10తరగతులకు వచ్చేసరికి 10,92,039 మందే ఉంటున్నారు.టెన్త్‌కు వచ్చేసరికి డ్రాపౌట్స్ 12.29 శాతం ఉంటుంది.జయశంకర్ జిల్లాలో అత్యధిక డ్రాపౌట్స్ ఉంది. చదువు ఎక్కువగా మానేసేవారు మారుమూల గ్రామాల్లోనే ఉన్నారు. గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కృషిచేస్తుంది. గత ప్రభుత్వాలతోపోలిస్తే విద్యారంగం తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో ఊహించిన దానికంటే అధికంగా ఉందని విద్యానిపుణులు అంటున్నారు. మొత్తం మూడు దశలలో మూడు ఏళ్లలోరాష్ట్రంలోని 26,055 ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.సర్కారు పాఠశాలలో మౌలికవసతులు కల్పించాలని నిర్ణయించి వేగవంతంగా అమలు చేస్తుంది. ఈ పథకానికి ఎన్నారైల నుంచి కూడా మంచిస్పందన వస్తుంది. 25లక్షల నుంచి కోటివరకు ఇస్తే బడికి దాతపేరు పెడతామని, పది లక్షలు ఇస్తే తరగతికి దాతల పేర్లు పెడతామని ప్రకటించింది. మొదటి దశలో 35శాతం పాఠశాలలను గుర్తించి వాటిని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు సంబంధిత మంత్రి తెలియ చేశారు. జిల్లా స్థాయిలో మూడుసమావేశాలు నిర్వహించాలని జిల్లాల్లోమంత్రుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు,ఎంపిలు,ఎమ్మెల్సీలు, జెడ్పీచైర్మన్ అధ్యక్షతన జెడ్పిటిసి, ఎంపిపిలు, లైబ్రరీ ఛైర్మన్‌లు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని గతంలోనే మంత్రులు,కలెక్టర్‌లకు ఆదేశించింది. ప్రతి ఒక్క హైస్కూలులో గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ప్రభుత్వపాఠశాలలకు పూర్వ విద్యార్థులసహాయం కూడా తీసుకోవాలని భావించి అందరి సహకారంతో ప్రభుత్వ బడులను కార్పొరేట్‌దీటుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యనుఅందించాలనే లక్ష్యంతో ముందుకుపోతుంది. కేజి టు పిజి ఉచిత విద్యలో భాగంగా ఇప్పటికే అనేక కార్య క్రమాలు తీసుకుని దశలవారీగా ఈప్రక్రియ పూర్తి చేస్తూ వేయి గురుకులాలు ఏర్పాటు చేయగా సుమారు ఐదులక్షల మంది విద్యార్థులు చదువుతుండగా ఒక్కోవిద్యార్థిపై ఒకలక్ష 25వేలు ఖర్చు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యాప్రమాణాలు మెరుగుపడాలని దానికి అనుగుణంగా మార్పులు తీసుకువస్తుంది ప్రభుత్వం. ●

# ప్రజల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వాలదే!

దండంరాజు రాంచందర్ రావు

దేశ అభివృద్ధికి అత్యంత ముఖ్యమైన కొలమానం ఆరోగ్యం. భారత రాజ్యాంగం పౌరులకు ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ప్రసాదించింది. జీవించడం అంటే కేవలం బతకడం మాత్రమే కాదు.ఆరోగ్యంగా బతకడమని అర్థం. అయితే వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2002 జాతీయ ఆరోగ్య పథకాన్ని, 2017లో కొంత మార్పులు చేర్పులు చేసి మళ్లీ జాతీయ ఆరోగ్య విధానం 2017గా ప్రకటించారు. ఈ పథకాన్ని 2018లో ఆయుష్మాన్ భారత్ పథకంగా మార్చి ప్రకటించారు. ఈవిధంగా ఆరోగ్యపథకాలు మాత్రం అనేక రూపాంతరాలు చెంది చివరికి ఆరోగ్యబీమా పథకం కిందమారిపోయింది.కేవలం పథకాల పేరు మార్పులు ఇతర విధంగా రూపాంతరం చెందినవి కానీ దేశ ప్రజల ఆరోగ్యం నానాటికీ కృంగికృశించిపోతున్నది. ఆరోగ్య సూచికలు నానాటికీ దిగజారిపోతున్నాయి తప్ప మెరుగుపడలేదు. మెరుగుపడడానికి ఖచ్చితమైన ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కూడా కనపడడం లేదు. భారత్‌లో వైద్యరంగానికి కేటాయిస్తున్న బడ్జెట్ జిడిపిలో కేవలం 1.15 శాతం మాత్రమే. జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు బడ్జెట్ కేటాయింపు పెంచుతున్నామన్నారు. కానీ గడిచిన సంవత్సరాల్లో ఆరోగ్యబడ్జెట్ మొత్తం జిడిపిలో 1.1శాతానికి మించి కేటాయించలేదు. అంతర్జాతీయ సగటు కేటాయింపులు చూస్తే 4.9 శాతంగా ఉంది. మళ్లీ ఇప్పుడు జాతీయ విధానం 2017 ప్రకారం ప్రస్తుతం 1.15 శాతంగా ఉన్న ఆరోగ్య బడ్జెట్‌ను 2025 నాటికి 2.25 శాతానికి పెంచుతామని ప్రభుత్వం పేర్కొన్నది. సాధారణంగా బ్రాండెడ్ ఔషధాలను తయారు చేసే కంపెనీలే జనరిక్ మందులను కూడా ఉత్పత్తి చేసి మార్కెట్ చేస్తుంటాయి. కాబట్టి బ్రాండెడ్ మందుకి జనరిక్ మందుకి వాటి నాణ్యతా ప్రమాణాలలో, పని తీరులో ఎటువంటి తేడా ఉండదు. కానీ ధరలలో 300 శాతం నుంచి వెయ్యి శాతం వరకు భారీగా తేడా ఉంటుంది. జనరిక్ మందు ఖరీదు రూ.2 ఉంటే మందులు కంపెనీలు బ్రాండెడ్ మందు ధరలను రూ.40 నుండి రూ.50గా నిర్ణయిస్తారు. అంతేకాకుండా జనరిక్ మందులపై అత్యంత దుర్మార్గంగా దష్ప్రచారం చేస్తున్నారు. మందుల కంపెనీలు జనరిక్‌మందులను తొక్కేస్తూ బ్రాండెడ్ మందుల ద్వారా భారీ స్థాయిలో దోపిడీ చేస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనాను తట్టుకునేందుకు వాడుతున్న మందులు, మాస్కులను కూడా నకిలీవి తయారు చేసి ఇబ్బడిముబ్బడిగా అమ్మేస్తూ ప్రజలను అత్యంత దారుణంగా దోపిడీకి గురి చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం వైద్యుల నిష్పత్తి పెరుగుతున్నా జనాభా అనుగుణంగా ఉండడం లేదు. మనదేశంలో నేటికీ లక్షల మంది డాక్టర్లు, నర్సుల కొరత ఉన్నది. ఇంతేకాక టెక్నీషియన్ల కొరత ఎప్పటికీ తోడుగానే ఉంటున్నది. అంటే ప్రస్తుతం ఉన్నటువంటి వైద్యఆరోగ్య సిబ్బందిని మినహాయిస్తే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రా



ల్లో దాదాపు 50 శాతం తక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ విధమైన సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్య ఆరోగ్యసేవలు అందించడం చాలాకష్టంతో కూడుకున్న పని. మనదేశంలో ప్రస్తుతం ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు దాదాపు 85 శాతం కార్పొరేట్ వైద్యవ్యవస్థలే ఆధారంగా మారిపోయాయి. అనేక కార్పొరేట్ సంస్థలు వైద్యరంగంలో ప్రవేశించి వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసినవి. ఎందుకంటే అవసరం ఉన్నా లేకున్నా వైద్యపరీక్షలు అన్నింటినీ రాసి ఖర్చును తడిసి మోపెడు చేయడం, మందుల రేట్లు 300శాతం నుంచి వెయ్యి శాతం వరకు అదనంగా వేసి దోచుకోవడం, డాక్టర్ల ఫీజుల కింద లక్షలాది రూపాయలు వసూలు చేయడం మొదలైన చర్యలతో మానవ విలువలు తుంగలో తొక్కి పేషెంట్లను దోపిడీ చేస్తూ ప్రజారోగ్యాన్ని పెద్దవ్యాపారంగా మార్చుతూనే ఉన్నారు. తత్ఫలితంగా మిగిలి ఉన్న ప్రభుత్వ వ్యవస్థలు ప్రభుత్వ విధానాల పర్యవసానంగా రోజురోజుకు దిగజారిపోతూ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. ప్రపంచీకరణ వలన ప్రజారోగ్య రంగంలోకి కొన్ని విదేశాలలో ఉన్నవిధంగా ఆరోగ్యబీమాలు దేశంలోనికి ప్రవేశించినాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం తెచ్చి భారతదేశంలోకి విదేశీ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు తలుపులు తెరిచినారు. దేశంలో కూడా కొత్త కొత్త ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు పుట్టుకొచ్చాయి. ప్రభుత్వం ఈ విధమైన చట్టాలను తెచ్చి ప్రభుత్వ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అవకాశం కల్పించింది. వాస్తవానికి రాజ్యాంగం ప్రకారం ప్రజారోగ్యం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల హక్కు. కానీ ప్రభుత్వాలు రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పుకోవాలని ఆరోగ్యపథకాలు ప్రకటించడం సిగ్గుచేటు. కేవలం అత్యవసర వైద్య అవసరాలకోసం ఒక్క శాతానికి ఉపయోగపడే ఇటువంటి పథకాలను ప్రవేశపెడుతూ భారత ప్రజలందరి పేరుతో ప్రజాధనాన్ని ప్రైవేట్ కంపెనీలకు, కార్పొరేట్ వైద్యశాలలకు ధారాదత్తం చేయడం అత్యంత శోచనీయమైన విషయం. ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించే మొత్తాన్ని ప్రభుత్వ వైద్యఆరోగ్య సంస్థ మీద ఖర్చుపెడితే అంతకు పది రెట్లు నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వరంగంలోనే అందించేఅవకాశం ఉన్నది. మనదేశ భారత ఆరోగ్యరంగాన్ని పరిశీలిస్తే మానవ మనుగడకే ప్రమాదకరంగా పరిణమించిన ఎన్నో తీవ్రమైన వ్యాధులు, ఆరోగ్య విపత్తుల సమయంలో కేవలం ప్రభుత్వ వైద్య ఆరోగ్య వ్యవస్థలు మాత్రం భారత ప్రజల ప్రాణాలు రక్షించేందుకు కృషి చేశాయి. నేడు మనదేశాన్ని కానీ, యావత్ ప్రపంచాన్నీ కానీ గడగడలాడిస్తున్న కరోనాపై యుద్ధం చేస్తున్నది కూడా 99.9శాతం ప్రభుత్వ వ్యవస్థలే. కావున వైద్య ఆరోగ్యరంగాన్ని జాతీయాకరణ చేయాలి.అందులో భాగంగా భారత ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ఒక హక్కుగా చట్టబద్ధత కల్పించాలి.కార్పొరేట్ వైద్యశాలల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి. ఈ వైద్యశాలలో తక్కువ ఆదాయం కలిగి ఉన్నవారికి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ తెల్ల రేషన్‌కార్డు ఉన్నపేదలకు ఉచితవైద్యాన్ని అందించేవిధంగా నియమ నిబంధనలు రూపొందించాలి.డాక్టర్ల ఫీజులు, వైద్యపరీక్షల ధరలు, మందుల ధరలను కూడా ప్రభుత్వమే నిర్ణయించాలి.ఉల్లంఘించిన వైద్యశాలల యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకోవాలి. అందరికీ సమానమైన నాణ్యమైన ఉచితవైద్య సేవలు అందించాలి. ప్రభుత్వ రంగంలోని వైద్యఆరోగ్యవ్యవస్థలను బలోపేతం చేసేందుకుప్రపంచ ఆరోగ్యసంస్థలకమిటీలు సూచించినట్లు ఆరోగ్యబడ్జెట్‌ను దేశ జిడిపిలో కనీసం పదిశాతం కేటాయించాలి. ప్రభుత్వరంగంలోని వైద్య ఆరోగ్యవ్యవస్థలన్నింటిలో డాక్టర్లు,నర్సులు,సాంకేతిక నిపుణులను, పారిశుధ్య సిబ్బందిని పూర్తిస్థాయిలోనియమించాలి. వారికి గౌరవప్రదమైన వేతనాలతోపాటు ఉద్యోగభద్రత కల్పించాలి. ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతంచేసి ఆరోగ్యభారతాన్ని రూపొందించాలి. ●

## కర్ణాటకకు కేంద్రం పెద్ద పీట

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రం కర్ణాటకకు పెద్ద పీట వేసింది కేంద్రం. బడ్జెట్-2023లో వరాలు జల్లు కురిపించింది. కర్ణాటకలోని కరువు ప్రభావిత ప్రాంతాలకు రూ.5,300 కోట్ల కేటాయింపులు ఇస్తున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రసంగించారు. భద్ర ఎగువ తీర ప్రాజెక్టుకు రూ.5,300 కోట్ల గ్రాంట్లు ఇస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇది ప్రాజెక్టును మరింత బలోపేతం చేస్తుందని, చిత్రదుర్గతో సహా మధ్య కర్ణాటకలోని అనేక వర్షాధార వ్యవసాయ జిల్లాలకు వరం అవుతుందని, పైగా ప్రాజెక్టును త్వరగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు వీలవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ యేడాది కర్ణాటక సహా తొమ్మిది



రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాలకు ఇప్పటికే ఎన్నికలు ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రమైన కర్ణాటకలో మరోసారి అధికారం దక్కించుకోవాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో పలు కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో పాటు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తోంది. దీనికి కొనసాగింపుగా కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు వస్తాయని అంచనా వేయగా, అందుకు తగ్గట్టుగానే వరాలు కురుస్తున్నాయి.

# ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆరోమంత్రి సీతారామన్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** స్వాతంత్ర్య భారతదేశంలో వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నిలిచారు. ఈ జాబితాలో అరుణ్ జైట్లీ, పి.చదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్, మొరార్జీ దేశాయ్ ఉన్నారు. 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సీతారామన్ వరుసగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తున్నారు.

ప్రధాని మోడీ నేతృత్వంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ సర్కార్‌లో అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అలా 2014-15 నుంచి 2018-19 వరకు వరుసగా ఐదు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరి చివరి రోజు నుంచి నెల ఆరంభానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే కొత్త సంప్రదాయాన్ని ఆయనే ప్రారంభించారు. 2019-20 మధ్యంతర బడ్జెట్ నాటికి అరుణ్ జైట్లీ అనారోగ్యం కారణంగా పీయూష్ గోయల్ ఆర్థిక శాఖ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆ బడ్జెట్‌ను ఆయనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

2019లో వరుసగా3 రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతల్ని అప్పగించింది. ఆమె నేతృత్వంలోని భారత్ కరోనా సంక్షోభం మూలంగా తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రత్యేకంగా పథకాలు తీసుకొచ్చి మహమ్మారి సంక్షోభం నుంచి గట్టెక్కించింది. మరోవైపు సంప్రదాయంగా వస్తున్న బ్రీఫ్‌కేస్ విధానాన్ని పక్కనబెట్టి 'బాహీ- ఖాతా'గా పిలిచే వస్త్రంతో కూడిన ఎరుపురంగ సంచిలో బడ్జెట్‌ను పార్లమెంటుకు తీసుకొచ్చే ఆనవాయితీని ప్రారంభించారు.

పి.చిదంబరం 2004-05 నుంచి 2008-09 వరకు ఐదు సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రి హోదాలో యశ్వంత్ సిన్హా 1998-99 మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 1999 సాధారణ ఎన్నికల తర్వాత 1999-2000 నుంచి 2002-03 వరకు వరుసగా నాలుగుసార్లు కేంద్ర పద్దును పార్లమెంటు ముందుంచారు. ఈయన హయాంలోనే బడ్జెట్ ప్రవేశపెట్టే సమయాన్ని సాయంత్రం 5 గంటల నుంచి ఉదయం 11 గంటలకు మార్చారు.

పి.వి నరసింహారావు హయాంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం విదితమే. 1991-92 నుంచి 1995-96 వరకు ఆయన పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆర్థిక సరళీకరణలతో కూడిన 1991-92 బడ్జెట్ దేశ గతిని మార్చిన విషయం విదితమే.

దేశ చరిత్రలో అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా మొరార్జీ దేశాయ్ రికార్డు సృష్టించారు. మొత్తం 10 సార్లు పద్దును ప్రవేశపెట్టారు. దీంట్లో 1959-60 నుంచి 1963-64 మధ్య వరుసగా ఐదు పద్దులు పార్లమెంట్ ముందుంచారు.




### ఏడు ప్రాధాన్యతా అంశాలతో బడ్జెట్

- సమ్మిళిత అభివృద్ధి
- చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు
- భారీగా పెట్టుబడులు,
  మెరుగైన మౌలిక సదుపాయాలు
- దేశ ప్రజల సామర్థ్యానికి పెద్దపీట
- పర్యావరణ అనుకూల అభివృద్ధి
- యువశక్తి
- పటిష్టమైన ఆర్థికరంగం

# సప్తర్షి రీతిలో మన బడ్జెట్

## ఏడు అడుగులతో ముందుకు భారతావని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** భారత్ ఇప్పుడు అమృతకాలంలో ఉందన్న నిర్మలా సీతారామన్ ఈ సారి బడ్జెట్ ఏడు కీలక అంశాలపై దృష్టిసారించినట్లు వెల్లడించారు. ప్రధానంగా దేశంలో గ్రీన్ గ్రోత్, యువశక్తి, సమగ్రాభివృద్ధి, చిట్ట చివరి వ్యక్తి వరకు సేవలను చేర్చడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, వృద్ధికి అవకాశాలను అందిపుచ్చుకోవడం, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను లాంచ్ చేయడం ద్వారా దేశ ఆర్థికాన్ని బలోపేతం చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు వెల్లడించారు. ఉత్తర ఈశాన్య ప్రాంతాలను చేరుకునేందుకు వాజ్‌పేయి ప్రభుత్వ కాలంలో చర్యలు చేపట్టినట్లు నిర్మలమ్మ వెల్లడించారు. వీరికోసం తమ ప్రభుత్వం ఆయుష్, ఫిషరీస్, జల్ శక్తి వంటి మినిస్ట్రీలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ట్రైబల్ ప్రాంతాల కోసం పిఎం పివిటిజి డెవలప్‌మెర్ మిషన్ ప్రారంభించినట్లు వెల్లడించారు. దీని ద్వారా నీరు. న్యూట్రిషన్, కూడు, గూడు, సౌకర్యాల కోసం, ఆరోగ్యం, విద్య వంటి అనేక వాటి కోసం రూ.15వేల కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. రానున్న మూడేళ్లలో వీటిని వినియోగించనున్నట్లు తెలిపారు.

ఏకలవ్యా మోడల్ స్కూళ్లలో 38,800 ఉపాధ్యాయులను నియమించుకోనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశంలోని పురాతన స్క్రిప్చర్లను డిజిటలైజేషన్ చేయనున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. బెయిల్ పొందేందుకు కూడా డబ్బు లేని పేద ఖైదీలకు ప్రభుత్వం నుంచి సాయం అందించనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

కరోనా తర్వాత ప్రైవేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులు పెరిగాయని తెలిపారు. క్యాపెక్స్ పెట్టుబడులను 33శాతం మేర పెంచి రూ.10 లక్షల కోట్లుగా చేసినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2019-20 కంటే మూడింతలు పెరిగిన క్యాపెక్స్ పెట్టుబడులు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడుల కోసం సాయం అందించాలని నిర్ణయించినట్లు నిర్మలమ్మ వెల్లడించారు. 50యేళ్ల పాటు వడ్డీ లేని రాయితీతో కూడిన రుణాలను మరో యేడాది పాటు పొడిగించాలని నిర్ణయించినట్లు బడ్జెట్ ప్రసంగంలో నిర్మలమ్మ తెలిపారు. ఇందుకోసం రూ.13.7 లక్షల కోట్లను కేటాయించారు. రైల్వేలకు రూ.2.40 లక్షల కోట్లను కేటాయించినట్లు ప్రకటించారు.

# బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రాధాన్యం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** 2023-24 సంవత్సరానికి గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సప్త రుషుల రీతిలో ఏడు అంశాలకు బడ్జెట్ ప్రాధాన్యతను ఇస్తుందని నిర్మలా సీతారామన్ అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. 20 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. అమృతకాలంలో తొలి బడ్జెట్ ఇది అని పేర్కొన్న నిర్మలా సీతారామన్, భారత దేశ సందర్భంగా తలెత్తుకుని నిలబడే బడ్జెట్ ఇది అని అభివర్ణించారు. వ్యవసాయం కోసం డిజిటల్ ప్రభుత్వ మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

20 లక్షల కోట్ల వ్యవసాయ రుణాలతో వ్యవసాయరంగానికి రుణ సదుపాయం పెంచాలని నిర్ణయం తీసుకున్నట్లు, మార్కెటింగ్ సదుపాయంపైన ప్రత్యేకమైన దృష్టిసారిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ స్టార్టప్‌లకు చేయూత ఇవ్వడానికి ప్రత్యేన నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్మలా పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు, తదనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

ఆత్మ నిర్భర్ భారత్ క్లీన్ పథకం ద్వారా ఉద్యానవన పంటలకు చేయూతనివ్వనున్నట్లు వెల్లడించారు. పత్తిసాగు మెరుగుదల కోసం ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నట్లు, పత్తి కోసం ప్రత్యేకంగా మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడం కోసం మరిన్ని గిడ్డంగుల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ స్థాయిలో నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం చేసేందుకు వీలుగా కోటి మంది రైతులకు సాయం చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మూడేళ్లలో కోటి మందికి సాయం అందించనున్నట్లు తెలిపారు. చిరుధాన్యాల పంటలకు కూడా సహకారం అందించనున్నట్లు, దీని కోసం శ్రీ అన్న పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాగులు, జొన్నలు, సజ్జలు తదితర పంటలకు ప్రోత్సాహాన్ని అందిస్తామని వెల్లడించారు. శ్రీ అన్న పథకం కోసం హైదరాబాద్ కేంద్రంగా పరిశోధనలు చేయనున్నట్లు తెలిపారు. 10వేల బయో ఇన్పుట్ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## కేటాయింపులు

# రైల్వేలకు రూ.2.4 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక సంవత్సరానికి రైల్వే బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టారు. ఇందులో రైల్వేలకు రూ.2.4 లక్షల కోట్ల రూపాయల మూలధన వ్యయాన్ని చేయబోతున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 2023లోగా 75 వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. అలాగే 200 వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీకి టెండర్లు పిలుస్తామని కూడా ప్రకటించారు. భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లను వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లతో భర్తీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. దీంతో వందే భారత్ చైర్ కార్స్ శతాబ్ది స్థానాన్ని భర్తీ చేయబోతున్నాయి. అలాగే రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌లు భర్తీ చేయబోతున్నట్లు ఆర్థిక మంత్రి సంకేతాలు ఇచ్చారు. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం రైల్వేల్లో పెను మార్పులకు దారి తీయడం ఖాయంగా కనిపిస్తోంది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో అంటే యుపిఎ పాలన చివరి యేడాదిలో ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌కు 9 రెట్లు అధికంగా తాము కేటాయింపులు చేసినట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం గొప్పగా చెప్పుకున్నారు.

రైల్వేలకు ఇది అత్యధిక నిధుల కేటాయింపని, ఈ యేడాది రైల్వే బడ్జెట్‌లో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించాలని భావిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా తెలిపారు. త్వరలో వందే భారత్ హైస్పీడ్ రైళ్లను ప్రారంభించడంపై దృష్టిసారించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ యేడాది కేటాయించిన నిధులు కొత్త ట్రాక్లను వేయడానికి, సెమీ-హై-స్పీడ్ వందే భారత్ రైల్ల సంఖ్యను పెంచడానికి, హైడ్రోజన్‌తో నడిచే రైళ్లను అలాగే అహ్మదాబాద్-ముంబై బుల్లెట్ రైలు ప్రాజెక్టును ప్రవేశపెట్టడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు.



# విద్యాశాఖకు 1.13 లక్షల కోట్లు

## గ్రామీణ ఉపాధి హామీకి రూ.60 వేల కోట్లు

### ఈ పథకానికి తగ్గించడంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంట్‌కు సమర్పించిన 2023..24 బడ్జెట్‌లో రక్షణశాఖకు అధిక నిధులు కేటాయించింది. ఓవైపు చైనాతో వాస్తవాధీన రేఖ(ఎల్‌ఎసి) వద్ద ఉద్రిక్తలు ఇంకా తగ్గకపోవడం, మరోవైపు పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదుల చొరబాట్ల నేపథ్యంలో రక్షణశాఖ పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లుగా కనిపిస్తోంది. మరికొన్ని శాఖలకు కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు పెంచింది. కాగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన గ్రామీణ ఉపాధి పథకానికి ఈ బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించలేదన్న విమర్శలొస్తున్నాయి. మోడీ ప్రభుత్వ హయాంలో గత బడ్జెట్లలోనూ ఈ పథకానికి కేటాయించింది తక్కువేనన్న విమర్శలున్నాయి. తాజా బడ్జెట్‌లో వివిధ శాఖలకు కేటాయించిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి..

వ్యవసాయం, రైతుల సంక్షేమశాఖకు రూ.1,15,531 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు..గత బడ్జెట్ కేటాయింపులకన్నా ఇది రూ.5000 కోట్లు అధికం కాగా, అంతకుముందు బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే కేవలం రూ.1000 కోట్లు మాత్రమే అధికం. ఆహారం, ప్రజా పంపిణీకి రూ.2,05,513 కోట్లు..గత బడ్జెట్‌కన్నా ఈ శాఖకు రూ.90,000 కోట్లు అధికంగా కేటాయించారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖకు రూ.86,175 కోట్లు..గత బడ్జెట్‌లో కేటాయించిన దానికన్నా ఇది రూ.10,000 కోట్లు అధికం. విద్యాశాఖకు రూ.1,12,898.97 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. గత బడ్జెట్‌లో కేటాయించిన దానికన్నా ఇది రూ.8,600 కోట్లు అధికం. నీటి వనరులు, నదుల అభివృద్ధి శాఖకు రూ.77,223 కోట్లు..గత బడ్జెట్ కేటాయింపులకన్నా ఇది రూ.17,000 కోట్లు అధికం. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ.16,361 కోట్లు..గత బడ్జెట్ కేటాయింపులకన్నా ఇది రూ.2,000 కోట్లు అధికం. రోడ్డు రవాణాశాఖకు రూ.2.70 లక్షల కోట్లు, హోంశాఖకు రూ.1.96 లక్షల కోట్లు, రసాయనాలు, ఎరువులశాఖకు రూ.1.78 లక్షల కోట్లు, గ్రామీణ అభివృద్ధిశాఖకు రూ.1.60 లక్షల కోట్లు, సమాచారశాఖకు రూ.1.23 లక్షల కోట్లు, జల్‌జీవన్ మిషన్‌కు రూ.70,000 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈసారి బడ్జెట్‌లో రూ.60,000 కోట్లు కేటాయించారు. గతేడాది సవరించిన బడ్జెట్ కేటాయింపులకన్నా ఇది 32 శాతం తక్కువ అన్నది గమనార్హం. గతేడాది ఈ పథకానికి రూ.89,400 కోట్లు కేటాయించారు.

# 13 శాతం పెరిగిన రక్షణ బడ్జెట్

**మొత్తం కేటాయింపు రూ.5.94 లక్షల కోట్లు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో ఈసారి రక్షణశాఖకు రూ.5,93,537.64 కోట్లు కేటాయించారు. గతేడాది బడ్జెట్‌లో కేటాయించిన రూ.5.25 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 13 శాతం అధికం. కొత్తగా ఆయుధాలు, యుద్ధ విమానాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక సామగ్రి కొనుగోళ్ల కోసం రూ.1.62 లక్షల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయాల కోసం రూ.2,70,120 కోట్లు కేటాయించారు. రక్షణరంగ సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఈ నిధులను వినియోగిస్తారు. రక్షణ రంగంలో పరిశోధన కోసం రూ.12,850 కోట్లు కేటాయించారు. దేశీయ తయారీ,



పరిశోధనలకు ఊతమిచ్చేందుకు ఆర్ అండ్ డి బడ్జెట్‌లో 25 శాతం ప్రైవేట్ పరిశ్రమలు పొందేలా వీలు కల్పించారు. వాస్తవాధీనరేఖ వెంబడి చైనా నుంచి ముప్పు పొంచి ఉన్నవేళ..రక్షణ రంగానికి కేంద్ర ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇచ్చింది. హిమాలయాల్లో మిలిటరీ ఆధునీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారీగానే కేటాయించింది. గత ఐదేళ్లలో రక్షణ బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేసింది. ఆయుధాల కొనుగోళ్లకు నిధులను పెంచింది. సబ్ మెరైన్లు, డ్రోన్లు, యుద్ధ విమానాల సంఖ్యను మరింతగా పెంచడంపై దృష్టి సారించింది. అత్యవసర పరిస్థితులవేళ సరిహద్దులకు జవాన్లు, ఆయుధాలను వేగంగా తరలించేందుకు వీలుగా హిమాలయాల్లో మౌలిక సదుపాయాలను అభి వృద్ధి చేస్తున్నారు. హిమా లయాల్లో వంతె నలు, సొరంగాలు, రహదారుల నిర్మాణం చేపట్టే సరిహద్దు రహదారి సంస్థ (బిఆర్‌ఒ)కు ఈ బడ్జెట్‌లో రూ.4500 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్‌లో అగ్నివీరులకు ఊరట కల్పించారు. అగ్నివీర్ కార్పస్ ఫండ్ నుంచి అగ్నివీరులు పొందే జీతభత్యాలకు పన్నుల నుంచి మినహాయింపు కల్పిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. సైనికుల పింఛన్ వ్యయాల కోసం రూ.1,38,205 కోట్లు కేటాయించారు. రక్షణశాఖకు మూలధన వ్యయం కింద రూ.13,837 కోట్లు పక్కన పెట్టారు.

# రైల్వేలో ఇక భారీ మార్పులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రానున్న 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.2.41 లక్షల కోట్ల రూపాయలను కేటాయించారని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం ఆన్‌లైన్ ద్వారా జరిగిన ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలో ఏర ఆపటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతీయ రైల్వేలో పెను మార్పులు జరగబోతున్నాయని తెలిపారు. అసంపూర్ణంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిగావించడంతోపాటు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృషి సారించామన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖకు రూ.2లక్షల, 41వేల,267.51 రూపాయల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో కేటాయించారని, సెమీ హై స్పీడ్ వందే భారత్ రైళ్ల సంఖ్యను ఐసిఎఫ్‌తోపాటు, హర్యానా లోని సోనీపట్, మహారాష్ట్రలోని లాతూర్, ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలిలలో భారీ స్థాయిలో రూపొందించనున్నామన్నారు. అహ్మదాబాద్-ముంబైల మధ్య హైడ్రోజన్‌తో తిరిగే రైళ్ల సంఖ్యను ప్రవేశ పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు ప్రశాంత్‌కుమార్, మంగా చార్యులు, గంగారాజు, సంజీవకుమార్, దుర్గా సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో క్రీడారంగానికి నిధుల పెంపు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 :** కేంద్ర బడ్జెట్‌లో క్రీడారంగానికి ఈసారి కొంతప్రాధాన్యం కల్పించారు. ఆర్థికమంత్రి సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో క్రీడారంగానికి గత ఏడాదితో పోలిస్తే కేటాయింపులు ఒక మోస్తరుగా పెరిగాయి. 2022:23 బడ్జెట్‌లోక్రీడారంగానికి 3062 కోట్లు కేటాయింపులు జరిపితే ఈ ఏడాది ఆమొత్తం 3397 కోట్లకుపెరిగింది. అంటే 334.72 కోట్లరూపాయలు పెరుగుదలనమోదు అయింది. గడచిన ఐదేళ్లకాలంలో కేంద్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే దాదాపు ప్రతి ఏటా ఓ మోస్తరుగా నిధులుపెరుగుతూ వచ్చాయి. ఈ ఏడాది ఆసియా క్రీడలు, వచ్చే ఏడాదిపారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో బడ్జెట్‌లోక్రీడా రంగానికి ప్రాధాన్యం పెరిగింది. బడ్జెట్‌లో క్రీడారంగానికి నిధులు మంజూరుకావడం ఇదే మొదటిసారి, గత ఏడాద ఇమంజూరయిన 3062 కోట్లే ఇప్పటివరకూ రికార్డుగా ఉంది. కొత్త బడ్జెట్‌లో ఆర్థికమంత్రి క్రీడారంగానికిసైతం ప్రాధాన్యతను పెంచారు. 2018:19లో 2197 కోట్లు కేటాయిస్తే 2019:20 సంవత్సరంలో 2776 కోట్లు, 2020:21 సంవత్సరంలో 2826 కోట్లు, 2021:22 సంవత్సరంలో 2596 కోట్లుకేటాయించగా 2022:23 సంవత్సరంలో 3062 కోట్లు కొత్త బడ్జెట్‌లో ఆమొత్తం 3397 కోట్లకుపెరిగింది. ఇక ఖేలో ఇండియాకు 1045కోట్లు, క్రీడాప్రాధి కారసంస్థకు 785.52 కోట్లు, నేషనల్‌క్రీడా సమాఖ్యకు 325 కోట్లు, నేషనల్ సర్వీస్ స్కీమ్‌కు రూ.325 కోట్లు, జాతీయ క్రీడాభివృద్ధినిధికి రూ.15కోట్లు కేటాయింపులు జరిపారు.

## 'అవసరం ఉంటే ఉండడం.. అవసరం తీరాక ముఖం చాటేయడం శ్రీధర్‌రెడ్డి నైజం వారి అరాచకాలు ఇన్నాళ్లు మౌనంగా భరించాం'

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఎవరితో అవసరం ఉంటే వారితో ఉండడం, అవసరం తీరిన తరువాత పట్టించుకోకపోవడం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నైజం అని జెడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ, వైసీపీ నేత ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిషత్ నూతన కార్యాలయంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ నాయకులను ఎదిగే అవకాశం ఇచ్చిన పార్టీని కొందరు వీడుతున్నారు. ఇది మంచిది కాదు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్‌కు అండగా ఉండాలన్నారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వైసీపీని వీడి టీడీపీ తరుపున పోటీ చేస్తానన్నారు. వైసీపీ ఇచ్చిన గుర్తింపుతో నేతగా ఎదిగారన్నారు. ఎందరో నేతలు ఉన్నా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల్లో వెంట పెద్దన్న పెద్దన్న అని శ్రీధర్‌రెడ్డి తన వెంట తిరిగారన్నారు. శ్రీధర్ గెలుపు కోసం కష్టపడ్డామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన ధోరణి మారిందన్నారు. అక్రమంగా ఎదిగేందుకు ఎంచుకున్న దారులు వారి పతనానికి దారి తీసిందన్నారు. ఏ ఆలోచన లేకుండా ప్రభుత్వం మీద నిందలు వేయడం తగదన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఆయన చేసిన పనులు చూసి అందరూ అవాక్కయ్యారన్నారు. రౌడీషీటర్లకు నెల జీతాలు ఇచ్చి మీడియా ప్రతినిధులు, అధికారులను కొట్టించారని, తనే కొట్టించానని శ్రీధర్‌రెడ్డి చెప్పారన్నారు. గ్రామాల్లో ఆయన చెప్పిన మాట వినకపోతే ఇబ్బంది పెట్టారన్నారు. శ్రీధర్‌రెడ్డి సోదరుడు గిరిధర్‌రెడ్డి అరాచకాలు చేశారన్నారు. అక్రమాలు పార్టీ అధిష్ఠానం దృష్టికి వెళ్లాయన్నారు. జెడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన తరువాత పనులు చేయవద్దని అధికారులను ఆదేశించారన్నారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఇన్నాళ్లు మౌనం పాటించామన్నారు. ఎవరితో అవసరం ఉంటే వారితో ఉండడం, అవసరం తీరిన తరువాత పట్టించుకోకపోవడం శ్రీధర్‌రెడ్డి నైజం అన్నారు. కాంగ్రెస్‌లో కౌన్సిలర్ సీట్ కూడా ఇవ్వకపోయినా జగన్ దయతో రెండు సార్లు ఎమ్మెల్యే అయినా ఓట్లు వేసిన ప్రజలను ఇబ్బంది పెట్టారన్నారు. శ్రీధర్‌రెడ్డి అక్రమాలు అవినీతిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేశామన్నారు. పద్దతి మార్చుకోమని అధిష్ఠానం హెచ్చరించిందన్నారు. నాలుగేళ్లు ఓపికగా సహించిందన్నారు. శ్రీధర్‌రెడ్డి వైసీపీలో నుంచి వెళుతున్నాడంటే అధికారులు, వ్యాపారులు సంతోషిస్తున్నారన్నారు. లోకేష్, చంద్రబాబు, నారాయణను శ్రీధర్‌రెడ్డి కలిశారన్నారు. ఇది అందరికీ తెలిసిందన్నారు. ఆనం రామనారాయణరెడ్డి గొంతులో టీడీపీ మాటలు వస్తున్నాయని, ఇది సరైన పద్ధతి కాదని, వైఎస్ఆర్ రామనారాయణరెడ్డి అంటే ఎంతో అభిమానమున్నారు. కష్టంలో ఆయన బిడ్డ వస్తే ముఖం చాటేశారని, టీడీపీలోకి వెళతానంటే వద్దని అప్పుడు చెప్పామని, టీడీపీలో గౌరవం లభించలేదన్నారు. ఎమ్మెల్యే తెచ్చుకోలేక భంగపడి ప్రజలకు ముఖం చూపించుకోలేకపోయారన్నారు. నేడు ఆ పరిస్థితి చూశాని, జగన్ దయ తలచి వెంకటగిరి సీట్ ఇచ్చారన్నారు. మంత్రి పదవి ఇవ్వకపోవడంతో మంత్రి అనిల్‌ను ఇబ్బంది పెట్టారన్నారు. చివరకు గోవర్థన్‌రెడ్డికి కూడా అండగా నిలవలేదన్నారు. జగన్ ఏమి పాపం చేశారని, విజయమ్మతో పాటు జగన్‌ను తిట్టినా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, ఇప్పుడు ఆత్మకూరు అంటున్నారన్నారు. ఈ వయసులో ఏమి కావాలి, మనసులో చెడు ఆలోచన ఉందన్నారు. జగన్ సీట్ ఇవ్వకపోతే ఆ రోజే ఆనం రాజకీయ జీవితం ముగిసేదన్నారు. ఆయన కూడా ఫోన్ ట్యాప్ చేశారని మాట్లాడటం సరి కాదన్నారు. అధిష్ఠానం ఆదేశిస్తే ఆనం రామనారాయణరెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తానన్నారు. ఇతర రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్‌తో పాటు ఇతర వ్యాపారాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మాత్రం తాను పేదవాడినని, డ్రామా ఆడుతున్నారన్నారు. టీడీపీ నేతలతో ముందుగా మాట్లాడుకునే నెల్లూరు రూరల్ నుంచి పోటీ చేస్తానని చెప్పారన్నారు. ఆనం రామనారాయణరెడ్డి సోదరుడిగా కంటే జగన్‌కు కార్యకర్త అని చెప్పుకుంటారన్నారు. ప్రాణహాని అని ఆనం రామనారాయణరెడ్డి చెప్పడం హాస్యాస్పదం అని ఆనం విధానాలు అనుమానాస్పదంగా ఉండడం వలనే ట్యాపింగ్ చేసి ఉండొచ్చన్నారు. ఆయన తీరును పార్టీ గమనిస్తోందన్నారు. అనిల్‌కుమార్ యాదవ్ దూకుడుగా మాట్లాడవచ్చు కానీ నిజాయతీ ఉంది, అందులో సగం నిజాయతీ కూడా రామనారాయణకు లేదన్నారు. నెల్లూరు రూరల్‌కు ఎవరిని ఇన్‌చార్జ్‌గా నియమించినా వారి వెంట నడుస్తామన్నారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం మరచిన ప్రభుత్వం

## - రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలతో కోట్లు గడిస్తున్న జగన్ బినామీలు

## -టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీలను సక్రమంగా అమలు చేయలేదని, ఎన్నికలలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ నేడు తాడేపల్లెలో దాక్కున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర 6వ రోజులో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె వద్ద కస్తూరిబా విడిది కేంద్రం నుండి ఆయన పాదయాత్రను ప్రారంభించారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధికసంఖ్యలో ఆయన పాదయాత్రలో



పాదయాత్రగా వెళుతున్న నారా లోకేష్

పాల్గొన్నారు.దారిపొడవున ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు.బేలుపల్లె వద్ద వాల్మీకి సామాజికవర్గం సభ్యులతో ఆయన సమావేశం కావడం జరిగింది.అనంతరం కొలమాసపల్లె వద్ద మహిళలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికలలో అధికారం కోసం మహిళలను మాయమాటలతో మోసగించారని విమర్శించారు.45 సంవత్సరాల వయస్సు ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ మహిళలకు పెన్షన్లు అందిస్తామని హామీలు కురిపించిన ముఖ్యమంత్రి వాటిని అమలు చేశారా అని ప్రశ్నించారు.ఇంటిలో ఎంత మంది విద్యార్థులుంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని నేడు ఇంటిలో ఒకరికి పరిమితి పెట్టారన్నారు.గత ఎన్నికలలో మహిళల ఓటును సాధించాలనే లక్ష్యంతో సంపూర్ణ మద్యపాన నిషేధం అని నేడు కల్తీ మద్యంను రాష్ట్రంలో విక్రయిస్తు ప్రజల ప్రాణాలను హరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో అధిక శాతం జగన్ బినామీల లికర్ మాఫియాల ద్వారానే కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో సరఫరా చేస్తున్న మద్యంను ల్యాబులలో పరీక్షిస్తే అత్యంత విషతూల్యమని నివేదిక అందినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో వ్యవసాయానికి అందించే పురుగుల మందుల కంటే రాష్ట్రంలో విక్రయించే మద్యం అధిక విషతుల్యంగా పనిచేస్తుందని హేళనచేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయని జగన్: గత ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలుచేయలేదని హామీలలోని సంక్షేమ పథకాలను ప్రజలకు క్రమం తప్పకుండా అందిస్తున్నామని ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. పథకాలను అందిస్తున్నామంటు చాప కింద నీరులా పెట్రోల్,డీజల్,వంట గ్యాస్ ధరల పెంపు తద్వారా నిత్యవసర వస్తువుల ధరలు పెంపుతో పాటు అనేక రకాల వస్తువుల ధరలు పెరిగాయాని దీంతో ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం ద్వారా అందించిన నగదుకు రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.వీటికి తోడు పన్నుల పెంపు,నూతనంగా చెత్త పన్ను,కరెంటు చార్జీల పెంపుతో ప్రజలను దోచుకుంటున్నారన్నారు. పలమనేరు మండంలోని నక్కపల్లె వద్ద ప్రభుత్వం తలపెట్టిన భూ రీసర్వే సరిహద్దు రాళ్ళను నారా లోకేష్ పరిశీలించారు.ఈ మేరకు ఓ రైతు ఆతని భూమి ప్రభుత్వం రీ సర్వే చేసి ఉన్న విస్తీర్ణంలో కొంత తొలగించి నూతన పాసుపుస్తకాలను అందించిందని తెలిపారు.ఆ పాసుపుస్తకాన్ని చూసిన ఆయన ప్రభుత్వం రైతుల సొంత భూములను రీ సర్వే పేరుతో సర్వేలు చేసి వారి భూములకు అందించే పాసుపుస్తకాలలో ముఖ్యమంత్రి బొమ్మలు వేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు రాష్ట్రన్ని పాలించారని ఎవరు జగన్‌లా రైతుల పాసుపుస్తకాలలో బొమ్మలు వేసుకోలేదన్న విషయాన్ని గుర్తుచేశారు.రీ సర్వే చేపట్టడం సరే అయితే ఆ సర్వేలో రైతుల భూములు ఉన్న విస్తీర్ణంకన్నా తక్కువ భూములను నమోదు చేసి బలవంతంగా రైతులకు అందించడం ఏమిటని ప్రశ్నించారు.పాసుపుస్తకాలలో ముఖ్యమంత్రి బొమ్మలు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధ సర్వేలో లేదని విమర్శించారు.ఇప్పటికే రైతులను ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుంటే ప్రస్తుతం రీ సర్వేల పేరుతో రైతుల భూముల విస్తీర్ణం తగ్గించి ఇబ్బందులకు గురిచేయడం సరికదన్నారు.ప్రజల సంక్షేమం ఖర్చుకన్నా ప్రభుత్వ ప్రచారాలకు అధికంగా ఖర్చుచేస్తున్నారని విమర్శించారు.

# గ్రామీణ వికాసమే లక్ష్యం

≫ మ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,రాష్ట్రంలో ఆయా ప్రాంతాల నీటి ప్రయోజనాల దృష్ట్యా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం, రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు పనులు వేగవంతం కావాలన్నారు.వైఎస్సార్ ఆసరా కింద దాదాపు 87లక్షల 74వేల 674మందికి లబ్ది .జగనన్న తోడు పథకం కింద దాదాపు 9 లక్షల 5వేల ముగ్గరికి లబ్ది, టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణులకు జగనన్న చేదోడు కింద దాదాపు 3 లక్షల మందికి లబ్ధి, వెనుకబడిన మహిళలకు ఈబిసి నేస్తం పథకం, దీనికింద దాదాపు 6 లక్షల మందికి లబ్ది చేకూరుతుందన్నారు. అమ్మఒడి ద్వారా దాదాపు 46లక్షల మందికి లబ్దిపై పథకాలతో మొత్తంగా 5కోట్ల 8 లక్షల 8వేల 220మందికి లబ్ది, నెలవారీ ఇచ్చే పెన్షన్లతో కలిపి సుమారు 6 కోట్ల మందికి ప్రయోజనాలు లభిస్తాయి..గ్రామాల్లో చేతి వృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు.వారి ఉత్పత్తుల విక్రయాని మార్కెటింగ్ నెట్ వర్కును పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యావిధానాన్ని అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.బడుగు,బలహీన వర్గాల,సామాన్య కుటుంబాల విద్యార్దుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్దుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.పోలీసులు స్త్రీలకు సంబంధించిన నేరాలపై వచ్చే ప్రతి అర్జీని స్వీకరించాలన్నారు.వారు ఇచ్చిన ఫిర్యాదులను ఎంత మాత్రం నిర్లక్ష్యం చేయకూడదన్నారు.ఆర్థిక నేరాలు,స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు.ఆయా కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా అమలు చేసే విషయంలో అధికారులు సమన్వయంతో,పూర్తి పర్యవేక్షణతో అమలు చేయాలని అధికారులకు సీఎం జగన్ మౌలిక ఆదేశాలను అమలు చేసారు.వీటి అమలు దిశలో అధికార యంత్రాంగం కార్యచరణ చేపట్టింది,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామాల్లో అవినీతికి ఆస్కారం లేకుండా అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు.ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామసచివాలయ వ్యవస్ధ,వివిధ సంక్షేమ,ప్రయోజిత కార్యక్రమా కార్యచరణలో పారదర్శకత ఉండాలన్నారు.గ్రామ సచివాలయాల వద్ద ఆయా సంక్షేమ కార్యక్రమాల గురించి సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉండాలన్నారు.సచివాలయాల ఉద్యోగులు తమ.తమ బాధ్యతలను అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు.పోలీసులు,మహిళా సంక్షేమ శాఖ,గ్రామవాలంటరీలు దిశయాప్ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు.మనం కోటి స్మార్ట్ ఫోనుల్లో ఈ యాప్‌ను డౌన్‌లోడు చేయించాలన్నారు.ఇందులో భాగంగా దిశయాప్ డౌన్లోడ్,అభయయాప్ ఏర్పాటు తదితర అంశాల అవగాహన కార్యక్రమాల పురోగతి,స్త్రీల రక్షణ,భద్రతా చర్యల అమలు క్రమంలో పెట్రోలింగ్ వాహనాల పనితీరు,ఇతరంశాలపై అధికారులకు పలు సూచనలు చేసారు.సంపూర్ణ గృహహక్కు పథకం ద్వారా 52లక్షలమందికి ఈ పథకం కింద లబ్ది కలుగుతుందన్నారు.వారికి తమ ఇంటిపైన,స్థలంపైన అన్ని రకాల హక్కులు వర్తిసా_యన్నారు. లబ్దిదారుల డేటాను ట్యాగ్ చేసినట్లు అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు,వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఈ రిజిస్ట్రేషన్లు జరగాలన్నారు. రిజిస్ట్రేషన్లు కోసం తగినన్ని స్టాంపు పేపర్లను తెప్పించుకున్నామని అధికారులు ఈ సమావేశంలో వివరించారు.ఇప్పటికే గ్రామ సచివాలయాల కార్యదర్శులు, విలేజీ సెక్రెటరీ ఆ తత్సమాన ఉద్యోగులను గ్రామ సచివాలయాల్లో సబ్‌రిజిస్ట్రార్‌లు నియమించామన్నారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. నిర్దేశించుకున్న సమయంలో క్షేత్రస్థాయిలో విచారణలు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులపై కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగంపై తగిన దృష్టిని పెట్టాలన్నారు. తూర్పుగోదావరి, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో గ్రామ సచివాలయాల నిర్మాణంలో వెనుకబడి వున్నారన్నారు.రైతు భరోసా కేంద్రాలకు సంబంధించిన భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.వైఎస్సార్ హెల్త్ క్లినిక్కులపైన దృష్టి పెట్టాలన్నారు.బల్క్‌మిల్ కూలింగ్ యూనిట్లు(బీఎంసీయూల) నిర్మాణం చురుగ్గా సాగాలన్నారు.ఈ విషయంలో వ్యవసాయ,పశుసంవర్దకశాఖ అధికారులతో పాటుగా,డెయిరీ డెవలప్‌మెంట్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో తొలివిడుతలో 4314 డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నామన్నారు.దీనివలన వర్క్‌ఫ్రం హోం కాన్సెప్ట్ సాకారం అవుతుందన్నారు. డిజిలిటల్ లైబ్రరీల నిర్మాణానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతపురం,చిత్తూరు, తూర్పుగోదావరి,విజయనగరం,శ్రీకాకుళం,విశాఖపట్టణం జిల్లాలకు చెందిన కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.అగ్రికల్చర్,ఇ-క్రాపింగ్ విధానంపై శ్రద్ధ పెట్టాలన్నారు.పంట కొనుగోలు జరగాలంటే ఇ- క్రాపింగ్ జరగాలన్నారు.దీనిపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.సీఎం-యాప్‌పైన కుడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.జేసీ,మార్కెటింగ్‌శాఖ ఇలాంటి పరిస్థితుల్లో జోక్యం చేసుకోవాలన్నారు.,జెడీఏలు,డీడీఏలు కుడా 20శాతం ఇ- క్రాప్ తనిఖీలు చేయాలన్నారు. వ్యవసాయ.ఉద్యాన శాఖల అధికారులు తప్పనిసరిగా 30శాతం ఇ- క్రాప్ తనిఖీ నిర్వహించాలన్నారు.ఆ- క్రాపింగ్ చేసిన తరువాత డిజిటల్ రశీదులు,ఇవ్వాలా,భౌతిక రశీదులు ఇవ్వాలనే అంశంపైన అవగాహన ఉండాలన్నారు.రెండు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. గ్రామంలోని ప్రతి ఎకరాకు ఇ- క్రాపింగ్ జరగాల్సిందేనన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశాలు కచ్చితంగా జరగాల్సివుందన్నారు.నెల్లో మొదటి శుక్రవారం రైతుభరోసా కేంద్రం స్థాయిలో, రెండో శుక్రవారం మండల స్థాయిలో,మూడో శుక్రవారం జిలాల్లల స్థాయి వ్యవసాయ సలహామండళ్ళ సమావేశాలు జరగాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో ఎం,ప్యానెల్ అయిన కంపెనీలకు సంబంధించిన ఉత్పత్తులనే ఇవ్వాలన్నారు. సీడ్ కార్పోరేషన్‌లో ఎంప్యానెల్ అయిన కంపెనీలు మాత్రమే విత్తనాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సరఫరా చేయాలన్నారు.

ఆర్బీకెల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామన్నారు.బ్యాంకుల ప్రతినిధులు ఈ కేంద్రాల్లో ఉంటారన్నారు,కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇచ్చామన్నారు.వారికి పంట రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వారికి రుణాలు అందే విధంగా బ్యాంకర్లుకు జిల్లా కలెక్టర్లు సూచనలు ఇవ్వాలన్నారు.

# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న పోలీసులు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జన్ని

**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ మనోభావాలు దెబ్బతిన్నాయని తక్షణమే అబ్దుల్‌అజీజ్ ఎస్పీకి తక్షణమే క్షమాపణ చెప్పాలని కొంతమంది మాట్లాడుతున్నారని అయితే దళితులపై జరిగిన హత్యలకు, దాడులకు న్యాయం జరగలేదని, న్యాయం జరగకపోయినా వారి మనోభావాలు దెబ్బతినవా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య మండిపడ్డారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యలపై, ఎస్సీ, మైనార్టీ కమిషన్‌ల వద్ద నుంచి వచ్చిన నోటీసులకు కూడా జిల్లా ఎస్పీ స్పందించకపోవడంతో అబ్దుల్‌అజీజ్ ఆయన ఆవేదనను వ్యక్తం చేయడంలో ఎలాంటి తప్పు లేదని రమణయ్య వత్తాసు పలికారు. ఎస్పీకి ఒక రకంగా దళితులకు మరోరకంగా మనోభావాలుంటాయా అని ప్రశ్నించారు. ఈ జిల్లాకు ఎస్పీ వచ్చిన నాటి నుంచి జిల్లాలో దళితులపై ఐదు ప్రధాన సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఆ సంఘటనలలో ఎస్పీ తీరు, మాతంగి కృష్ణ, అల్లాబక్షుల విషయంలో 100రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై స్పందిస్తూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని చెప్పడంలో ఎలాంటి తప్పు లేదని జన్ని పేర్కొన్నారు. పోలీసుల ఎస్పీ మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పి మా దళిత నాయకుల్ని పిలిపించి ఎల్లప్పుడూ దళితుల పక్షాన నిలబడి పోరాడే అబ్దుల్ దిష్టి బొమ్మను దహనం చేయడమే కాకుండా, పోలీసులు దళితుల మధ్య కూడా తగవులు పెట్టేలా ఉన్నారనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశాడు. జరిగిన సంఘటన వెనుక పరోక్షంగా, ప్రత్యక్షంగా జిల్లా ఎస్పీ హస్తం ఉందని జన్ని ఆరోపించారు. పోలీసు అసోసియేషన్‌లో ఉన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దగ్గర నుంచి నిన్న మీడియా సమావేశం పెట్టిన పోలీసుల వరకు ఈ ఐదు ఘటనలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తాము కూడా దళితులమేనని, దళితులను చంపేశారని, చంపబోయారని చావడానికి సిద్ధంగా ఉన్నామని వీటికి పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ఆ తరువాత దెబ్బతిన్న ఎస్పీ మనోభావాలను గురించి అజీజ్‌తో చర్చిస్తామన్నారు. వందరోజులు లోపు జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ, ఎస్పీలకి తెలియదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చర్యలు తీసుకోకపోయినా తప్పు లేదు, అబ్దుల్ ప్రశ్నిస్తే తప్పా అని జన్ని నిలదీశారు. పక్క జిల్లాల నుంచి దళితుల్ని పిలిపించి దళితుల మనోభావాలకు అనుగుణంగా మాట్లాడించి అబ్దుల్‌అజీజ్ దిష్టిబొమ్మను దహనం చేయించారని, మాకు కూడా దిష్టిబొమ్మలు దహనం చేయడం తెలుసునని, మాకు సంఘాలు ఉన్నాయని ఆయన ధ్వజమెత్తారు.



## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఇచ్చిన ఆదేశాల మేరకు

# ఆర్జేడి, డిఇఓ, ఎడి, హెచ్‌ఎంలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన సంఘటన కర్నూలు ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకుంది. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అదేశాలు అమలుచేయకపోవడంతో కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ (అర్జేడి) వెంకట కృష్ణారెడ్డి, కర్నూలు డిఇఓ వి రంగారెడ్డి, విద్యాశాఖ అసిస్టెంటు డైరెక్టర్లు శివప్రకాష్‌రెడ్డి, సామేల్‌పాల్, సూపరింటెండెంట్ క్లర్క్ రాజశేఖర్, కళాజ్యోతి, రెవనూరు హెచ్‌ఎం రామచంద్రారెడ్డిలపై రెవనూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి పిఓఏ యాక్టు 1989 సెక్షన్3 (జడ్‌సి) కింద కేసు నమోదుచేసినట్లు రెవనూరు పోలీస్‌స్టేషన్ ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్ మహమ్మద్ రిజ్వాన్ ఎఫ్ఐఆర్ నం.4/2023 తేది 31-01-2023 మేరకు జారీచేశారు. వీరంతా విద్యాశాఖకు చెందిన అధికారులుగా గుర్తించామన్నారు.

వివరాల మేరకు నంద్యాల జిల్లా పరిధిలోని రెవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న కొప్పెర సతీష్‌కుమార్‌ను విచారణ లేకుండానే సస్పెన్షన్ చేశారని కొందరు అడ్రస్ లేని వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయకుండా చేసినట్లు చూపించి తప్పుడు రికార్డును సృష్టించి సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేశారని సాకు చూపుతూ సస్పెండ్ చేశారు.

# సామాన్య భక్తుల దర్శనాలకు ప్రాధాన్యత ఇవ్వండి

# బాల్యవివాహాలపై దృష్టి సారించండి

## - జిల్లా కలెక్టర్, ఎస్‌పి, ఆలయ చైర్మన్

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై బుధవారం ఆలయంలోని త్రినేత్ర అతిధి గృహంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి సారథ్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. సమావేశానికి ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు ఏర్పాటు చేయగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.సుమారు 20శాఖల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.సమావేశంలో చైర్మెన్ శ్రీనివాసులు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులను గురించి ఇఓ వికె సాగర్‌బాబు ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు.ఇంకా చేపట్టాల్సిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిరుపతిజిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరౌతారని అంచనా ఉంది కాబట్టి ఇక్కడకు వచ్చే సామాన్య భక్తులకు సత్వర,సుదర్శనం కల్పించాలని సూచించారు. కాగా బ్రహ్మోత్సవాలకు వచ్చే లక్షలాది మంది భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్య కల్పించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆలయానికే కాకుండా పాలకులకు కూడా ప్రతిష్టాత్మకం అని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఈ ఉత్సవాలకు ఈ ఏడాది సుమారు 3లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తూ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. భారీ ఎత్తున దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు నెలల నుంచి తాము అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించామన్నారు.ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఇక వివిధ శాఖల నుంచి కావాల్సిన సదుపాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చారు.ఈ మేరకు వివిధ శాఖలకు కలెక్టర్ సూచించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సామాన్యభక్తుల దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గతానుభవాలతో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. శివరాత్రి ఏదో దేవుని పండగ కాదన్నారు.ఇది అందరి పండగ అని తమ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు.సామాన్య భక్తుల దర్శనాలకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఏ రోజు కా రోజు స్థానిక అధికారులు పనులను సమీక్షించుకోవాలని సూచించారు.మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనాలు, ఇక 12రోజుల పాటు పట్టణంలో జరిగే ఉత్సవాల్లోరథోత్సవం, కళ్యాణోత్సవం,గిరి ప్రదక్షిణల్లో భక్తుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.గతానుభవాలను దృష్టిలో పెట్టుకొని వాటిని అధిగమించుటకు చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్,పంచాయతీరాజ్,ఆర్‌అండ్‌బి,ఇరిగేషన్, విద్యుత్ శాఖలు వచ్చే భక్తులకు పారిశుద్ధ్యం, మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక భద్రత విషయంలో పోలీసులు రాజీ పడకూడదన్నారు.వాహనాల మళ్ళింపు, పార్కింగ్ సదుపాయాలపై దేవస్థానంతో పోలీసులు సమన్వయంతో పని చేయాలన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్, పోలీస్ తదితర సంబందిత శాఖల సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు.బాల్య వివాహాలుజరగకుండా ఐసిడియస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ శివరాత్రిలో లింగోద్భవ అభిషేక దర్శనం, మహాశివరాత్రి పర్వదినాన దర్శనాలు అత్యంత ప్రాధాన్యత కల్గి ఉన్నాయన్నారు. ఆర్‌టిసి అధికారులు భక్తులకు సరిపడ్డ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల నుంచి భక్తులకు అత్యధికంగా తరలించుటకు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఎపోలీసులు, దేవస్థానం సమన్వయంతో పని చేసి శేహభాష్ అనిపించుకోవాలని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సూచించారు. ముఖ్యంగా వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ జరిగేటట్లు చూడాలి. అలాగే ఆలయ సిబ్బంది, అధికారులు గుర్తింపు కార్డులను జారి చేయాలన్నారు. పాస్ లేని వారిని ఎలాంటి పరిస్థితిలో అనుమతించేది లేదన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తిచూపుతున్న పారిశ్రామికవేత్తలు

## -ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబరిచారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మార్చి 3,4 తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టెమెంట్ సదస్సుకు సంబంధించిన సన్నాహాక సమావేశం మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి అమర్నాథ్ బుధవారం స్థానిక సర్క్యూట్‌హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర ్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌తో సత్సంబంధాలు కలిగిన వివిధ దేశాల అంబాసిడర్లు, 49 దేశాలకు చెందిన ప్రతినిధులు, అసోదామ్, ఫిక్కీ, సిఐఐ, నాసా ్కమ్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారని తెలిపారు. ఎపిలో పారిశ్రామిక రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతోందన్న విషయాన్ని రాష్ట్రానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, ఈ సదస్సుకు హాజరైన ప్రతినిధులకు వివరించారని, ఎపిలో ఉన్న వనరుల గురించి అతిధులకు తెలియజేశారని, దీంతో ఆంధ్రప్రదేశ్‌పై వారికున్ననమ్మకం మరింత బలపడిందని, దేశంలో 8వ అతిపెద్ద రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు సుముఖత వ్యక్తం చేశారని మంత్రి వివరించారు. జిఎస్పీడీలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని, గత ఏడాది 19 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించిందని, నీతి అయోగ్ వంటి సంస్థ ఆంధ్రప్రదేశ్‌ల్లో పారిశ్రామిక విధానాన్ని అభినందిస్తోందన్న విషయాన్నిముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వివిధ దేశా ప్రతినిధులకు తెలియజేశారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వనరులను వినియోగించుకోవాలన్నది ప్రభుత్వ విధానమని, సన్నాహక సమావేశానికి హాజరైనప్రజలకు ముఖ్యమంత్రి తెలియచేసారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 75 శాతం మంది వర్కింగ గ్రూపు ఉందని, బ్రాండిక్స్, అపాచీ వంటి కంపెనీలలో 70శాతం మంది మహిళలలు పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వెల్లడించినట్టు ఆయన తెలిపారు.

రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకువచ్చేందుకు పరిశ్రమల శాఖ ప్రయత్నిస్తుందని చెప్పారు. దేశంమొత్తం మీద 11 ఇండస్ట్రియల్ కారిడార్లు ఉండగా, ఇందులో మూడు కారిడార్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం, ఎపికి కలిసి వచ్చే అంశమని, ఇందులో 49 వేల ఎకరాల భూమిపరిశ్రమల ఏర్పాటుకు సిద్దం చేసామని, పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరు ముందుకు వచ్చినా, మౌలిక సదుపాయాలతోపాటు, అనుమతుల మంజూరులో ప్రభుత్వం సరళంగా వ్యవహరిస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 13 రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను వివిధ దేశాల ప్రతినిధులకు వివరించామని, పిసిపిఐఆర్, ఫార్మా, టూరిజం రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి మంచి అవకాశం ఉన్నట్టు అంబాసిడర్లు తెలియచేసామని చెప్పారు. 97.4 కిలోమీటర్ల పరిధిలో పోర్టులు, ఫిసింగ్ హార్బర్‌ల నిర్మాణానికి తీసుకుంటున్న చర్యల గురించి పారిశ్రామిక వేత్తలకు తెలియచేసామని చెప్పారు.



# సీతారామన్ మరో రికార్డు, ఎక్కువగా వాడిన పదాలు ఇవే




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రెజెంటేషన్ సందర్భంగా ఆమె మరో రికార్డు క్రియేట్ చేశారు. వరుసగా ఐదోసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించిన ఆమె ఈ సారి బడ్జెట్‌ను కేవలం 87 నిమిషాల్లో అంటే గంటా 27 నిమిషాల్లో ముగించారు. తద్వారా అతి తక్కువ సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును క్రియేట్ చేశారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం 2023-24 బడ్జెట్‌ను దాదాపు 16236 పదాలతో అతి చిన్న బడ్జెట్ ప్రసంగం చేశారు. సాధారణంగా కనీసం 2 గంటల పాటు జరిగే బడ్జెట్ ప్రసంగాలలో ఇది అతి చిన్నది.

**భారతదేశ చరిత్రలో అతి ఎక్కువ, తక్కువ బడ్జెట్ ప్రసంగాలు**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2020 బడ్జెట్ ప్రసంగంలో 2 గంటల 42 నిమిషాల పాటు ప్రసంగించారు. ఇది బడ్జెట్ ప్రసంగాల చరిత్రలో సుదర్ఘ్షమైనది. వ్యవధిపరంగా సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును సీతారామన్ సొంతం చేసుకున్నారు. భారత్ తొలి మహిళా ఆర్థిక మంత్రి సీతారామన్, 2019లో తన తొలి బడ్జెట్ ప్రసంగంలో, 2 గంటల 17 నిమిషాలు మాట్లాడారు. ఇంకా రెండు పేజీలు మిగిలి ఉన్నప్పటికీ, అస్వస్థతకు గురై తన ప్రసంగాన్ని కుదించుకుని ప్రసంగంలో మిగిలిన భాగాన్ని చదివినట్లుగా పరిగణించాలని ఆమె స్పీకర్‌ను కోరారు.

ఆ తర్వాత ఫిబ్రవరి 1, 2020న 2020-21 కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ 2 గంటల 42 నిమిషాల పాటు ప్రసంగించి తన రికార్డును తానే బద్ధలుకొట్టారు. 2021లో ఆమె గంటా 50 నిమిషాల పాటు ప్రసంగించారు.

ఇక మాజీ ఆర్థిక మంత్రి జస్వంత్ సింగ్ తన 2003 బడ్జెట్ ప్రసంగంలో 2 గంటల 13 నిమిషాల పాటు ప్రసంగించారు.

మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తన 2014 బడ్జెట్ ప్రసంగంలో 2 గంటల 10 నిమిషాల పాటు ప్రసంగించారు.

పదాల గణనపరంగా, 1991లో మన్మోహన్ సింగ్ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేశారు. ప్రసంగంలో 18,650 పదాలు ఉన్నాయి.

కాగా రానున్న ఎన్నికలు, మోడీ సర్కార్‌కు చివరి బడ్జెట్ కావడంతో పన్ను చెల్లింపుదారులకు భారీ ఊరట కల్పించారు. అలాగే వేతన జీవుల ఆదాయ పన్నుల ట్యాక్స్ శ్లాబ్స్ లో మార్పులు తీసుకొచ్చారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రసంగంలో పన్ను, అభివృద్ధి, రాష్ట్రాలు, ఆదాయం, ఆర్థిక పదాలు ఎక్కువగా ఉపయోగించగా, పన్ను అనే పదాన్ని ఎక్కువగా 51 సార్లు, అభివృద్ధ 28 సార్లు, రాష్ట్రాలు 27 సార్లు, ఆదాయం 26 సార్లు, ఫైనాన్స్ అనే పదాన్ని 25 సార్లు ఉపయోగించారు.

# 'మహిళా సమ్మాన్ పత్ర'

## నారీ లోకం కోసం అధిక వడ్డీరేటు పథకం




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలోని మహిళల సేవింగ్స్ పెంచేందుకు మహిళా సమ్మాన్ పత్రను తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిపై వడ్డీ రేట్లు అత్యధికంగా 7.5శాతం అందిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. రెండేళ్ల కాలానికి ఈ పథకం అందుబాటులో ఉంటుంది. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో డిపాజిట్ 7.5శాతం స్థిర వడ్డీ ఉంటుంది. గరిష్టంగా రూ.2 లక్షల వరకు ఈ పథకంలో డిపాజిట్ చేయొచ్చు. పాక్షిక మినహాయింపులకు అవకాశం ఉంటుంది. దీనికి తోడు దేశంలో 50 టూరిజం ప్రాంతాలను అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి యేటా రూ.10వేల కోట్లను వెచ్చించనున్నట్లు వెల్లడించారు. ఎనర్జీ ట్రాన్సిషన్ కోసం రూ.35వేల కోట్లు, బ్యాటరీ నిల్వ కోసం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌లు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం జోడింపులను నిర్మలమ్మ ప్రకటించారు.

కేంద్ర బడ్జెట్లో నిర్మలా సీతారామన్ సీనియర్ సిటిజన్లకు పెద్ద ఊరట ప్రకటించారు. దీని ప్రకారం డిపాజిట్ గరిష్ట పరిమితిని రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచారు. ఇదే క్రమంలో ఆర్థిక లోటు గురించి ప్రస్తావించారు. 2024 ఆర్థిక సంవత్సరానికి డిజిపిలో ఆర్థిక లోటు 5.9 శాతంగా ఉంటుందని నిర్మలమ్మ వెల్లడించారు. దీనికి తోడు 2025-26 నాటికి ద్రవ్యలోటు లక్ష్యం 6.5శాతం కంటే తక్కువగా ఉండనున్నట్లు తన ప్రసంగంలో వెల్లడించారు. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పరిమితిని కూడా కేంద్రం సవరించింది. ఇప్పుడున్న 4.5 లక్షల నుంచి రూ.9 లక్షలకు పెంచారు. జాయింట్ అకౌంట్ కలిగిన వారికి ప్రస్తుతం ఉన్న రూ.9 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచారు. ఈ పథకంపై ప్రస్తుతం 7.10 శాతం వడ్డీ లభిస్తుంది.



# పన్ను రాబడులు పెంచేందుకు కొత్తబడ్జెట్ కసరత్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్‌లో పన్నురాబడులు పెంచేందుకు చేస్తున్న కసరత్తులు పెరిగినట్లు కనిపిస్తోంది. స్థూలంగా పన్నురాబడులు అంచనా బడ్జెట్‌లో 33,60,858 కోట్లవరకూ ఉంటాయని అంచనావేసారు. ఈ మొత్తంలోకార్పొరేట్ పన్ను 9,22,675 కోట్లుకాగా ఆదాయపు పన్నుల రూపంలో మొత్తం9,00,575 కోట్లవరకూ వసూలవుతోంది. ఇక సంపదపన్ను ఎంతమాత్రం లేదు. కస్టమ్స్ సుంకాలరూపంలో 2,33,100 కోట్లు సమకూరుతుందని అంచనావేసారు. ఇకకేంద్ర ఎక్సైజ్‌సుంకాలరూపంలో మొత్తం 3.39 లక్షలకోట్లుగా ఉంటుందని తేలింది. ఇక సేవలపన్నుద్వారా ఈ సారి అతితక్కువ మొత్తంగా అంచనాలునానయి. గత సవరించిన అంచనాల్లో వెయ్యికోట్లవరకూ ఉంటే ఈసారి అంచనా బడ్జెట్‌లో కేవలం 500 కోట్లు మాత్రమే ఉంటుందనిఅంచనా. జిఎస్‌టి రూపంలో ఇప్పటివరకూఏ 9,56,600 కోట్లవరకూ సమకూరుతుందని అంచనావేసారు. ఈ మొత్తంలో సిజిఎస్‌టి 8,11,600 కోట్లుకాగా ఐజిఎస్‌టి పరంగా మొత్తం సిజిఎస్‌టిలోనే చూపించారు. ఇక పరిహారం సెస్సు రూపంలో 1.45 లక్షలకోట్లుగా ఉంటుందని అంచనా. కేంద్రపాలిత ప్రాంతాలనుంచి పన్నులరూపంలో 8408 కోట్లుగా ఉంటుందని అంచనా. ఇక ఎన్‌సిసిఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్‌లకు 870 కోట్లు బదలాయిస్తారు. ఇక రాష్ట్రాలవాటా కింద సర్దుబాట్లు 10,21,448 కోట్లవరకూ ఉంది. ఇక కేంద్రానికి నికర పన్ను రాబడులు 23,30,631కోట్లుగా ఉంటుందని పన్నేతర రాబడులు 3,01,650 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. ఇక వడ్డీలరపంలో రాబడులు 24,820 కోట్లు, డివిడెండ్లు లాభాలరూపంలో 91వేలు, బాహ్య గ్రాంట్ల రూపంలో 2135 కోట్లు, ఇతర పన్నేతర రాబడులు 1,81,832కోట్లు కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి వచ్చే రాబడులు 2313 కోట్లుగా ఉంటుందని అంచనా. ఇక మూలధన రాబడుల పరంగా చూస్తే నాన్‌డెట్‌రాబడులు రుణాల రికవరీలు, అడ్వాన్సులు వంటివి 23 వేలు కోట్లుకాగా నాన్‌డెట్ రసీదులు కింద 84 వేలకోట్లువరకూ అందను న్నాయి. ఇక ఇతర రాబడులపరంగా మూలధన రాబడుల్లో 61 వేల కోట్లరూపాయ లుంటాయని అంచనాలు వేసారు. డెట్ రాబడుల పరంగాచూస్తే 17,98,604 కోట్లుగా ఉంది. మొత్తం మూలధన రాబడులు కలుపుకుంటే బడ్జెట్‌లో 18,82,603 కోట్లుగా ఉంది. ఇక మూలధన రాబడులు మొత్తంగాచూస్తే బడ్జెట్‌లో 45,14,884 కోట్లుగాచూపించారు.




# విద్యుత్ రంగానికి రూ.35 వేల కోట్లు

- కరెంటు పంపిణీ కోసం రూ.38 వేల కోట్లు
- విద్యుత్ సంస్థల పెట్టుబడి రూ.60,805 కోట్లకు పెంపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర 2023-24 వార్షిక బడ్జెట్‌లో విద్యుత్ వ్యవస్థను పటిష్టపరచే దిశగా నిర్ణయించింది. అంతేకాకుంగా ప్రత్యమ్నాయ ఇంధన వనరులపై ప్రధాన దృష్టి సారించనుంది. దేశంలో క్లీన్ ఎనర్జీని వేగవంతం చేసేందుకు దోహదపడే దిశగా ఈ బడ్జెట్‌కు రూపకల్పన చేసినట్లు ప్రకటించింది. రానున్న ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ సంస్థల మొత్తం పెట్టుబడిని సుమారు 15 శాతం పెంచాలని నిర్ణయించింది. ఈ నేపధ్యంలో ఈ ఎనిమిది ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల్లో 60,805.22 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెంచనుంది. దేశ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి ఇందులో భాగంగా విద్యుత్ రంగానికి 35 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే బడ్జెట్‌లో రహిత వృద్ధిపై దృష్టి సారించింది. పునరుత్పాదక ఇంధన రంగంలో 20,700 కోట్ల రూపాయల మ ఏర పెట్టుబడులు, నేషనల్ హైడ్రోజన్ గ్రీన్ మిషన్‌కు 19,700 కోట్ల రూపాయల మేర కేటాయింపులు జరిపింది. స్థిర మైన, ఇంధన సమర్థవంతమైన వాహన స్క్రాపేజ్ పాలసీకి సంబంధించిన నిబంధనలు అమలు చేయడానికి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించింది. వీటితో పాటు ఏడాదికి అర్బన్ ఇన్‌ఫ్రా ఫండ్ కింద 10 వేల కోట్ల రూపాయలు, గోబర్ధన్ పథకం కింద 200 బయో గ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. ఈ పథకంలో భాగంగా 500 నూతన వ్యర్థాల నుండి వెల్త్ ప్లాంట్లను అందుబాటులోకి తీసుకురానుంది. వీటితో పాటు లడాఖ్‌లో 13 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది. లడఖ్ నుండి పునరుత్పాదక శక్తిని తరలించడం, గ్రిడ్ ఏకీకరణ కోసం అంతరాష్ట్ర ప్రసార వ్యవస్థ నిర్మాణం కోసం ప్రతిపాదిత పెట్టుబడిని సమకూర్చనుంది. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు గాను ఈ బడ్జెట్‌లో 38 వేల కోట్ల రూపాయలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. క్రెడిట్ గ్యారంటీ స్కీమ్‌లో 9 వేల కోట్ల ఇన్ఫ్యూషన్, తక్కువ క్రెడిట్ ఖర్చులతో కలిపి మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ రంగానికి అవసరమైన ప్రోత్సాహం, సౌలభ్యం, హేతుబద్ధీకరణ, డిజిటలైజేషన్‌కు ప్రాధాన్యతన ఇవ్వనుంది. అలాగే ఎలక్ట్రికల్ బ్యాటరీలపై మరో ఏడాది పాటు సబ్సిడీల పొడిగింపు ప్రకటనలో పాటు, బ్యాటరీల కోసం లిథియం-అయాన్ సెల్‌లపై రాయితీ సుంకాన్ని మరో సంవత్సరం కొనసాగించాలనే నిర్ణయం తీసుకుంది. అలాగే స్థానిక సంస్థలు, వ్యక్తులతో సహా అన్ని స్థాయిల్లో హరిత మరియు స్థిరమైన పద్దతులను పెంపొందించడానికి పర్యావరణ పరిరక్షణ చట్టం క్రింద గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెడుతోంది. కాగా 8,300 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ మద్దతుతో 13 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని తరలించే ట్రాన్స్ మిషన్ లైన్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం 20,700 కోట్ల రూపాయలు అవుతుందని అంచనా. ఇది గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, వాటి అభివృద్ధికి ఊతం ఇవ్వనుంది.



# బడ్జెట్‌లో అనుబంధ, రైతు సంక్షేమానికి పెద్దపీట

- సాగుకు రూ.1.75 లక్షల కోట్ల కేటాయింపు
- వ్యవసాయ రుణాలకు రూ.20 లక్షల కోట్లు
- ఎరువుల సబ్సిడీ రూ.1.75 లక్షల కోట్లు
- పిఎం కిసాన్ రూ.60 వేల కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని 20 లక్షల కోట్ల రూపాయలకు పెంచుతూ ఆ మేరకు కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్‌లో కేటాయింపు కంటే 2 లక్షల కోట్ల రూపాయలు ఎక్కువ కావడం విశేషం. ఆ బడ్జెట్‌లో వ్యవసాయ రుణాలకు 18 లక్షల కోట్ల రూపాయలను కేటాయిం చింది. అంటే ఈసారి దాదాపు క్రెడిట్ టార్కెట్ 11.11 శాతం మేర పెరిగింది. ఇందులో పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఇచ్చింది. అంతేకాకుండా స్వల్పకాల పంట రుణాలను 7 శాతం వడ్డీ రేటుకే రైతులకు అందచేయనుంది. సన్న, చిన్నకారు రైతుల కోసం తనఖా లేని రుణ పరిమితిని 1 లక్ష రూపాయల నుండి 1.6 లక్షల రూపాయలకు పెంచింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన వ్యవసాయ పెట్టుబడి పథకానికి బడ్జెట్‌లో 60 వేల కోట్ల రూపాయలు, మత్స్య శాఖకు 6 వేల కోట్ల రూపాయలు కేటాయించింది. అదేవిధంగా వ్యవసాయం కోసం ప్రత్యేకంగా డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉంది. రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వీటిని అభివృద్ధి చేయనుంది. అంతేకాకుండా దీనికి సంబంధించిన సమాచారాన్ని రైతులకు అందించేలా మౌలిక సదుపాయలను అభివృద్ధి చేయనున్నట్లు బడ్జెట్ సందర్భంగా ప్రకటించింది.

**చిరుధాన్యాల కేంద్రంగా భారత్**

భారత్‌ను చిరు ధాన్యాల కేంద్రంగా మార్చనున్నట్లు ప్రకటించింది. చిరుధాన్యాలకు ప్రోత్సహం కల్పిస్తూనే, తద్వారా ఆహార భద్రత, రైతు సంక్షేమం కూడా సాధ్యపడుతుందని భావిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సెంటర్‌ను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చనున్నట్లు ప్రకటించింది. తద్వారా శ్రీఅన్న సాగు కోసం మేలైన పద్దతులతో సహా, ఇతర పరిశోధనలకు ప్రోత్సాహం లభించనుంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కోటి మంది రైతులకు సహాకరం ఇవ్వనుంది. ఇందు కోసం 10 వేల బయో ఇన్‌పుట్ రీసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది.

**ప్రత్యామ్నాయ ఎరువుల కోసం పిఎం ప్రణామ్**

ఇక ప్రత్యామ్నాయ ఎరువుల వాడాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పీఎం ప్రణామ్ పధకాన్ని ప్రకటించింది. దీంతో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. ఎరువుల సబ్సిడీ కోసం 1.75 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది 2022-23 వార్షిక బడ్జెట్ కేటాయింపుల కన్నా తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎరువుల సబ్సిడీ 2.3 లక్షల కోట్ల రూపాయలు కేటాయించగా, 2023-24 వార్షిక బడ్జెట్‌లో 25 శాతం మేర తగ్గింది. ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల ధరలు తగ్గనున్న నేపధ్యంలో దేశీయంగా వాటి ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేసింది. ఇందువల్లే వీటికి ఇచ్చే సబ్సిడీలను కొత్త బడ్జెట్‌లో తగ్గించింది.



**వ్యవసాయ అంకుర సంస్థలకు ప్రత్యేక నిధి**

ప్రధానంగా అగ్రికల్చర్ యాసిటరేటర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అగ్రి స్టార్టప్స్‌ను (వ్యవసాయ రంగంలో అంకుర సంస్థలు) ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. యంగ్ ఎంట్రప్రెన్యూర్స్‌ను ప్రోత్సహించేందుకు ఈ ఫండ్‌ను ప్రారంభిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో అగ్రి స్టార్టప్స్‌ను ఏర్పాటు లక్ష్యమే ముఖ్య ఉద్దేశ్యం. అలాగే సమ్మిళిత వృద్ధి, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాక్చర్ ఫర్ అగ్రికల్చర్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్‌మెంట్, గ్రీన్ గ్రోత్, ఫైనాన్షియల్ సెక్టార్ సామర్థ్యాన్ని వెలికితీయడం వంటి అంశాలు ప్రాధాన్యంగా ఈ వార్షిక బడ్జెట్‌లో తీసుకొచ్చింది.

**మత్స్యకారులకు రూ.6 వేల కోట్లు**

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందుకు బడ్జెట్‌లో 6 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. తద్వారా మత్స్యకారులు, విక్రేతలు, ఈ రంగంలోని సూక్ష్మ, చిన్న మత్స్య పరిశ్రమలకు ప్రోత్సాహం అందించనుంది.

**పత్తి అధిక దిగుబడి పెంచేలా చర్యలు**

అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా ఇతర దేశాలకు ధీటుగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేయనుంది. ఇదే సమయంలో పత్తి దిగుబడిని కూడా అధికంగా పెంచేందుకు చర్యలు చేపట్టనుంది. ఇందులో భాగంగా నాణ్యమైన పత్తి దిగుబడిని పెంచేందుకు క్లస్టర్ ఆధారిత, వాల్యూ చైన్ విధానాన్ని తీసుకురానుంది. ఇందుకుగాను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిని అవలంబించనున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా రైతు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమన్వయం కలిగించేలా ఏర్పాట్లు చేయనుంది. అంతేకాకుండా క్రాప్ ఇన్‌పుట్‌లతో పాటుగా, మార్కెట్‌తో అనుసంధానంతో సహా ఇతర అదనపు సహకారం తద్వారా సాధ్యపడుతుందని కేంద్రం స్పష్టం చేసింది.

**ఆత్మనిర్భర్ హార్టీకల్చర్**

దేశ వ్యాప్తంగా ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు కొత్తగా ఆత్మనిర్భర్ హార్టికల్చర్ క్లీన్ ప్లాంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అమలు చేసేందుకు గాను 2,200 కోట్ల రూపాయలను కేటాయించింది. ఆత్మనిర్భర్ హార్టికల్చర్ కీన్ ప్లాంట్ పథకం ద్వారా వ్యాధి నిరోధకత, నాణ్యత కలిగిన ప్లాంటింగ్ మెటీరియల్‌ను రైతులకు అందించనుంది.

**సహాకార వ్యవస్థ బలోపేతం**

సహాకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్రం చర్యలు చేపట్టింది. రైతాంగానికి వివిధ సేవలు అందించేలా దేశంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాలను తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించింది. ఈ సహాకార సంఘాలను బహుళ ఉపయోగ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు, వారి సంక్షేమం నిమిత్తం కేంద్రం ఈ బడ్జెట్‌లో సహాకార వ్యవస్థ ఆధారిత ఆర్థిక నమూనాను ప్రతిపాదించింది. ఇందుకోసం దేశంలోని 63 వేల ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘాలను (పిఎసిఎస్) కంప్యూటరీకరణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ కంప్యూటరీకరణ పనులకు గాను బడ్జెట్‌లో 2,516 కోట్ల రూపాయలను కేటాయించింది.

# ఫిన్‌టెక్ సేవలు, డిజిలాకర్ విస్తరణ




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర బడ్జెట్‌లో ఈసారి 13 రకాల సేవలకు పాన్‌కార్డును గుర్తింపుగా నిర్ణయించారు. ఫిన్‌టెక్ సేవలు, చిన్న మధ్యతరహా పరిశ్రమ వర్గాలకు అందుబాటులోకి డిజిలాకర్‌సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌వెల్లడించారు. ఫిన్‌టెక్‌సర్వీసులకోసం కెవైసి నోయువర్ కస్టమర్‌సేవలు మరింత సరళతరం చేయనున్నాం. ఇందులోభాగంగా ఆర్థికసేవలు అందించే సంస్థలకు ఆధార్, పిఎం జన్‌ధన్‌యోజన, విడియోకెవైసి ఇండియా స్టేక్, యుపిఐ వివరాలను డిజిలాకర్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. వీటివల్ల ఆర్థికసేవలు మరింత త్వరగా పౌరులకు అందుతాయని నిర్మలా సీతారామణ్ ప్రకటించారు. కెవైసి వివరాలు బయటకు పొక్కకుండా అప్రమత్తం కావాల్సిన బాధ్యత సదరు సంస్థలకు ఉంటుందని, వాటిభద్రతకు ఆయా సంస్థలే బాద్యత వహించాలని సూచించారు. డిజిలాకర్ వినియోగంతో ఆర్థికసేవలకు సంబంధించిన వ్యవహారాలు మరింత సులభంగా జరిగిపోతాయి. అటు ఆర్థికసంస్థలు, ఇటు వినియోగదారుల సమయం ఆదా అవుతుంది. చిన్న మధ్యతరహా పరిశ్రమలు, పెద్ద వ్యాపారాలు స్వచ్ఛందసంస్థల అవసరాలకు అనుగుణంగా డిజిలాకర్‌సేవలు అందుబాటులోకి తెస్తామని దీనివల్ల అధికార వర్గాలు నియంత్రణాసంస్థలు బ్యాంకులు వ్యాపార నిర్వాహకులు తమకు అవసరమౌఐన సేవలను దానిద్వారా పొందవచ్చని అన్నారు. ప్రభుత్వ గణాంకాలప్రకారం 14.6 కోట్లమందికిపైగా ప్రజలు డిజిలాకర్‌సేవలు అందుకుంటున్నారు. ఆధార్, పాలసీ డాక్యుమెంట్లు, పాన్‌కార్డు, ధృవీకరణపత్రాలు, బీమా పాలసీలు ఇలా అనేక ముఖ్యపత్రాలు డిజిలాకర్‌లో అందుబాటులో ఉంటున్నాయి. తాజా నిర్ణయం ద్వారా డిజిటల్ ఇండియా దిశగా ప్రభుత్వం అడుగులువేసినట్లయింది. భారత్‌లో కృత్రిమమేధ, భారత్‌కోసం కృత్రిమ మేధ విజన్‌ను సాకారం చేయడంకోసం అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కోసం మూడు ఎక్స్‌లెన్స్ సెంటర్లను ఏర్పాటుచేయనున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు. 5జి అప్లికేషన్ల తయారీకి ఇంజనీరింగ్ సంస్థల్లో 100 ప్రయోగశాలలు ఏర్పాటుచేయడంతోపాటు స్టార్టప్‌లకు ప్రత్యేక ప్రోత్సాహం అందించడంతో రిస్క్ తగ్గించేందుకు కృషిచేయనున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు.

# మైఖేల్ జస్ట్ బిగినింగ్ మాత్రమే: సందీప్ కిషన్

హీరో సందీప్ కిషన్ రొమాంటిక్ యాక్షన్ ప్యాక్డ్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ మైఖేల్.. రంజిత్‌జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యంశ కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీనన్ నటిస్తున్నారు.. కరణ్‌సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి, శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నాయి..ఈనెల 3న ఈచిత్రం విడుదల కానుంది..



ఈసందర్భంగా ప్రీపిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర వ్యహించారు.. కార్యక్రమంలో నాచురల్‌స్టార్ నాని మట్లాడుతూ, మైఖేల్ టీజర్ ,ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు. కొత్తఒరవడి వసో్తందని పిస్తోందనాౖను. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. సందీప్ కిషన్‌లో కష్టం, ప్రతిభ నిరంతరం కన్పించిందన్నారు. అదృష్టం కన్పించలేదన్నారు. మైఖేల్‌తో అది మొదలవు తుందని అన్పిస్తోందన్నారు. సందీప్ కిషన్ మాట్లాడుతూ, నాని నేను కెరీర్ బిగెనింగ్ మంచి స్నేహితులమని పేర్కొన్నారు. ట్రైలర్‌కు టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇది చాలా ఆనం దంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రంజిత్ జయకోడి, రుణ్ సందేశ్, దివ్యాంక కౌశిక్, నిర్మాత భరత్‌చౌదరి, నిర్మాత పుస్కూర్ రామ్మోహన్‌రావు, అభిషేక్ అగర్వాల్, అనిల్ సుంకర, టీజీ విశ్వప్రసాద్, వివేక్ చోటాకెనాయుడు, నందిని రెడ్డి తదితరులు మాట్లాడారు.

## ఘనంగా 'ప్రేమదేశం' ప్రీరిలీజ్ ఈవెంట్

1996 లో టుబ, వినీత్ అబ్బాస్ నటించిన చిత్రం ప్రేమదేశం.. అందరికీ గుర్తుండే ఉంటుంది. చాలా కాలం తర్వాత అదే టైటిల్‌తో వస్తున్న ప్రేమదేశం సినిమాకు మణిశర్మ సంగీతం అందిస్తున ఆరను.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని ఈచిత్రం ఫిబ్రవరి 3న విడుదల విడుదల



చేయను న్నారు. ఈచిత్రాన్ని సిరి క్రియేటివ్ వర్క్స్ పతాకంపై శ్రీకాంత్ సిద్ధమ్ దర్శకత్వం వహిస్తున్నారు.. యువ ప్యాషనేట్ ప్రొడ్యూసర్ శిరీష సిద్ధమ్ నిర్మిస్తున్నారు.రఘు కల్యాణ్ రెడ్డి, రాము అసోసియేట్ ప్రొడ్యూసర్లుగా ఉన్నారు.. కమల్, కిరణ్, రూపా , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తు న్నారు.. ఈచిత్రంలో అలనాటి తార మధుబాల ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. తాజా ఇచత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, హిట్ 2 దర్శకుడు శైలేష్ కొలను, బ్యూటిఫుల్ యాక్ట్రెస్ మదుబాల తదితరులు పాల్గొన్నారు. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ సిద్ధం మాట్లాడుతూ, ఈచిత్రం కోసం అందరూ కష్టపడి పనిచేశారన్నారు. ఈచిత్రంలో మధుబాల నటిం చటం ఒకఎతని అన్నారు. ప్రొడ్యూసర్ శిరీష, అసోసియేట్ ప్రొడ్యూసర్స్ రఘు కళ్యాణ్‌రెడ్డి, హీరో త్రిగుణ్, మరో నటుడు శివ, నటుడు అజయ్, హీరోయిన్ మాయ తదితరులు ప్రసంగించారు.

## 'దళపతి 67' స్టార్టయ్యింది..

ప్రస్తుతం కోలీవుడ్ సినిమా వద్ద మాత్రమే కాకుండా సౌత్‌ఇండియ సినిమా వద్ద కూడ భారీ అంచనాలు ఉన్న సెన్సేషనల్ కాంబో ఏదన్నా ఉంది అంటే ఆ చిత్రం ఇళయ దళపతి మరియు దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో చేసిన సినిమా కాగా ఈచిత్రం విజయ్ కెరీర్‌లో 67వ



సినిమాగా రాబోతోంది.. అయితే ఈసినిమా నుంచి తాజాగా మేకర్స్ వరుసగా క్యాస్టింగ్‌కు సంబంధించి అప్‌డేట్స్ రవీల్ చేయటం ఆసక్తిగా మారింది. మరి ఇదిలా ఉండగా ఈసినిమా నుంచి ఇంకో అనౌన్స్‌మెంట్ అయితే చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ప్రముఖ హీరోయిన్ త్రిష కృష్ణన్. దాదాపు 14 ఏళ్ల తర్వాత విజయ్‌తో ఆమె కన్పించనుంది.. దీంతో ఈసినిమాపై మరింత హైప్ స్టార్టయ్యింది.

## మరో భారీ సినిమా రిలీజ్‌కు ప్లాన్

ప్రస్తుతం మన బాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా ఇపుడు పలు సినిమాల్లో బిజీగా ఉండగా ఈ చిత్రాలతో పాటుగా తాను తెలుగు స్టేట్స్‌లో పలుచిత్రాలు డిస్ట్రిబ్యూషన్ కూడ చేస్తాడన్న సంగతి తెలిసిందే.. మరి అలా గత ఏడాది నితిన్ చేసిన విక్రమ్. .చిత్రం సెన్సేషనల్ హిట్ అయ్యి భారీ లాభాలు కూడ తెచ్చిపెట్టింది. మరి ఇదిలా ఉండగా, ఇపుడు నితిన్ మరో భారీ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నట్టుగా అనౌన్స్‌చేశారు.. మరి ఈచిత్రం కన్నడ నుంచి భారీ అంచనాలు నడుమ వస్తున్న కబ్జా కాగా ఈ చిత్రంలో ఉపేంద్ర హీరోగా నటించారు. సుదీప్ కీలకపాత్రలో నటించారు. ఈచిత్రాన్ని తాను తమనబ్యానర్ రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఎన్ సినిమాస్‌తో రిలీజ్ చేసు్తన్నట్టుగా తెలిపారు. ఈ భారీ చిత్రం ఈ మార్చి 17న రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని దర్శకుడు ఆర్.చంద్రు తెరకెక్కించగా రవి బస్సర్ సంగీతం అందించారు.

## 'ఇండియన్ 2' సెట్స్ నుంచి స్టైలిష్ కమల్



లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా నటించిన చిత్రం విక్రమ్.. సెన్సేషనల్ హిట్ కావటంతో నెక్ట్స్ రాబోయే భారీ చిత్రం ఇండియన్ 2 పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి.. మావెరిక్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న ఈ భారీ సినిమా షూటింగ్ ఇపుడు ఫుల్‌స్వింగ్‌లో జరుగుతోంది.. ప్రస్తుతం తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది.. మరి లేటెస్ట్‌గా ఈసినిమా సెట్స్ నుంచి కమల్ లేటెస్ట్ లుక్ బయటకు వచ్చి వైరల్ అవుతోంది.. మరితన సె ్పషల్ చాపర్ నుంచి బయట కన్పిస్తున్న కమల్ మంచి స్టైలిష్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు. దీంతో ఈ ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.. ఈచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున ఆనరు. లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తోనిర్మాణం వహిస్తోంది.

## 'మహేష్‌బాబు 28' భారీ ఓటిటి డీల్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా, మాటల మాంత్రి కుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్నుత్న భారీ యాక్షన్ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. మహేష్ కెరీర్‌లో ఈసినిమా 28వ సినిమాగా రూపొందుతోంది.. దీనిపై భారీ హైప్ కూడ ఉంది.. అయితే ఈసినిమా సినిమా నుంచి ఓ హాట్ టాపిక్‌గా నిలిచింది.. ఈచిత్రానికి భారీ ఓటిటి డీల్ అయితే దిగ్గజ ఓటిటి సంస్థ నెట్‌ఫ్లిక్స్ నంఉచి వచ్చినట్టుగా తెలుస్తోంది. దీపిపై అసలు క్లారిటీని ఇపుడు మేకర్స్ నుంచి వచ్చింది. ఈచిత్రం నెట్‌ఫ్లిక్స్ నుంచి అన్ని భాషల్లో 80 కట్లో ఆఫర్ వచ్చిన మాట నిజమేనని అన్నారు.. ఈచిత్రానికి నెట్‌ఫ్లిక్స్ తో మేకర్స్ భారీ డీల్ క్రేజ్ అయ్యింది. ఈచిత్రం థియేట్రికల్‌గా రిలీజ్ అయిన 50 రోజల తర్వాత అందుబాటులోని వస్తుందని కన్ఫర్మ్ చేశారు.

## సార్వతీశం, జశ్వీక జంటగా... తెలుసా మనసా ఫస్ట్‌లుక్ విడుదల

కేరింత ఫేం పార్వతీశం హీరోగా, అశ్విక్ హీరోయిన్‌గా శ్రీ బాలాజీ పిక్చర్స్, బ్యానర్‌పై వైభవ్ దర్శకత్వంలో వర్షా ముందాడ మాధవి నిర్మిస్తున్న చిత్రం తెలుసా మనసా.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే చిత్రమిది.. ఓ గ్రామంలో బెలూన్స్ అమ్ముకునే యువకుడు ఆ ఊళ్లో పనిచేసే అసిస్టెంట్ సుజాతను ప్రేమిస్తాడు.. ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ ఉంటుంది కానీ ఎపుడూ వారిద్దరూ ఆ



ప్రేమను వ్యక్తం చేసుకోరు.. మల్లిబాబు పలు సందర్భాల్లో తన ప్రేమను సుజాతతో చెప్పటానికి ప్రయత్నిస్తాడు.. కానీ చెప్పలేకపోతతాడు.. అయితే ఉన్నట్టుండి మల్లి బాబు కలలు కూలిపోతాయి.. సుజాతకు దూరం కావాల్సి వస్తుంది.. మరి వారిద్దరూ కలుసుకున్నారనా అనేదే తెలుసా మనసా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. బుధవారం ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు.. అనంతరం అభినందనలు తెలిపారు. ఫస్ట్‌లుక్‌ను గమనిస్తే అందులో రోహిణి హట్టంగణి మంచంపై కూర్చొని ఉంటే. ఆమె పక్కనే హీరోయిన్ ఓ చిన్నబాబు కూర్చుని ఉన్నారు.. మంచం పక్కనే దానికిఆనుకుని పార్వతీశం కూర్చుని ఆలోచిస్తూ కన్పిస్తున్నారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఈసినిమాకు సంబంధించిన వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## 100 కోట్ల బడ్జెట్ సినిమాలో సాయిపల్లవి!

స్కిన్ షో చేయకుండా నటనతో పాటు డాన్స్ విషయంలో తన ప్రత్యేకతను చాటుకుంది సాయిపల్లవి. అలాంటి సాయిపల్లవి 'విరాటపర్వం' సినిమా తరువాత తెలుగులో కొత్త ప్రాజెక్టులేవీ ఒప్పుకోలేదు. దాంతో ఆమె పెళ్లి ఆఓలచనలో ఉందనే ప్రచారం జరిగింది. అయితే సరైన కథలు రాకపోవడం వల్లనే ఆమె సినిమాలు చేయలేదని తాజా సమాచారం. తమిళంలో తాజాగా సాయి పల్లవి రెండు ప్రాజెక్టులను ఒప్పుకున్నట్టు సమాచారం. ధనుశ్ 50వ సినిమాలో కథానా యికగా ఆమెను తీసుకున్నారనే టాక్ వినిపిస్తోంది. 100 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను సన్ పిక్చర్స్ వారు నిర్మిస్తున్నారు. ఇక అజిత్, విఘ్నేష్ శివన్ సినిమాలోనూ ఒక కీలకమైన రోల్ చేయడానికి సాయిపల్లవి అంగీకరించినట్టు సమాచారం.



# మార్చి 17న ఉపేంద్ర మూవీ 'కబ్జా' విడుదల

ఇండియన్ రియల్ స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ కబ్జా. పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం మార్చి 17న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతోంది.. ఆర్‌చంద్రు ద్రర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రమ్ఖు నిర్మాత




ఎస్ సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఎస్ సినిమాస్ పతాకపై తెలుగులోరిలీజ్ అవుతోంది.. ఈసంరద్భంగా చిత్ర సమర్పకుడు ఎన్.సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. కన్నడ చిత్రాలు కేజీఎఫ్, 777 చార్లి, విక్రాంత్ రోణ, కాంతార చిత్రాలు పాన్‌ఇండియా రేంజ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు అయితే ఎగ్జయిట్‌మెంట్‌ను క్రియేట్ చేసిన మరో కన్నడ చిత్రం కబ్జా... తెలుగు ప్రేక్షకులు ఎంతగానో అభిమానించే ఇండియర్ రిలయ్‌స్టార్ ఉపేంద్ర , ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 1947 నుంచి 1984 కాలంలోనడిచే కథ ఇది. స్వాతంత్ర్య సమరయోధుడు కొడుకు మాఫియా వరల్డ్‌లో ఎలా చిక్కుకున్నాడు .తర్వాత ఏ రేంజ్‌కు చేరుకున్నాడనేది కథాంశంగా ఉంటుంది.

## 'బుట్టబొమ్మ' కచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది: దర్శకుడు శౌరి చంద్రశేఖర్ టి.రమేష్



ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం బుట్టబొమ్మ. పార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ ఫీల్‌గుడ్ డ్రామాకి సూర్యదేవర నాగవంశీ సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ఠ ఆర్జున్ దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బుట్టబొమ్మ ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వస్తోంది. యువత ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ చిత్రం ఫిబ్రవరి 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈ నేపథ్యంలో దర్శకుడు శౌరి చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు.

**మీ నేపథ్యం ఏంటి; మీ సినీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

మాది గుంటూరు.. కానీ పుట్టి పెరిగింది అంతా హైదరాబాద్‌లోనే.. మాది సినిమా నేపథ్యమున్న కుటుంబం కాదు.. కానీ నాకు ముందు నుంచి సినిమాలంటే చాలా ఇష్టం.. కుటుంబ సభ్యుల సూచన మేరకు ముందు పీజీపూర్తిచేసి ఆ తర్వాత సినిమాల్లో వచ్చాను.

**సినిమాల్లోకి రావలని ఎందుకు అన్పించింది?**

చిన్నప్పటి నుంచి సినిమాలంటే చాలా ఇష్టం. అది మా నాన్న నుంచి వచ్చింది. ఆయన ప్రతివారం ఏదో ఒక సినిమాకు తీసుకెళ్లేవారు.. అలా చిన్నతనం నుంచి సినిమాల మీద ఇష్టం మైదలైంది. ఆయన పేరు చంద్రవేఖర్‌ను నా పేరులోపెట్టుకున్నాను.

**బుట్టబొమ్మ ప్రయాణం ఎలా మొదలైంది?**

లాక్‌డౌన్ సమయంలోకప్లి చిత్రాన్ని చూశాను. కథనం పరంగా చాలా నచ్చింది.. కొన్ని చిత్రాలను రీమేక్ చేయగలం కొన్ని చిత్రాలు చేయలేం.. ఇది పూర్తిగా స్క్రిప్ట మీద ఆధారపడిన సినిమా దీన్ని మన అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేసి రీమేక్ చేస్తే బాగుంటుందనే నమ్మకం కలిగింది..

**నటీనటుల ఎంపిక ఎలా జరిగింది?**

హీరోయిన్ సపాత్ర చాలా అమాయకంగా ఉంటుంది. పల్లెటూరి అమ్మాయిలా ఉండాలి. గౌతమ్ మీనన్ గారి క్వీన్ వెబ్‌సిరీస్‌లో అనిఖా సురేంద్రన్‌ను చూసినపుడు ఈ పాత్రకు సరిగ్గా సరిపోతుంది అన్పించింది. అర్జున్‌దాస్ ఎంపిక మాత్రం వంశీగారి సూచన మేరకు జరిగింది.

**ఈ మధ్య రొమాంటిక్ సినిమాలకు ప్రేక్షకుల నుంచి అంతగా ఆదరణ లభించటం లేదు. రిస్క్ అన్పించటం లేదా?**

లేదండీ.. దాన్ని నేను నమ్మను. ఏ సినిమా అయినా జోనర్‌తో సంబంధం లేకుండా ప్రేక్షకులను పూర్తిస్థాయిలో మెప్పించగలిగేలా తీస్తే కచ్చితంగా ఆదరణ పొందుతుందనే నమ్మకంగా ఉంది. చిన్న పెద్ద సినిమా అనే తేడా లేదు. ఫైనల్‌గా ప్రేక్షకులకు నచ్చేలా ఉంటే విజయం సాధిస్తుంది. ఈ విషయం చాలాసార్లు రుజువైంది.

**భవిష్యత్తులో ఎలాంటి సినిమాలు చేయాలనుకుంటున్నారు?**

కొన్ని కథలు సిద్ధంగా ఉన్నాయి. తదుపరి సినిమా యాక్షన్ జోనర్‌లోచేయాలని ఉంది.

## సూపర్ స్టైలిష్‌గా సమంత కొత్త సిరీస్‌లో లుక్..

సమంత మెయిన్ లీడ్‌లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం శాకుంతలం.. రిలీజ్‌కు రెడీగా ఉంది.. ఈసినిమాలతో పాటుగా తనకి ఎంతో క్రేజ్ తెచ్చిపెట్టిన ఓటిటిలో కూడ ఆమె పలు సిరీస్‌లను చేస్తున్నారు.. మరి అలా చేసిన తాజా సరీస్‌ల్లో సిటాడెల్.. కూడ ఒకటి మరి తన మొదటి సిరీస్ ఫ్యామిటీ మ్యాన్ 2 దర్శకులు రాజ్ అండ్ డీకేలు దర్శకత్వం వహించిన ఈసిరీస్‌లో వరుణ్ ధావన్ నటిస్తున్నారు.. ఇందులో సమంత కీలకపాత్రలో నటిస్తున్నారు. మేకర్స్ తాజాగా సామ్ నుంచి ఆమె లుక్‌ను రిలీజ్ చేశారు.. మరి ఒదులోమాత్రం సామ్ కంప్లీట్ డిఫరెంట్ చాలా స్టైలిష్‌గా ఉందని అంటున్నారు. దీంతో ఈరోజవు తన ఫ్యాన్స్ ఈ సూపర్‌స్టైలిష్ క్లిక్ చూసి అయితే మెస్మరైజ్ అవు తున్నారు.. మరి ఈసిరీస్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో వారు రిలీజ్ అతిత్వరలోనే స్ట్రీమింగ్‌కు తీసుకురా వనుండగా, ఈ సిరీస్ మంచి స్పై థ్రిల్లర్‌గా రాబోతోంది,.




# బడ్జెట్‌లో మూలధన వ్యయం 13.71 లక్షల కోట్లకు పెంపు

## ● మూలధన ఆస్తుల సృష్టికి 3.47 లక్షల కోట్లు ● ఒక్కప్రణాళిక వ్యయానికే



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంటులోప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ వ్యయాన్ని కూడా అత్యంత అప్రమత్తంగా అంచనావేసినట్లు తెలుస్తోంది. సవరించిన అంచనాల్లో బడ్జెట్‌లో ప్రభుత్వ వ్యయం 7,34,619 కోట్లుగాచూపించారు. ఈసారి కొత్త బడ్జెట్‌లో ఈమొత్తం 7,44,339 కోట్లకు పెంచారు. ఇక కేంద్రప్రాయోజిత పథకాలు, కేంద్ర ప్రాజెక్టులకు సవరించిన అంచనాల్లో 14,11,729 కోట్లు రూపొందిస్తే అంచనా బడ్జెట్‌లో 14,47,880 కోట్లుగా పొందుపరిచారు. ఇతర కేంద్ర ప్రభుత్వరంగ వ్యయంరూపంలో 13,01,542 కోట్లుగాచూపించారు. ఈ మొత్తంలో వడ్డీ చెల్లింపులే 9,40,651 కోట్లు సవరించిన అంచనాల్లో ఉంటే ఆమొత్తం ఈ కొత్త బడ్జెట్‌కు 10,79,971 కోట్లరూపాయలవరకూ చెల్లింపులే ఉంటాయని చెపుతున్నారు. ఈమొత్తంలో కేంద్ర ప్రాయోజిత పథకాల బదలీలకు 4,76,105 కోట్లు చూపించారు. ఇక ఆర్థికసంఘం గ్రాంట్లరూపేణా 1,65,480 కోట్లు కేటాయింపులుచేస్తే ఇతర గ్రాంట్లు, రుణాలు, బదలీలరూపంలో మొత్తం 3,47,752 కోట్లు కేటాయించారు. మొత్తంగాచూస్తే గత బడ్జెట్ సవరించిన అంచనాల్లో 41,87,232 కోట్లు ప్రభుత్వ వ్యయంగాచూపిస్తే ఈసారి అంచనాబడ్జెట్‌లో 45,03,097 కోట్లుగాచూపించారు. ఇక మూలధన వ్యయం కింద 10,900,961కోట్లుగా ఉంటే మూలధన ఆస్తుల సృష్టికి కేటాయించిన మొత్తం 3,69,988 కోట్లు కేటాయించారు. మొత్తం ప్రభుత్వ వ్యయం ఈ బడ్జెట్‌లో 13,70,949 కోట్లుగా ఉంది.




ఈ మొత్తంలో వివిధ కేటాయింపులు ఎలా ఉంటాయంటే ఇతర గ్రాంట్లు రుణాలు, ఆర్థికసంఘం గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజితపథకాలు, ఇతర కేంద్ర ప్రభుత్వరంగ వ్యయాలు, కేంద్ర ప్రభుత్వపథకాలు, కేంద్రం వద్ద అంటే పార్లమెంటుపరంగా అయ్యే వ్యయాలు కూడా ఉంటాయి. ఇక పింఛను పంపిణీకోసం 2,34,359 కోట్లు, రక్షణరంగానికి 4,32,7290 కోట్లు, ఎరువులు సబ్సిడీకి 1,75,100 కోట్లు, ఆహార సబ్సిడీలకింద 1,97,350 కోట్లు, పెట్రోలియం కింద 2257 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇక ఈ వ్యయంలో వ్యవసాయ అనుబంధ రంగాల కార్యక్రమాలకు 84,214 కోట్లు ఉంటుంది. ప్రత్యేకించి పిఎం కిసాన్‌కోసం 60వేల కోట్లు కేటాయించారు. వాణిజ్యం పరిశ్రమలకు 4,81,169 కోట్లు, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి 5892 కోట్లు ఖర్చుచేయనున్నారు. విద్యాశాఖపరంగాచూస్తే 1,12,899 కోట్లు, ఇంధనరంగానికి 94,915 కోట్లు, విదేశాంగశాఖపరంగా 18,050 కోట్లు, ఆర్థికశాఖకు 13,574కోట్లు, ఆరోగ్యరంగానికి 88,956 కోట్లు, హోంశాఖకు 1,34,917 కోట్లు కేటాయించారు. ఇక వడ్డీల చెల్లింపులకోసం 10,79,971 కోట్లు భారీ మొత్తం వ్యయంచేయాల్సి వస్తోంది. ఐటి టెలికాం రంగాలపై 93,478 కోట్లు ఖర్చుచేయనున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఇతరపద్దులకింద 1,20,524 కోట్లువరకూ ఉంటుంది. అర్థగణాంక విభాగానికి 6268 కోట్లు, గ్రామీణాభివృద్ధికి 2,38,204కోట్లు, శాస్త్రసాంకేతికరంగానికి 32,225కోట్లు, సంక్షేమశాఖకు 55,080 కోట్లు, పన్ను పాలన యంత్రాంగానికి అంటే వివిధ రాష్ట్రాలకు బదలాయింపులకోసం 1,94,749 కోట్లు ఉంటుంది. ఈ మొత్తంలో జిఎస్‌టి పరిహారం ఫండ్ 1.45 లక్షలకోట్లు, రాష్ట్రాలకు బదలాయిపులు 3,24,641కోట్లు ఉంటుంది. కేంద్ర పాలితప్రాంతం కింద 61,118 కోట్లు పట్టణాభివృద్ధికి 76,432 కోట్లు ఉంటుంది. మొత్తంగాచూస్తే ప్రభుత్వ వ్యయం 45,03,097 కోట్లుగా ఉంది.




## రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్ తీపికబురు

### వడ్డీరహిత రుణాలు మరో యేడాది పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ప్రభుత్వం రానున్న సార్వత్రిక ఎన్నికలు ఓవైపు, ఈఏడాది జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరోవైపు పర్యవేక్షించుకుంటూ అత్యంత అప్రమత్తంగా తన ఓటు బ్యాంకును కాపాడుకునేవిధంగా బడ్జెట్‌రూపకల్పన చేసింది. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించింది. అలాగే రాష్ట్రాలకు కేటాయింపులు కూడా



పెంచింది. వడ్డీలేని రుణపథకం మరో ఏడాదిపాటు పొడిగించింది. రాష్ట్రాలకు వడ్డీరహిత రుణాలపథకంకోసం రూ.13.7 లక్షలకోట్లు వెచ్చిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2022:23 బడ్జెట్‌లో రాష్ట్రాలకు ఆర్థికసాయంగా రూ.లక్ష కోట్లతో ప్రత్యేనిధిని ఏర్పాటుచేసిన కేంద్రం ఇపుడు ఈనిధిద్వారా అందిస్తున్న కాలవ్యవధిని మరో ఏడాదిపాటు పొడిగించింది. ఈమేరకు ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలోనే కీలకప్రకటన చేసారు. 2023 ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రాష్ట్రాలకు రూ.లక్ష కోట్లను సాయంగా కేటాయించినట్లు అప్పటి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి ప్రకటించారు. ఈ వడ్డీరహిత రుణాలను 50 ఏళ్ల వ్యవధిలో ఇస్తుండగా రాష్ట్రాల సాధారణ రుణాలకు ఇది అదనంగా కేటాయించారు. పిఎం గతిశక్తి రాష్ట్రాల ఇతర మూలధన పెట్టుబడులకింద ఈనిధులను కేటాయిస్తారు. అయితే 2022:23లో రాష్ట్రాలకు ద్రవ్య లోటు పరిమితుల్లోకేంద్రం ఊరట నిచ్చింది. జిఎస్‌డిపిలో నాలుగుశాతంవరకూ ద్రవ్య లోటుకు అనుమతినిచ్చింది. కానీ ఈ మొత్తంలో 0.5శాతం విద్యుత్‌రంగ సంస్కర ణలకు కేటాయించాలని స్పష్టంచేసింది.

# దేశ ప్రగతి,అభివృద్ధిని నిర్దేశించే బడ్జెట్

## తెలంగాణకు కల్వకుంట్ల కుటుంబమే శాపం: కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కేసీఆర్ కుటుంబం ఉన్నన్ని రోజులు రాష్ట్రానికి నష్టమే తప్ప ఏమాత్రం మేలు జరగదని, తెలంగాణకు కల్వకుంట్ల కుటుంబమే పెద్ద శాపమని కేంద్ర పర్యాటక,సాంస్కృతిక,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను భారత దేశ బడ్జెట్‌గానే చూడాలే గానీ కొన్ని రాష్ట్రాల బడ్జెట్ కాదని స్పష్టం చేశారు. బడ్జెట్‌పై బిఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంపై కిషన్‌రెడ్డి స్పందించారు.



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న విషయాలను చూడలేని స్థితిలో కల్వకుంట్ల కుటుంబం ఉందని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రీజినల్ రింగ్ రోడ్డుకు భూసేకరణ ఖర్చులో సగం కేంద్రం ఇస్తామని చెప్పినా, మిగతా సగం కూడా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణంలో భూసేకరణ ఖర్చు రాష్ట్రాలు భరిస్తాయని, ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు కేంద్రం ముందుకొచ్చినా రాష్ట్ర సర్కార్ నుంచి స్పందన లేదన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2కు రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా ఇవ్వడం లేదని, 3వేల మందికి ఉపాధి కల్పించే రైల్వే ఓవర్హాలింగ్ యూనిట్ మంజూరు చేయిస్తే,అప్రోచ్ రోడ్ ఇవ్వడం లేదని తెలిపారు.

రూ.6 కోట్ల ఖర్చుతో కట్టిన యూరియా ప్లాంట్ ప్రారంభోత్సవానికి కూడా ప్రభుత్వం తరఫున ఎవ్వరూ రాలేదని వెల్లడించారు. సైన్స్ సిటీ మంజూరు చేసుకుని ల్యాండ్ కోసం లెటర్ల మీద లెటర్లు రాసినా స్పందన లేదని, కనీసం లెటర్ అందినట్లు జవాబు కూడా లేదని ఆయన విమర్శించారు. భారతదేశ గతం, వర్తమానాలను పరిగణలోకి తీసుకుంటూ ఉజ్వలమైన భవిష్యత్తును కాంక్షిస్తూ నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

గతంలో ఎన్నడూ లేనంతగా రైల్వేలకు రికార్డు స్థాయిలో 2.02 లక్షల కోట్ల రూపాయలను కేటాయించడం,రైల్వేల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు

## సింగరేణికి రూ.1,650 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్-రూ.683 కోట్లు

## మణుగూరు, కోట భారజల ఫ్యాక్టరీలకు రూ.1,473 కోట్లు

## బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు పలు ఉమ్మడి కేటాయింపులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కేంద్ర 2023-24 వార్షిక బడ్జెట్‌పై తెలుగు రాష్ట్రాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడం కావడంతో రాష్ట్రానికి సంబంధించి కేంద్ర పద్దులు ఏ విధంగా ఉంటాయనేది అందరిలో ఉత్కంఠ నెలకొన్న తరుణంలో పలు కేటాయింపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది సాధారణ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ఒకింత ప్రాధాన్యత నిచ్చింది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణలోని పలు సంస్థలకు నిధులు కేటాయించింది. రాష్ట్రంలోని ప్రధానంగా సింగరేణి, గిరిజన విశ్వవిద్యాలయం, మణుగూరు కర్మాగాలకు నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం అధిక షేర్లు కలిగిన సింగరేణి కాలరీస్‌కు ఈ బడ్జెట్‌లో 1,650 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే మణుగూరు, కోట భారజల కర్మాగారాలకు 1,437 కోట్ల రూపాయలను, ఐటీ హైదరాబాద్‌కు ఎంప్లాయి అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఈఏపీ)కు 300 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపింది. అలాగే ప్రధానమంత్రి స్వాస్థ్య బీమా యోజన కింద ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి, తెలంగాణలోని బీబీనగర్‌తో సహా దేశంలోని 22 ఎయిమ్స్ సంస్థలకు 6,835 కోట్ల రూపాయల మేర నిధులు కేటాయింపులు చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గిరిజన విశ్వవిద్యాలయానికి 37 కోట్ల రూపాయలను కేటాయించింది. సాలార్ జంగ్‌తో సహా పలు మ్యూజియంల అభివృద్ధికి 357 కోట్ల రూపాయలను కేటాయించింది.

ఇక ప్రధానంగా తెలంగాణలోని కేంద్ర ప్రాజెక్టుకు దేశంలోనే మంచి గుర్తింపునిచ్చింది. చిరుధాన్యాల ప్రాముఖ్యతను ప్రపంచానికి పరిచయం చేయడంతో భారత్ ముందుందని కేంద్ర మంత్రి సీతారామన్ తెలిపారు. చిరుధాన్యాలను మంత్రి తన ప్రసంగంలో 'శ్రీఅన్న'గా వ్యవహరించడం గమనార్హం. వీటి వినియోగం ద్వారా పోషకాహారం,ఆహార భద్రతతో పాటు రైతుల సంక్షేమం కూడా సాధ్యమవు తుందని ప్రధాని నరేంద్ర మోడీ గతంలో చెప్పినట్లుగా గుర్తు చేశారు.

> **ఎపి సంస్థలకు కేటాయింపులు**
> ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ-రూ.47 కోట్లు,
> పెట్రోలియం యూనివర్సిటీ-రూ.168 కోట్లు,
> విశాఖ స్టీల్ ప్లాంట్- రూ.683 కోట్లు

చిరుధాన్యాల వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలు ఉంటాయని, శతాబ్దాలుగా దేశ ఆహార పద్ధతుల్లో ఇవి భాగంగా ఉన్నాయన్నారు. భారత్‌ను ప్రపంచ శ్రీఅన్న కేంద్రంగా మార్చడంలో భాగంగా బడ్జెట్‌లో హైదరాబాద్‌కు ఆమె ప్రాధాన్యత కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న శ్రీఅన్న పథకం కోసం హైదరాబాద్ కేంద్రంగా రీసెర్చ్‌లు చేయాలని నిర్ణయించినట్లుగా తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్‌ను సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. తద్వారా శ్రీఅన్న సాగుకోసం మేలైన పద్ధతులు సహా ఇతర పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుంద న్నారు.

భారత్‌లో జొన్నలు, రాగి, చీనా, సామలు, బాజ్రా, రామదానా వంటి పోషక పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ఇతర విషయాలపై ఈ సంస్థ రీసెర్చ్ చేస్తుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ కింద ఈ ఎక్స్‌లెన్స్ పనిచేస్తుంది. చిరు ధాన్యాల సాగు, వాటి పెంపకం, మెరు గుదలపై పరి శోధనలు చేస్తుంది. ఆల్ ఇండియా కోఆర్డినే టెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ద్వారా జాతీయ స్థాయిలో జొన్న పరిశోధ నలను సమన్వయం చేయ డంతో పాటు, మరింత సులభతరం చేస్తుంది. ఈ చిరుధాన్యాల వినియోగం ద్వారా పోషకాహారం, ఆహార భద్రతతో పాటు, రైతుల సంక్షేమం కూడా సాధ్యపడుతుందని కేంద్రం ఈ బడ్జెట్‌లో స్పష్టం చేసింది.

## బ్యాంకుల ప్రైవేటీకరణపై ఆర్థికమంత్రి మౌనం వెనుక..?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఈసారి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్..బ్యాంకుల ప్రైవేటీకరణ, క్రిప్టో కరెన్సీపై మౌనంగా ఉండటంతో ప్రభుత్వ విధానం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. గతేడాది బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి ఈ రెండు అంశాలపై ప్రభుత్వ విధానాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. రెండు ప్రభుత్వరంగ బ్యాంకులతోపాటు ఓ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీని ప్రైవేటీకరిస్తామని, అందుకు అవసరమైన చట్ట సవరణలను కూడా అదే సెషన్‌లో పార్లమెంట్ ముందుకు తెస్తామని...గత బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించడంతో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. ప్రైవేటీకరణ పట్ల ఉద్యోగుల నుంచేగాక పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. అయితే, ఆ తర్వాత ఎలాంటి చట్ట సవరణలకూ ప్రభుత్వం పూనుకోలేదు. మరో ఏడాది తర్వాత సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున వ్యూహాత్మకంగానే బ్యాంకుల ప్రైవేటీకరణ అంశాన్ని పక్కన పెట్టారా..? అన్నది ప్రశ్నార్థకమైంది. కొన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల్ని విలీనం చేసిన ప్రభుత్వం.. ప్రైవేటికరించేందుకు చొరవ చూపలేదు. దాంతో, ప్రభుత్వ ఆలోచనలో మార్పు ఏమైనా వచ్చిందా..? లేదా వచ్చే ఎన్నికల తర్వాత ఆ అంశంలో ముందుకు వెళ్లాలన్న యోచనలో ఉన్నదా..? అన్నది తేలాల్సి ఉంది.

## గ్రామీణ ఉపాధి హామీకి నిధుల్లో కోత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'కు ఈ బడ్జెట్‌లో కేటాయింపుల్ని తగ్గించారు. ఈ పథకానికి రూ.60,000 కోట్లు మాత్రమే కేటాయించారు. గత బడ్జెట్‌లో ఈ పథకానికి సవరించిన అంచనాలో కేటాయించినదానికన్నా ఇది 32 శాతం తక్కువ అన్నది గమనార్హం. గత బడ్జెట్‌లో(2022..23) మొదట రూ.73,000 కేటాయించారు. ఆ తర్వాత ఈ పథకానికి కేటాయింపుల్ని రూ.89,400కు పెంచారు. 2021..22 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.73,000 కోట్లు కేటాయించారు. రూ.98,467.85 కోట్లు ఖర్చు చేశారు. 2020..21లో రూ.1,11,169 కోట్లు కేటాయించారు. ఈసారి ఈ పథకానికి కేటాయింపులు తగ్గించడం పట్ల కాంగ్రెస్‌సహా పలు పార్టీలు విమర్శిస్తున్నాయి. మొత్తంగా గ్రామీణాభివృద్ధిశాఖకు ఈసారి రూ.1,57,545 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఇది 13 శాతం తక్కువ అన్నది గమనార్హం.



# బడ్జెట్‌లో గ్రామీణ పేదల ఊసు లేదు, ఎన్‌ఆర్‌ఇజిఎ మాట లేదు

## ● కాంగ్రెస్ నేత శశిథరూర్ విమర్శ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023,2024 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ పెదవి విరిచింది. బడా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూరేలా బడ్జెట్ ఉందని, గ్రామీణ పేదల ఊసే లేదని విమర్శించింది. కేంద్ర బడ్జెట్‌లో కొన్ని మంచి విషయాలు ఉన్నప్పటికీ ఎంఎన్‌ఆర్ఇజిఎ, గ్రామీణ పేద కార్మికులు, ఉద్యోగాలు, ద్రవ్యోల్బణం ఊసే లేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. కొన్ని ప్రాథమిక సందేహాలకు కూడా సమాధానం రాలేదని చెప్పారు. పన్నులు తొలగించడం స్వాగతించే అంశమని కాంగ్రెస్ ఎంపి కార్తి చిదంబరం అన్నారు. తక్కువ పన్నుల విధానాన్ని తాను బలంగా నమ్ముతానని, టాక్స్ కట్‌ల వల్ల ప్రజల చేతిలో మరింత డబ్బులు ఉంటాయని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమవుతుందని అన్నారు. ఇది కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని కాంగ్రెస్ నేత కె.సురేష్ అన్నారు. అదానీ, అంబానీ, గుజరాత్ ప్రయోజనాలను మాత్రమే కాపాడేలా ఉందని, సామాన్య ప్రజానీకాన్ని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

బడ్జెట్ పూర్తిగా నిరుత్సాహ పరిచిందని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ అన్నారు. పబ్లిక్ ఆస్తులను 12 నుంచి 15 కంపెనీలకు అమ్ముకోవడం ద్వారానే దేశాన్ని దివాళా తీయించడంలో బిజెపి బిజీగా ఉందని విమర్శించారు. తక్కిన ప్రజలు మాత్రం పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతితో అలమటిస్తున్నారని, అలాంటప్పుడు ఆత్మనిర్భర్ భారత్‌కు అర్థమే లేదన్నారు. పార్లమెంటులో నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపిలు పలువురు భారత్ జోడో నినాదాలు చేశారు. అయితే మంత్రి ఆ నినాదాలను ఖాతరు చేయకుండా తన ప్రసంగాన్ని కొనసాగించారు. లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుల ప్రవర్తనను ఆ పార్టీ నేత సుప్రియా శ్రీనేత్ సమర్థించారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారు సంస్కరణల విషయంలో తమను ఆశీర్వదించాలని ఆర్థిక మంత్రి విజప్తి చేశారని, దానికి ప్రతిగానే కాంగ్రెస్‌ఎంపిలుభారత్ జోడో నినాదాలు చేశారని చెప్పారు. కాగా బడ్జెట్ ప్రసంగం సమయంలో భారత్ జోడో నినాదాలా? మీరెలాంటి విపక్షం? అంటూ పలువురు నెటిజన్లు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

### ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు, నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదు : విపక్షాల పెదవి విరుపు

కేంద్ర బడ్జెట్ 2023,24పై విపక్షాలు పెదవి విరిచాయి. ఈ బడ్జెట్ వల్ల పేదలు, సామాన్యులు, నిరుద్యోగులకు ఒరిగేదేమీ లేదని మండిపడ్డాయి. ఇది అంబానీ, అదానీ, గుజరాత్‌కు మాత్రమే లాభం చేకూర్చేలా ఉందని ధ్వజమెత్తాయి. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోనే ఉంచుకునే బిజెపి అవకాశవాద బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని మండిపడ్డాయి. కాంగ్రెస్ ఎంపి కె.సురేశ్ ఈ బడ్జెట్‌ను ప్రో కార్పొరేట్‌గా అభివర్ణించారు. అంబానీ, అదానీ, గుజరాత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే కేంద్రం బడ్జెట్‌ను రూపొందించిందని ఆరోపించారు. అదానీ ఆకాంక్షలను ఇది నెరవేర్చిందని ధ్వజమెత్తారు. కానీ సామాన్యుడిని మాత్రం కేంద్రం అసలు పట్టించుకోలేదని విమర్శించారు. బడ్జెట్‌లో కొన్ని అంశాలు బాగానే ఉన్నాయని కానీ గ్రామీణ పేదలు, ఉపాధి హామీ పథకం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కీలక అంశాల ప్రస్తావనే లేదని కాంగ్రెస్ నేత థరూర్ అన్నారు.

### మమతా బెనర్జీ



ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని టిఎంసి అధినేత్రి, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే దీన్ని రూపొందించారని విమర్శించారు. ఆదాయపన్ను శ్లాబులుమార్చడం వల్ల ఎవరికీ మేలు జరగదని అన్నారు. దేశంలో కీలక సమస్యగా మారిన నిరుద్యోగం గురించి బడ్జెట్‌లో ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు. పేదలు మరింత పేదలుగా, ధనికులు మాత్రం మరింత సంపన్నులుగా మారేలా బడ్జెట్ ఉందని ఫైర్ అయ్యారు. సమాజంలో ఒక వర్గానికి మాత్రమే ఇది ప్రయోజనం చేకూర్చేలా ఉందన్నారు.

### సవితి ప్రేమ: కేజ్రీవాల్



ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రలవాల్ కూడా బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాది 1.75 లక్షల కోట్లు ఇన్‌కంటాక్స్ కట్టిన ఢిల్లీ నగరానికి బడ్జెట్‌లో కేవలం రూ.325 కోట్లు మాత్రమే కేటాయించడం బాధాకరవ న్నారు. కేంద్రం మరోసారి ఢిల్లీపై సవతి ప్రేమను చూపించి తీరని అన్యాయం చేస్తోందన్నారు. అలాగే ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి కీలక అంశాలు గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని విమర్శించారు. ఈ బడ్జెట్‌తో ద్రవ్యోల్బణం మరింతపెరుగుందని కేజ్రీవాల్ అన్నారు. విద్య, కోసం బడ్జెట్ కేటాయింపులు 2.64 శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం దురదృష్టకరమన్నారు. అలాగే ఆరోగ్యరంగానికి కేటాయింపు 2.2 వాతం నుంచి 1.98 శాతానికి తగ్గించడం హానికరం అన్నారు.

### ఆశ లేదు : అఖిలేష్



కేంద్ర బడ్జెట్‌పై గంపెడాశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశే మిగిలింది. సమాజ్ వాది పార్టీ అధినేత, యుపి మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్ విమర్శించారు. 10 ఏళ్లగా బడ్జెట్ ప్రవేశపెడుతున్న బిజెపి ఈ సారి కూడా ప్రజలకు ఏమీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ఇంకా పెరుగుతుందని అన్నారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలకు ఆశకు బదులు నిరాశే మిగిలిందన్నారు. కేవలం కొందరు ధనికులకు మాత్రమే ప్రయోజనం చే కూర్చేలా బడ్జెట్ ఉందన్నారు.

### బిఎస్పీ అధినేత్రి మాయావతి



ఎప్పటిలాగే ఈసారి కూడా దేశంలోని 100 కోట్ల మంది పేదల ఆశలపై నీళ్ల జల్లేలా బడ్జెట్ ఉందని బిఎస్పీ అధినేత్రి మాయావతి మండిపడ్డారు. బడ్జెట్ రూపొందించే ముందు దేశంలో 130 కోట్ల మంది పేదలు, కార్మికులు, అణగారిన వర్గాలు, రైతులు ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. వీరంతా అమృతకాలం కోసం ఎదురుచూస్తున్నారని, కానీ ఈ సారి కూడా నిరాశే ఎదురైందన్నారు.

### కాస్త భిన్నం: మెహబూబా ముఫ్తీ



గత 8,9 యేళ్లతో పోల్చితే ఈ సారి బడ్జెట్ కాస్త భిన్నంగా ఉందని జమ్ముకశ్మీర్ మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ అన్నారు. పన్నులు పెంచారని, సంక్షేమ పథకాలు, సబ్సిడీలకు కేటాయిం పులు లేవని అన్నారు. ధనవంతులు, బడా వ్యాపారవేత్తల కోసమే ప్రజల నుంచి పన్ను వసూలు చేస్తున్నారని విమర్శించారు.

# టీమిండియాదే టి-20 సిరీస్




## 166 పరుగుల తేడాతో కివీస్ భారీ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శుభ్‌మన్‌గిల్

**అహ్మదాబాద్:** భారత్‌న్యూజిలాండ్ జట్లమధ్య ప్రతిష్టాత్మకంగాను నిర్ణయాత్మకంగా జరిగిన మూడో టి20లో భారత్ 166 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. శుభ్‌మన్‌గిల్ అజేయశతకం బాదడంతో టీమిండియా 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 234 పరుగులుచేసింది. హార్ధిక్ పాండ్య కెరీర్‌లో బెస్ట్‌బౌలింగ్ గణాంకాలు నమోదుచేసాడు. పేసర్లు విజృంభించడంతో కివీస్ 12.1 ఓవర్లలో 66 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో పరుగుల అంతరం పరంగా భారీ విజయాన్ని కూడా నమోదుచేసింది భారత్. 2:1 తేడాతో టి20 సిరీస్‌ను సొంతంచేసుకుంది. ఈ ఏడాది ఇప్పటివరకూ సొంతగడ్డమీద రెండు టి20, రెండు వన్డేసిరీస్‌లు ఆడినభారత్ నాలుగింటినీ సొంతం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ ఆరంభంలోనే ఇషాన్‌కిషన్ వికెట్‌ను నష్టపోయింది. మూడోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్‌త్రిపాఠి ధనాధన్‌బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. నాలుగు ఫోర్లు మూడు సిక్సులు బాదిన త్రిపాఠి 22 బంతుల్లో 44పరుగులుచేసాడు. త్రిపాఠి ఔట్ అయ్యాక సూర్య 13 బంతుల్లో 24 పరుగులు చేసాడు. హార్ధిక్ పాండ్య 17 బంతుల్లో 30 పరుగులు వేగంపెంచాడు.

ఓవైపు వికెట్లుపడుతున్నామరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ 12ఫోర్లు ఏడు సిక్సులతో 63 బంతుల్లో 126 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టి20ల్లో భారత్ తరపున ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరుకావడం విశేషం. 35 బంతుల్లో 50 పరుగులుచేసిన గిల్ ఆ తర్వాత జోరు పెంచాడు. ఫోర్గుసన్ బౌలింగ్‌లో బౌండరీబాది 54 బంతుల్లో సెంచరీ పూర్తిచేసుకున్నాడు. టి20ల్లో తొలి అర్ధసెంచరీనే గిల్‌శతకంగా మలిచాడు. అంతర్జాతీయ టి20ల్లో శతకం బాదిన పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా గిల్ రికార్డు నమోదుచేసాడు. ఈ ఏడాది గిల్‌కు ఇది మూడో సెంచరీ కావడం గమనార్హం. శుభ్‌మన్ అజేయ శతకంతో భారత్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 234 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ హార్ధిక్ పాండ్య అర్షదీప్‌సింగ్ చెలరేగడంతో 2.4 ఓవర్లలోనే ఏడుపరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. బ్రాస్‌వెల్‌ను ఉమ్రాన్‌మాలిక్ బౌల్డ్‌చేయడంతో న్యూజిలాండ్ 21 పరుగులవద్ద ఐదో వికెట్‌నష్టపోయింది. వరుసగా వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో డారెల్‌మిచెల్ క్రీజులో పాతుకుపోయాడు. కెప్టెన్ శాంట్నర్ 13తోకలిసి ఆరో వికెట్‌కు 32 పరుగులుజోడించాడు.

మావి బౌలింగ్‌లోసిక్స్ కొట్టేందుకు యత్నించిన శాంట్నర్ సూర్య బౌండరీ లైన్‌వద్ద అద్భుతంగా క్యాచ్‌పట్టడంతో వెనుదిరిగాడు. అదే ఓవర్‌లో ఇష్‌సోధీని పరుగులుచేయకుండా మావి ఔట్ చేసాడు. హార్ధిక్ పాండ్య వరుస ఓవర్లలో ఫెర్గుసన్, టిక్నర్‌లను పెవిలియన్‌కుచేరిస్తే మిచెల్ 25 బంతుల్లో 35ను ఔట్‌చేసిన ఉమ్రాన్‌మాలిక్ లాంఛనంగా మ్యాచ్‌నుముగించాడు. దీనితో న్యూజిలాండ్ 12.1 ఓవర్లలో 66 పరుగులకే ఆలౌట్ అయింది.




## తీరుమారని ఇషాన్..వేటు ఖాయం!

**అహ్మదాబాద్:** బంగ్లాదేశ్‌పై వన్డేల్లో డబుల్‌సెంచరీచేశాక వరుస అవకాశాలు ఇస్తున్నా టీమిండియా యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ తన తీరును మాత్రం మార్చుకోవడంలేదు. న్యూజిలాండ్ సిరీస్‌లో వరుస వైఫల్యాల బాటపట్టిన ఇషాన్ బుధవారం జరుగుతున్న నిర్ణయాత్మక మూడో టి20లోనూ తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. మూడు బంతుల్లో ఒకే ఒక్కపరుగుచేసాడు. క్లియర్‌గా ఔట్ అయ్యాడని తెలిసినా పోతూపోతూ రివ్యూని వేస్ట్‌చేసి మరీ జట్టును దెబ్బతీసాడు. ఈసిరీస్‌లో తొలి వన్డేలో ఐదు, రెండోమ్యాచ్‌లో ఎనిమిది నాటౌట్, మూడో వన్డేలో 17 పరుగులుచేసి ఇషాన్ ఆతర్వాత టి20 సిరీస్‌లో వరుసగా 4,19,1 స్కోర్లకే ఔట్ అయి అందివచ్చిన అవకాశాలను చేజేతులా నాశనంచేసుకుని భవిష్యత్తులో జట్టులోచోటును ప్రశ్నార్ధకంగా మార్చుకున్నాడు.

న్యూజిలాండ్‌తో సిరీస్‌కుముందు శ్రీలంకతోజరిగిన టి20 సిరీస్‌లోనూ 37,2,1 స్కోర్లు అదే తరహా దారుణప్రదర్శన కనబరిచిన ఇషాన్ సెలక్టర్ల ఆగ్రహానికి గురవుతాడని ఫ్యాన్స్ చెపుతున్నారు. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన గత తొమ్మిది ఆమ్యాచ్‌ల్లో ప్రదర్శనచూస్తే ఈపట్నా కుర్రాడు కేవలం 9 పరుగులు మాత్రమే చేసి కెరీర్‌నే ఇరకాటంలో పడేసుకున్నాడు. పంత్ పూర్తిగా కోలుకునేలోపు ఇషాన్‌కుప్రత్యామ్నాయం వెతకాలని అభిమానులు సెలక్టర్లకు సూచిస్తున్నారు. డబుల్ సెంచరీచేసాడు కాదా అని మరిన్ని అవకాశాలు ఇస్తే మాత్రం ఇతను టీమిండియా కొంప ముంచుతాడని హెచ్చరిస్తున్నారు.

## రిషీకేశ్‌లో కోహ్లీకపుల్ ట్రెక్కింగ్



**న్యూఢిల్లీ:** టి20 క్రికెట్‌నుంచి దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ తన భార్య అనుష్కశర్మతోకలిసి ట్రెక్కింగ్‌చేస్తూ ఎంజాయ్‌చేస్తున్నాడు. భారత యువజట్టు న్యూజిలాండ్‌తో తలపడుతున్న సమయంలో ఆతడు రిషీకేష్ వెళ్లినసంగతి తెలిసిందే. అక్కడ స్వామి దయానంద్ ఆశ్రమాన్ని సందర్శించాడు. అక్కడ స్వామీజీ సమాధిని దర్శించుకున్న ఈ జంట ఆ తర్వాత రిషికేశ్‌లోనే ట్రెక్కింగ్‌కువెళ్లింది. దీనికి సంబంధించిన ఫోటోలను వీళ్లిద్దరూ తమ ఇన్‌స్టాగ్రాం ఖాతాల్లోషేర్‌చేసుకున్నారు. ఈ బ్రేక్‌ను చక్కగాయూజ్‌చేసుకున్న కోహ్లీ దంపతులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఎంజాయ్‌చేసారు.

వీళ్లతోపాటు కోహ్లీకుమార్తె వామిక కూడా తల్లి తండ్రులతో పాటు నేచర్‌ను ఎంజాయ్‌చేస్తోంది. ఈబ్రేక్‌కచ్చితంగా కోహ్లీకి మేలుచేస్తుందని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు. అంతకుముందు నీమ్‌కరోలి బాబా ఆశ్రమా నికి వెళ్లిన కోహ్లీ అద్భుతమైన ఫామ్ అందుకున్నాడు. ఇపుడు ఆతడు మరో ఆశ్రమాన్ని దర్శించడంతో టెస్టుల్లోకూడా మంచి ఫామ్‌లోకి వసాడని ఫ్యాన్స్ అభిప్రాయం.

## ఫస్ట్‌ప్లేస్‌లో ఉన్నా రెండు పాయింట్లు తగ్గిన సూర్య!

**ముంబయి:** టి20ల్లో బెస్ట్ బ్యాటర్‌గా కొనసాగిన టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్‌మరో కీలక రికార్డుకు అడుగు దూరంలో ఉన్నాడు. భారత్ కివీస్‌జట్లమధ్య జరిగిన రెండో టి20లో అద్భుతంగా ఆడి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ కూడా అందుకున్నాడు. కానీ ఆతని రేటింగ్ పాయింట్లు మాత్రం తగ్గాయి. ఈ మ్యాచ్‌ముందు సూర్య 910 రేటింగ్‌తో నంబర్‌వన్ టి20 బ్యాటర్‌గా ఉన్నాడు. కానీ ఈమ్యాచ్‌లో నెమ్మదిగా ఆడటంతో ఆతడు రెండు రేటింగ్‌పాయింట్లు కోల్పోయాడు. దీనితోప్రస్తుతం సూర్య 908 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. రెండోస్థానంలోఉన్న మహ్మద్ రిజ్వాన్‌కన్నాకూడా 70 పాయింట్లు ఎక్కువలో ఉన్నాడు. రిజ్వాన్‌వద్ద ప్రస్తుతం 838 రేటింగ్ పాయింట్లున్నాయి. సూర్య మంచి ఫామ్‌లో ఉన్న తరుణంలో కివీస్‌లో చివరి టి20లో మంచి ఇన్నింగ్స్ సాధిస్తే రేటింగ్ పాయింట్లు పెరుగుతాయని ఫ్యాన్స్ ధీమా వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం టి20 క్రికెట్‌లో ఆల్‌టైమ్ బెస్ట్ రేటింగ్ పాయింట్లు సాధించిన ఇంగ్లండ్ ప్లేయర్ డేవిడ్‌మలన్‌పేరిట ఉంది. 2020లో దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఈ క్రమంలోనే 915 రేటింగ్ పాయింట్లు సాధించాడు.

## ప్రీమియర్‌లీగ్ వేలానికి హోటళ్ల సమస్య



**న్యూఢిల్లీ:** బిసిసిఐ క్రికెట్‌ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్‌బోర్డు అన్నది తెలిసిందే. ప్రపంచ క్రికెట్‌ను ఒంటిచేత్తో శాసిస్తోంది. ఐపిఎల్‌జరుగుతున్న సమయంలో ప్రపంచ క్రికెట్ ఆగిపోతుందంటే బిసిసిఐ పవర్‌ఏంటో అర్థం అవుతుంది. అత్యంత సంపన్నమైన బిసిసిఐతో ప్రతిక్రికెట్‌బోర్డు మంచి సంబంధాలే కోరుకుంటున్నది. భారత్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు అన్నిదేశాల బోర్డులు ఆసక్తినిచూపుతాయి. ఐసిసి కూడా బిసిసిఐ ఆదేశాలు పట్టించుకుంటుంది. బిసిసిఐ వద్ద ఉన్న డబ్బుతో భారత్‌లో ఒక రాష్ట్రాన్నే పాలించేయవచ్చు. ఇపుడు ధనిక క్రికెట్‌బోర్డుకు హోటళ్లు దొరకడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌తో హోటల్స్ అన్నీ బుక్ అవడం బిసిసిఐకి సమస్యగా మారింది. మహిళల క్రికెట్‌ను మరోస్థాయికి తీసుకెళ్లేందుకు నిర్ణయించిన బిసిసిఐ ఐపిఎల్ తరహాలో వుమెన్స్‌ప్రీమియర్లఈగ్‌ను నిర్వహించేందుకు కసరత్తులుచేస్తోంది. ఇప్పటికే ఐదు జట్లు మీడియా రైట్స్ అమ్మకాలద్వారా ఐదువేలకోట్లు ఆర్జించిన బిసిసిఐ ప్లేయర్స్ వేలం నిర్వహించడానికి ఫోకస్‌పెట్టింది. ప్లేయర్ల వేలంకోసం బిసిసిఐకి హోటళ్లు దొరకడంలేదని వాపోతోంది. ఈనెల రెండోవారంలో వుమన్‌ప్రీమియర్ వేలం నిర్వహించాలని నిర్ణయించిన బిసిసిఐ హోటల్ వెతికేపనిలో ఉంది. హోటల్ దొరకడాన్నిబట్టి వేలం తేదీ ఖరారుచేయాలనుకుంటున్నది. ఫిబ్రవరి 8నుంచి 16 వరకూ పెళ్ళిళ్లు. ఫంక్షన్లసీజన్‌కావడంతో హోటల్స్‌కు మంచి డిమాండ్ ఉంది. గడచిన ఆరునెలలుగా ముహూర్తాలులేకపోవడంతో చాలామంది ఇపుడు చేసుకుంటున్నారు. ఈసమస్యతో బిసిసిఐ దేశవ్యాప్తంగా హోటల్స్ కోసం అన్వేషణముమ్మరంచేసింది.

# వాణిజ్యం

## జీవితకాల గరిష్టానికి పసిడి..

**ముంబై, ఫిబ్రవరి 1:** భారతీయులకు బంగారం, వెండి, వజ్రాలు వంటి విలువైన వస్తువులంటే ఎంత ప్రేమో తెలిసిందే. అయితే బుధవారం కేంద్ర వార్షిక బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బంగారం, వెండిపై దిగుమతి సుంకం పెంచనున్నట్లు ప్రకటించారు. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజీలో బుధవారం బంగారం ధర 10గ్రాములకు రూ.58,060 స్థాయికి చేరుకుంది. పార్లమెంటులో ఆర్థిక మంత్రి తన ప్రసంగాన్ని ముగించే సమయానికి రికార్డుస్థాయికి చేరుకుంది. బంగారం, ప్లాటినం వంటి విలువైన లోహాలతో వెండి డోర్, వెండి కడ్డీలు, వెండి వస్తువుల ధరను సమానం చేసేందుకు దిగుమతి సుంకాన్ని పెంచాలని నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో గోల్డ్, వెండి ధరలు రికార్డు గరిష్టాలకు చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచాలని తీసుకున్న నిర్ణయం వల్ల బంగారం, వెండి వినియోగం కొంత తగ్గుతుందని స్వస్తిక్ ఇన్వెస్ట్‌మార్ట్ సీనియర్



కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ నిర్వేంద్ర యాదవ్ అన్నారు. ఇది రూపాయి బలోపేతం కావడానికి దోహదపడడంతో పాటు విలువైన విదేశీ మారక నిల్వలకు మెరుగ్గా నిర్వహించేందుకు సహాయపడుతుందని ఆయన అన్నారు. బడ్జెట్ తాజా నిర్ణయం వల్ల బులియన్ మార్కెట్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గుతుందని ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ అనూజ్ గుప్తా అభిప్రాయపడ్డారు. బంగారం ధర సమీప కాలంలో రూ.60వేల స్థాయికి చేరుకుంటుందని ఆయన తెలి పారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ.59,105గా ఉంది. విశాఖలో రూ.59,190, ముంబైలో రూ.59,040, చెన్నైలో 59,260, దేశ రాజధాని ఢిల్లీలో రూ.59,270గా ఉంది. ఇక 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ. 52,750, విశాఖలో రూ. 52,750, చెన్నైలో రూ.54,150, ఢిల్లీలో రూ. 52,900గా ఉన్నాయి.

## వేతన జీవులకు 7 లక్షల వరకూ నో టాక్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల వేళ వేతన జీవులకు భారీ ఊరటనిచ్చారు. ముఖ్యంగా ఆదాయపు పన్ను మదింపుకు సంబంధించి ఐదు ముఖ్యమైన మార్పుల్ని బుధవారం ప్రకటించారు. ఇందులో ప్రస్తుతం ఉన్న 5 లక్షల రూపాయల పన్ను మినహాయింపు పరిమితిని 7 లక్షల రూపాయలకు పెంచేశారు. దీంతో ఉద్యోగులు, పెన్షనర్లకు యేడాదికి 2 లక్షల రూపాయల వరకూ పన్ను ప్రయోజనం లభించబోతోంది. అలాగే మధ్యతరగతి వేతన జీవులకు మరో ఊరటనిస్తూ 7 లక్షలు దాటితే వివిధ శ్లాబ్‌ల్లో పన్ను లెక్కింపు చేపట్టాలని నిర్ణయించారు. వ్యక్తిగత పన్ను 7 లక్షలు




దాటిన తర్వాత 3 లక్షల వరకే పన్ను మినహాయింపు ఉంటుందని, ఆ తర్వాత రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వేతనం ఉంటే 5 శాతం, రూ.6 నుంచి రూ.9 లక్షలు ఉంటే 10శాతం, అలాగే రూ.9 లక్షల నుంచి రూ.12 లక్షల వేతనం ఉంటే 15శాతం పన్ను విధిస్తామని నిర్మల బడ్జెట్లో ప్రకటించారు. అటే రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20శాతం పన్ను విధిస్తామని ప్రకటించారు. అలాగే రూ.15 లక్షలు దాటితే మాత్రం 30శాతం పన్ను విధించనున్నారు. ఎన్నికల బడ్జెట్‌గా చెబుతున్న ఈసారి పద్దులో నిర్మలా సీతారామన్ చేసినప్రకటన దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులకుపై భారీ ప్రభావం చూపబోతోంది. వేతన జీవుల్ని తన గత బడ్జెట్లో పెద్దగా ఆకట్టుకోని నిర్మలా సీతారామన్, ఈ సారి మాత్రం వారికి భారీ ప్రయోజనం అందించారు. ముఖ్యంగా వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలతో పాటు ఈ యేడాది జరిగే 7 రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల్లో ఉద్యోగుల ఓట్లను కొల్లగొట్టేందుకు కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## 15 ఏళ్లకుపైబడిన వాహనాలకు చెక్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశ ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూసిన కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ప్రసంగంలో ఆమె స్క్రాపేజ్ వెహికల్ పాలసీపై నొక్కి చెప్పారు. పాత వాహనాల రద్దుకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయిస్తుందని తెలిపారు. కేంద్రం క్లీన్ ఎనర్జీ వాహనాలు అమ్మకాలను పెంచే ప్రయత్నంలో భాగంగా 15 సంవత్సరాల కంటే పాత వాహనాలను దశలవారీగా తొలగించాలని లక్ష్యం పెట్టుకున్న విషయం విదితమే.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రవాణా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యంలోని తొమ్మిది లక్షల వాహనాలను రద్దు చేసే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో వాహనాల తుక్కు కోసం ఈ బడ్జెట్‌లో మరిన్ని నిధులు కేటాయించారు. గతంలో భారత ప్రభుత్వం 'వెహికల్ స్క్రాప్ పాలసీ'ని ప్రవేశపెట్టిన విషయం విదితమే. ఈ విధానంలో దేశంలోని 15 యేళ్ల నాటి వాహనాలను చెత్తకుప్పలకు పంపనుంది. ఈ పాలసీ ఏప్రిల్ 1 2023 నుంచి అమల్లోకి రానుంది. వీటితో పాటు ప్రస్తుతం ఏ వాహనాలను స్క్రాప్ పాలసీ కిందకి వస్తుందనేది ప్రభుత్వం తన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక స్క్రాప్ కోసం పంపిన వాహనాలు రీసైకిల్ చేస్తారు. దీనినుంచి మెటల్,రబ్బరు, గాజు మొదలైన అనేక వస్తువులు లభిస్తాయి. వీటిని వాహనాల తయారీలో మళ్లీ వాడుకలోకి వస్తుంది.

## ఇండియన్ బిలియనీర్ ముఖేష్ అంబానీయే

**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ గ్రూప్ షేర్లు బుధవారం కూడా బిక్కమొహం వేశాయి. 2-10 శాతం మధ్యగ్రూపు కంపెనీల షేర్లు నష్టాలతో ట్రేడవుతున్నాయి. అదానీ విల్మార్ 5శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 5శాతం, అదానీ టోటల్ గ్యాస్ 10శాతం వరకు నష్టాలతో కొనసాగుతున్నాయి. దీంతో ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో గౌతమ్ అదానీని రిలయన్స్ సామ్రాజ్యాధినేత ముఖేష్ అంబానీ వెనక్కి నెట్టేశారు. దేశీయ అత్యంత సంపన్నుడిగా ముఖేష్ అంబానీ అవతరించారు. ఇది రియల్ టైమ్ జాబితా ఏ రోజుకారోజు మారిపోతుంటుంది. అదానీ కంపెనీల షేర్లు గత కొన్ని రోజులుగా హిండెన్ బర్గ్ నివేదిక కారణంగా నష్టపోతుండడం తెలిసిందే. నెల క్రితం గౌతమ్ అదానీ ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్నుడిగా ఉన్నారు. హిండెన్ బర్గ్ చేసిన ఆరోపణలు అదానీ షేర్లను పడవేశాయి. ఫలితంగా అదానీ నికర సంపద విలువ తగ్గిపోయింది. దీంతో బిలియనీర్ల జాబితాలో స్థానాలు తారుమారయ్యాయి. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ల తాజా జాబితాలో ముఖేష్ అంబానీ 84.5 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలో 9వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ 84.3 బిలియన్ డాలర్లతో 10వ స్థానంలో ఉన్నారు. బెర్నార్డ్ ఆర్నాల్ట్, ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎల్లిసన్, వారెన్ బఫెట్, బిల్ గేట్స్, కార్లోస్ స్లిమ్, లారీ పేజ్ వీరి కంటే ముందు స్థానాల్లో ఉన్నారు.

## బడ్జెట్‌లో మూలధన వ్యయం భారీ పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశంలో రెవెన్యూ వ్యయం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో మూలధన వ్యయంపై ఖర్చుపెట్టేందుకు ప్రభుత్వాలు వెనుకాడుతున్నాయి. దీంతో ఈ ప్రభావం అన్ని రంగాలపైనా పడుతోంది. దీనికి చెక్ పెట్టేలా మూలధన వ్యయాన్ని భారీగా పెంచుతూ కేంద్రం ఈ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం దేశంలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం ఖర్చుపెట్టే మూలధన వ్యయాన్ని భారీగా పెంచుతూ బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. మూలధ వ్యయాన్ని ఏకంగా 33శాతం పెంచుతూ నిర్మల ప్రకటన చేశారు. దీని ప్రకారం కేంద్రం వచ్చే ఆర్థిక సంవత్సరంలో పెట్టే మూధన వ్యయం రూ.10 లక్షల కోట్లకు పెరిగినట్లయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 7.5లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని కేంద్రం అదనంగా ఖర్చు పెట్టబోతోంది.



అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 35శాతం మూలధన వ్యయాన్ని పెంచినకేంద్రం, ఈసారి మాత్రం కేవలం 33శాతానికి సరిపెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు 1.3 లక్షల కోట్ల దీర్ఘకాలిక రుణాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

## ఆరంభంలోని లాభాలు చివర్లో ఆవిరి!

**ముంబై, ఫిబ్రవరి 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిసాయి. బడ్జెట్‌పై ఆశలతో ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన మార్కెట్లు బడ్జెట్ ప్రసంగం ఆసాంతం ఆ జోరును కొనసాగించాయి. ఓ దశలో సెన్సెక్స్ 1,200పాయింట్లకు పైగా లాభపడింది. ఆదాయ పన్ను విధానంలో మార్పులు, మూలధన పెట్టుబడులకు కేటాయింపులు పెంచడం ఇన్వెస్టర్లను ఉత్సాహపరించింది. కానీ ఆజోరు చివరి వరకు నిలవ లేదు. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు కిందకు దిగొచ్చాయి.



ఉదయం సెన్సెక్స్ 60,001.17 పాయింట్ల వద్ద ప్రారంభం కాగా, ఇంట్రాడేలో 60,773.44- 58,816.84 పాయింట్ల మధ్యనిలిచింది. చివరికి 158.18 పాయింట్లు పుంజుకొని 59,708.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,811.60పాయింట్ల వద్ద ప్రారంభించి, ఇంట్రాడేలో 17,972.20-17,353.40 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి 45.85 పాయింట్లు క్షీణించి 17,616.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అధికంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, టైటాన్, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.88 రూపాయల వద్ద స్థిరపడింది.

## సిగరెట్లు, బంగారానికి బడ్జెట్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. వేతన జీవులకు ఊరట కల్పించడం హైలైట్‌గా చెప్పుకోవచ్చు. బుధవారం ఉదయం 11 గంటలకు ఆమె పార్లమెంట్‌లో తన బడ్జెట్ ప్రసంగాన్ని మొదలు పెట్టారు. సుమారు గంటన్నర పాటు ఏకధాటిగా కొనసాగించారు. అయితే సిగరెట్ల ధరలు పెంచడంతో పొగతాగే వారికి చుక్కలు చూపించినట్లయింది. సిగరెట్ల తయారీపై అమలుచేస్తోన్న పన్నును 16శాతం మేర పెంచారు. ఈ పెంపుదలను ప్రకటించిన కొద్దిసేపటికే సిగరెట్ తయారీ కంపెనీలు గాడ్‌ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, ఐటిసిలిమిటెడ్, ఎన్టీసి ఇండస్ట్రీస్, విఎస్‌టి ఇండస్ట్రీస్, గోల్డెన్ టుబాకో షేర్ల ధరలు క్షీణించాయి. అయిదు శాతం మేర పడిపోయాయి. అత్యధికంగా గాడ్‌ఫ్రే ఫిలిప్స్ షేర్ల ధరలు 4.92 శాతం మేర తగ్గాయి. మిగిలిన కంపెనీల షేర్లు కూడా రెండు శాతం మేర పడిపోయాయి. సిగరెట్లతో పాటు బంగారు ఆభరణాల రేట్లు కూడా పెరగనున్నాయి. వాటిపైనా బేసిక్ కస్టమ్స్ డ్యూటీని పెంచారు నిర్మలా సీతారామన్. గోల్డ్ బార్స్ నుంచి తయారు చేసిన బంగారం ఆభరణాలపై కస్టమ్స్ డ్యూటీని పెంచాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. అదే సమయంలో వజ్రాల రేట్లపై విధించిన బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. టివిల తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి చర్యలు తీసుకున్నారు. టివి ప్యానెళ్లు, విడి భాగాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 2.5శాతానికి తగ్గించారు. ఫలితంగా టివి సంబంధిత ఎలక్ట్రానిక్ వస్తువుల రేట్లు తగ్గుతాయి. వీటితో పాటు బొమ్మలు, సైకిళ్లు, ఆటోమొబైల్స్ రేట్లు కూడా తగ్గేలా ప్రతిపాదనలు చేశారు. వాటిపై ప్రస్తుతం వసూలు చేస్తోన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.